
ఆంధ్ర సచిత్ర వారపత్రిక

పత్రిక





ఆంధ్ర సీడెడ్: పూర్ణా... మైసూర్: వాణి
నైజాం: ఉషా ఫిలిమ్స్
ఈస్ట్రన్ & వెస్ట్రన్ సర్క్యూట్లు: శ్రీవాణి పిక్చర్స్
చిత్తూరు: జయలక్ష్మి పిక్చర్స్

నిర్మాతలు
టి.హనుమంతరావు. వై.లక్ష్మయ్యచౌదరి. డి.సూర్యనారాయణ




ఉన్నత గుణంగల ఉత్కృష్టమైన టీలలో అసమానమైన
లిప్టన్స్
హిమాలయన్
గోల్డన్ డస్ట్ టీ
LIPTON'S
FINEST GOLDEN DUST TEA
ఈ టీతో మీరు కమ్మని, చిక్కని బంగారు ఛాయగల టీ కప్పుల వెంబడి కప్పులు అతి త్వరలో తయారుచేయగలుగుదురు. ఈ పానీయమును మీరే త్రాగి చూడండి. మీ అతిథులకుకూడా ఇవ్వండి. మీరు తప్పక సంతోషముతో వికసిస్తారు. అవును— మీ ఆనందభరితులైన అతిథులుకూడాను. లిప్టన్స్ హిమాలయన్ గోల్డెన్ డస్ట్ టీ మేలిరకం టీలలో నిజంగా అద్వితీయమైనది.
LIPTON
లిప్టన్స్
అంటే
మంచి టీ

ఉత్తరాలు

క థ లు

"మనిషి కోరేది మనిషినే" అనే కథలో 12 వ పేజీలో "పరుష జ్ఞాన కీర్తులు...." అని వ్రాశారు. ఇది "పౌరుషము"..... తప్పు సవరిస్తారని అనుకుంటాము.

అదే పేజీలో "నాకు తెలుగు వచ్చు కాబట్టి తెలుగు వాళ్లతో కలుపుతున్నారు మీరు .... నిజంగా మీది స్వార్థం అంటాను" అని ఉంది. దీని అర్థం ప్రతి తెలుగువానికి స్వార్థం ఉంటుందనా ?

11 వ పేజీలో "తెలుగువాళ్లు ఎద్దుల్లా తిని మొద్దుల్లా ఉండటానికి తప్పితే ...." అని ఉంది. ఈ రచయితకి మిలిటరీతో ఏమి సంబంధం ఉందో తెలుపగలరా ?

సి. సి. నారాయణ, 6304609, సిగ్. కాయ్. 4. టి. టి. ఆర్., 3. ఎస్. టి. సి. (జబల్పూర్)

*　　*　　*

వాకాటి పాండురంగారావు రాసిన 'బ్రతుకన్నది ఒక వరం' కథ చదివిన తర్వాత యిలా రాయాలని పిస్తోంది. ఈ కథ రాసిన వాకాటి పాండురంగరావు తద్వారా తమ ప్రజ్ఞలో మరో ముఖాన్ని చూపేరు. ఇంతవరకూ ఆయన హాస్యరస ప్రధానమైన కథల్నే పాఠకలోకానికి అందించేరు. ఇప్పుడు సంఘంలోని కుళ్లును కళ్లకు కట్టినట్లు చూపించి పాఠకుల ప్రశంసలని అందుకుంటున్నారు. అందుకు వారికి నా అభినందనములు అందజేస్తున్నాము. నిజంగా కథకులు గావడం ఒక వరం. ఆ వరమే వా. పాం. రావ్‌ని వరించింది.

ఎ. ఎస్. రత్నం (విశాఖపట్నం)

*　　*　　*

7—1—66 సంచికలో ప్రచురితమైన "అతనిలో మనిషి" కథలోని కథానాయకి కళ్యాణి తన ప్రియ నేస్తము సావిత్రి పెండ్లికి వెళ్లినప్పుడు సావిత్రి అన్నగారైన సుధాకర్ (మొదటలో కుమార్‌ని సుధాకర్ అనుకొని) ను చూసి ప్రేమించినదని మొదట రెండు పేజీలలో వ్రాశారు.

కాని సుధాకర్ కళ్యాణికి వ్రాసిన రెండవ ఉత్తరములో కళ్యాణిని రాము, అనే సావిత్రి అన్నగారి పెండ్లిలో సుధాకర్ చూసినట్లు తను సావిత్రిని అడిగి సుధాకర్ యొడ్రసు కూడా తీసుకుంటని కూడా వ్రాశారు. ఈవిధముగా వ్రాయుటలో అసురశ్రీగారు కొద్దిగ పొరపాటు పడ్డారని తెలియుచున్నది.

సుధాకర్ (పెళ్లిలో కళ్యాణి అనుకొన్న కుమార్ కాదు) ను, కళ్యాణిని "మీ యిద్దరిది అపురూపమైన జంట" అని సావిత్రి అనే సంభాషణకు అర్థములేదు.

ఏది యేమైనా కథ బాగుగానే యున్నదనుట నిస్సందేహము.

డి. సాంబశివరావు (కె. టి. ఎస్. పాలంచ)

ఆంధ్రులలో అడుగంటుతూన్న ఆసక్తి

ఇండియన్ సైన్సు కాంగ్రెసు 53వ సెషన్ యీ యేడు జనవరి 3వ తేదీనుంచీ 9వ తేదీ వరకు చండీఘర్‌లో జరిగింది. ఇందులో రెండువేలమందికిపైగ డెలిగేట్లు, దేశ వివిధ ప్రాంతములనుంచీ పాల్గొన్నారు. కలకత్తానుంచీ వెళ్లిన వారిలో నేనొకడ్ని. మన ఆంధ్ర రాష్ట్రంనుంచీ చాలామంది రావచ్చునన్న ఆశాభావం నాలో వెళ్లేప్పుడు ఉండింది. కానీ అక్కడికి వెళ్లిన నా ఆశ నిరాశ అయింది. మనవారిని యే ముగ్గురు, నలుగుర్నో మాత్రం చూడగల్గాను. అంటే సైన్సు కాంగ్రెసులో పాల్గొన్న మన ఆంధ్రుల సంఖ్య చాలా తక్కువన్నమాట.

చాలామంది నా బెంగాలీ స్నేహితులు మీ ఆంధ్రానుంచి డెలిగేట్లు చాలామంది వచ్చారా? అని అడిగేవారు. వారికి నేనేమని సమాధానం చెప్పగలను? అంటే మన రాష్ట్రంలో విజ్ఞాన శాస్త్రజ్ఞులు తక్కువనా? లేక మన వారిలో యిటువంటి వాటిలో పాల్గొనే అభిలాష లేదనా? అభిలాషను గురించి చెప్పాలంటే బెంగాలీలను ముందు గుర్తించాలి. మొత్తం డెలిగేట్లులో మూడవ వంతుకు తక్కువ లేకుండా బెంగాలీలే ఉన్నారు. వారెంత అభిలాష చూపించారో దీనినిబట్టి అర్థమవుతుంది. అంటే వీరందరూ కేవలం వారి శాస్త్ర విజ్ఞానాన్ని అభివృద్ధి చేసుకోవాలనే వచ్చారనుకోవడం పొరబాటు. ఎందుకంటే వీరిలో చాలామంది (వీరేకాదు. యితర ప్రాంతాల డెలిగేట్లు కూడ) ఫామిలీస్‌తో వచ్చి సైన్సు కాంగ్రెసు మొదలయిన మరునటి రోజు నుంచే సైట్ సీయింగ్‌కోసం యితర ప్రాంతాలకు వెళ్లారు.

అనవసరమని తోచినా యీ విషయాన్ని గురించి మరో రెండు ముక్కలు రాయాలనుంది. బోలెడంత డబ్బు ఖర్చుతో సైన్సు కాంగ్రెసు నిర్వహింప బడగా, దాని ఐక్యాన్ని గుర్తించకుండా, వచ్చిన డెలిగేట్లు వివిధ ప్రాంతాలు చూడ్డానికని వెళ్లడం విచారకరం ఈవిషయాన్నే అప్పటి సైన్సు కాంగ్రెస్ ప్రెసిడెంట్ కీర్తిశేషులైన ప్రసాదు గారు పత్రికల ద్వారా విమర్శించారు. అనవసరమయినందున దీన్నింతటితో వదిలేస్తూ నేను రాయదల్చుకొన్నదల్లా, అభిలాషలేకనో అవకాశమును గుర్తించలేకనో మన రాష్ట్రంనుంచీ సైన్సు కాంగ్రెసులో పాల్గొన్న డెలిగేట్లు చాలా తక్కువ. పై వాటిలో రెండవ కారణమే నిజమయితే నా కొద్ది అనుభవముతో నేను చెప్పదల్చుకొన్నదేమిటంటే సైన్సు కాంగ్రెసులో మెంబరు కావడం యేమీ కష్టంగాదు. కనీస అర్హతలున్నచో కొంత డబ్బు కట్టి మెంబరు కావచ్చును. అట్లుగాక మొదటి కారణమే నిజమయితే కనీసం దేశంలో యితర ప్రాంతాల వారితో సరిసమానులమని చాటి చెప్పుకొనడానికైనా మనవారు యికమీదటయినా యిదేకాదు, యిటువంటి అవకాశముల నన్నిటినీ వినియోగించుకొనడంలో ఆసక్తి చూపుతారని నా ఆశాభావం.

ఎ. ఎస్. శర్మ. (కలకత్తా)

ఆంధ్రసచిత్ర వారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు

శుక్రవారం : 18-2-'66

విశ్వావసునామ సం॥ మాఘ మాస బ॥ త్రయోదశి

సంపుటము : 58 సంచిక : 25

స్థాపితము :
1908

*

ముఖ్య సంపాదకుడు :
శివలెంక శంభుప్రసాద్

*

సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ

*

ఆంధ్రపత్రిక కార్యాలయము
7, తంబుచెట్టి వీథి, మద్రాసు-1

క్రొత్తరేట్ల ననుసరించి 14—1—1966 మొదలు ఆంధ్రసచిత్రవారపత్రిక చందా వివరాలు.

భారతదేశం

	పోస్టుద్వారా రూ. పై.
సంవత్సర చందా	19.25
6 మాసముల చందా	9.62
3 మాసముల చందా	4.80

ఇతర దేశాలకు

ఓడమీద (Sea Mail)

సంవత్సర చందా	24.50
అర్ధసంవత్సర చందా	12.25

రచయితలకు విజ్ఞప్తి

తమ రచనలతో కాక విడిగా స్టాంపులు పంపే వారి రచనలు తిప్పి పంపడం సాధ్యం కాదు. ఈ విషయంలో ఉత్తర ప్రత్యుత్తరాలు జరిపే అవకాశం కూడా లేదని గుర్తించ ప్రార్థన

సం॥

మనలో మాట

పై వారం లూనిక్—9 ప్రయాణం గురించి ఒక వ్యాసం ప్రచురిస్తాము. దీని రచయిత ఆంధ్ర సచిత్ర వారపత్రిక పాఠకులకి సుపరిచితులే. రష్యాలో 'ఫిసిక్స్'లో డాక్టరేటు పొందినవారు....

*   *   *


పోయిన వారం శ్రీమతి భానుమతీ రామకృష్ణకి జరిగిన సన్మానం గురించి ఒక వ్యాసం వేదామనుకున్నాము కాని ఆలస్యంగా అందటంచేత ఈ వారానికి వాయిదా వెయ్యవలసి వచ్చింది! శ్రీ భావాని సుదర్శనరెడ్డి శ్రీమతి భానుమతికి జరిగిన సన్మానంతోబాటు మరి ఇద్దరికి జరిగిన సన్మానాల వివరాలు, ఇంటర్వ్యూలూ కూడా రాసి పంపారు. ఫొటోలూ ఆయన పంపినవే.


*   *   *

ఈ వారం 'పల్నాటియుద్ధం' సినిమా కథ చిన్న సీరియల్ రూపంలో ప్రారంభిస్తున్నాము. తెలుగు దేశం చరిత్రలోని పల్నాటి యుద్ధం ఘట్టం సాహిత్యంలో ముఖ్యమయిన స్థానాన్నే ఆక్రమించుకుంది. శ్రీ రామినీడు దర్శకత్వం కిందతీసిన పల్నాటి 'యుద్ధం' చిత్రం ఆధారంగా తీసుకుని రాసిన **కథనే** పాఠకులకి ఇప్పుడు అందచేస్తున్నాము...

విషయానుక్రమణిక

ముఖచిత్రం : 'గుమ్నామ్' చిత్రంలో నందా.


సుస్లోవ్
సుందరయ్య
సుందరయ్య మాస్కోలో
చికిత్స పొందుతున్నా
అస్వస్థతకి కారణమవు
తుందేమో!
బ్యాంకులు
బ్యాంకులపై కట్టడి
బాగా ఎక్కువ చేయాలని
అశోక్ మెహతా సూచన
చేసిన పాపాలన్నీ
కాలపాశాలై తనను
చుట్టుముట్టుతున్నాయనే
భయంతోనైనా
బాధపడుతున్నది
పాపాల్ని
పరిహారం
మానవాళిపై
చైనా
తలపెట్టిన
ఘోరాలు
బండిని, గుర్రాన్ని
ఎదురెదురుగా
కట్టకండి!
సమస్యలన్నిటికీ పరిష్కారం



ప్రముఖ కైరో పత్రిక "అల్ అహ్రాం" ప్రధాన సంపాదకుడు శ్రీ మహమ్మద్ హైకల్ ఈనెల 8 తేదీన న్యూఢిల్లీలో ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీని సందర్శించినప్పటి చిత్రం.

న్యూఢిల్లీ లేఖ

కొందరు కాంగ్రెసు నాయకుల సోషలిజం

అందరి కళ్ళూ జయపూర్ మీదనే ఉన్నాయి. న్యూఢిల్లీలో కొన్ని వారాలుగా కొత్తలే పుట్టటంలేదు. ఈ నెల 14వ తేదీ పార్లమెంటు తెరిచేదాకా అలాగే ఉంటుంది.

శ్రీ శాస్త్రిగారి మరణం తర్వాత జరిగిన పోటీలో రాష్ట్ర ముఖ్యమంత్రుల బలం పెరిగింది. వారూ తమ కోరల్ని చూపుతున్నారు. కేంద్ర ప్రభుత్వోద్యోగుల కరువుభత్యాల పెంపకాన్ని ఆలస్యం చెయ్యగలిగారు. వారి వైఖరిలో న్యాయం లేదని కాదు— ఈ సమస్యకి సంబంధించినంతదాకా. ఎందుకంటే, రాష్ట్రాలలో ఎందరో కేంద్ర ప్రభుత్వం ఉద్యోగులు పనిచేస్తున్నారు. వారి జీతాలు అదే రకం పనిచేసే రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల జీతాలకన్నా ఎక్కువగా ఉండటం కొంచెం ఎబ్బెట్టుగానే కనిపిస్తుంది.

'కేంద్ర నాయకత్వం' ఇంకా స్థిరపడలేదు. శ్రీమతి గాంధీ జట్టు ఒక పక్కంగా ఉద్యోగం చేస్తోంది. 'ఆమె విధానాలు ఎలా ఉంటాయ' యనే ప్రశ్న ఎందరినో కలవరపరుస్తోంది. శ్రీ శాస్త్రిగారి కాలంలో చేసిన సంత హడావుడి చెయ్యని శ్రీ నందా వెనక్కి తగ్గినా ఆయన 'రెండవ' స్థానం మాత్రం మారలేదు. శ్రీ పాటిల్ మాట్లాడటంలేదు. శ్రీ చవాన్ ఎప్పుడూ అతిక్రమసంగం చేసే రకం కాదు.

శ్రీ అశోక్ మెహతా మాత్రం పత్రికల లోని వార్తల్ని నింపుతున్నారు. బాంకులను జాతీయం చెయ్యాలని పోయిన వారం చెప్పారు. ఇది మంచిదా, కాదా అనేది ఇక్కడ చర్చించక్కరలేదు. బ్రిటిషువారి విధానాల వల్ల ఇక్కడ రెండు తెగల బాంకులు ఉన్నాయి. 1. భారతీయ సంస్థలు. 2. విదేశ సంస్థలు. జాతీయం కనుక చేస్తే విదేశ బాంకింగ్ సంస్థలకి పరిహారం ఇచ్చుకోవాల్సి వస్తుంది. దానికి తగిన విదేశ ద్రవ్యం ఎక్కడ నుంచి రావాలి ? అసలే ఇది కరువు అయింది కదా ? ఇక మరుకుదనం సంగతి చెప్పనే అక్కర్లేదు. 'స్టేట్ బ్యాంక్' లో పనిచేసే వారి నిర్లక్ష్యం అక్కడికి వెళ్ళినా రందరికో తెలిసిందే....

ఈమధ్య ఒక పెద్దమనిషి 'నేషనల్ సేవింగ్ డిపాజిట్' ఫారంల కోసం పోస్టాఫీసుకు ఎవరినో పంపాడు. నాలుగు టెలిగ్రాము ఫారంలు చేతికిచ్చి పంపారు అక్కడి వారు !

ఒక 'ఎయిర్ ఇండియా' తప్ప ప్రభుత్వ రంగంలోని సంస్థలన్నీ లాభ నష్టాల కోసం లెక్క చెయ్యకుండా తమ వ్యాపారాలను నడుపుకుంటున్నాయి. ఇక్కడి ఆర్థిక పరిస్థితిలో పోటీ తగ్గటంతో ఉత్పత్తి—అందులోనూ

న్యూఢిల్లీ లేఖ

ప్రభుత్వ సంస్థలలో—పడిపోతోంది.

జనవరి 11 తర్వాత కేంద్రంలో ప్రభుత్వం పనిచేస్తున్నదా లేదా అనే అనుమానం కొందరికి కలుగుతోంది. బ్రిటిషువారి ధర్మమా అని పరిపాలనకి కావలసిన ఏర్పాట్లు ఇంకా నడుస్తున్నాయి. రాజకీయ నాయకుల పెత్తనం కూడా బ్రిటిషు పాలకులు ఏర్పరచిన పరిపాలనా యంత్రాన్ని నాశనం చెయ్యలేకుండా ఉంది. నాయకత్వం ఎంత గట్టిగా ఉందో జయపూర్ నుంచి వచ్చే వార్తలనుబట్టి వూహించవచ్చు. మద్యపాన నిషేధం కావాలనేవారు, పోవాలనేవారు కుస్తీలు పడుతున్నారు. కొన్ని రోజుల ముందు, శ్రీ దేశాయి మద్యపాన నిషేధం రాజ్యాంగంలో ఒక అంశం అన్నారు. హిందీ దేశభాష అవడంకూడా ఇంతే అన్నారు. అయితే రాజ్యాంగంలోని ఎన్ని అంశాలని మన పాలకులు మార్చలేదు? హిందీ, మద్యపాన నిషేధం పట్ల మాత్రం ఎందుకీ భక్తి ?

శ్రీ అశోకమెహతా, డాక్టర్ రావులు ఇద్దరూ ప్లానింగ్ కమిషన్ సభ్యులు. తక్కిన వారికి ఒక 'నోట్' పంపించారు ఇద్దరూ. దేశం పెట్టుబడిదారి పద్ధతి వైపుకి ఉరుకుతోందని వారి భయం. శ్రీ నందా, శ్రీ మాలవీయా ఏకపాత్రాభినయాలు సాగిస్తున్నారు. లాలాజీ,దేశ పరిపాలనా పద్ధతులని సోషలిజంకి అనుగుణంగా ఉండేట్లు మార్చాలన్నారు. 'అంతరంగికశాఖ' మంత్రిగా ఉంటున్న లాలాజీ యీ ఫిర్యాదు ఎవరికి చేస్తున్నట్లు ? పది సంవత్సరాలుగా ఈయన కాబినెట్ మంత్రిగా, 'జింజర్ గ్రూప్' నాయకుడుగా ఉన్నప్పటికీ శ్రీ సత్యనారాయణసిన్‌హాతో కలకత్తాకి పరుగెత్తుకువెళ్లి 'ప్రభుత్వ విధానాలు మీకు హాని కలిగించ'వని ధనిక వర్గాలకి హామీ యిచ్చారు—ఎందుకు? శ్రీ టి. టి. కృష్ణమాచారి రాజీనామా మరొక పెద్ద కథ. దాని వివరాలు తర్వాత బయట పడ్తాయి. సోషలిజంతో వూరుకోక శ్రీనందా సహకార పద్ధతి ద్వారా ఉత్పత్తి ఎక్కువ చెయ్యాలని సెలవిచ్చారు.

ఇక పండిత మాలవీయా, 'సోషలిజం ధ్యేయంగా పెట్టుకున్న ప్రభుత్వం కింద పెట్టుబడిదారుల ఆస్తులు పెరుగుతున్నాయి,' అని తమ ఆందోళన వెలిబుచ్చారు. ఆయన సహాయంలోనే కదా ఒక అమెరికన్ కంపెనీకి కొచ్చిన్ నూనె కర్మాగారం ఇప్పించారు? శ్రీ మాలవీయా ఈకంపెనీకి టన్‌కి రూ. 48 మిగిలేందుకు అనువతించారు. 'ఎస్సో' రిఫయినరీ (బొంబాయి)కి టన్‌కి రు. 37.5 మాత్రమే మిగులుతుంది. ఒక అమెరికన్ కాపిటలిస్టు పట్ల ఎందుకింత పక్షపాతం? పదవి కోల్పోయిన తర్వాత ఈయన సోషలిజం పెరిగినట్లుంది.

శ్రీయుతులు మెహతా, రావు, నందా మాలవీయాల హెచ్చరింపులు కాంగ్రెస్, పార్టీని అంతగా కదిల్చినట్లు కనిపించవు. శ్రీ కామరాజ్ మాత్రం సోషలిజం అభివృద్ధిని పరిశీలించటానికని ఒక కమిటీ ఏర్పరుస్తారుట.

శ్రీ నెహ్రూ తర్వాత బలపడుతున్న కొన్ని ధోరణులని అరికట్టటం అవసరం. పరిపాలనలో రాజకీయ నాయకుల పెత్తనం మంచిది కాదు కాని 'ధనికవర్గాల' పెత్తనం అంతకన్నా మంచిదికాదు. మొన్న ప్రధానమంత్రి ఎన్నికలో కొన్ని ధనికవర్గాల పెత్తనం చెలాయించాయి కాని తమ ప్రతినిధి వోడిపోవటంతో శ్రీమతి గాంధిని అభినందించటానికి ఆమె ఇంటికి వీరే ముందు హాజరయ్యారు. తమ కంపెనీలలో కొందరు పార్లమెంటు సభ్యులకి డైరెక్టర్ల పదవులు ఇస్తామంటున్నారు. ఎన్నికలకి జీప్‌లు ఇస్తామని ఆశపెడుతున్నారు.

శ్రీమతి గాంధి మంత్రివర్గమే అసలు కలగాపులగంగా ఉంది. అందులో కొందరు ధనికవర్గాల బంటులు. మధ్య మార్గం శ్రీ నెహ్రూ అనుసరించిన మార్గం. కాని శ్రీ నెహ్రూయే, పోటీపోయి దేశంలో ధనిక వర్గాలకి లాభం వచ్చే విధానాలకి దోహదం కలిగించారు. దేశంలో పోటీ తగ్గడంతో కొన్ని రకాల ఉత్పత్తి చేసేవారికి మంచి అవకాశం లభించింది.. ఈ రకం కార్యక్రమాలు, విధానాలు శ్రీయుతులు జె. ఆర్. డి. తాతా, జి. డి. బిర్లాల ప్రోత్సాహం వల్ల వచ్చినవి. కొందరు వ్యక్తుల లాభాలు ఆస్తులు విపరీతంగా పెరిగిపోతున్నాయి. మళ్లీ 'స్వేచ్ఛా వాణిజ్య సంస్థల'ని నెలకొల్పటమే దీనికి మందు. కాని ఈ మందు పని చెయ్యటానికి కొన్ని సంవత్సరాలు పడుతుంది.

'సోషలిజం' అంటే, అందరికీ సమానమయిన అవకాశాలు—కేవలం ఆరోగ్యం విద్య మాత్రమే కాక ఉత్పత్తి పద్ధతులలో—కలిగించటమే కదా !

ఇంకోమాట చెప్పాలంటే—ఇటీవల కొంతకాలంగా కొందరు పారిశ్రామికవేత్తలు ప్రధాన మంత్రికి చెక్కులు రక్షణ నిధికి ఇస్తున్నట్లు ఫోటోలు తీయించుకుని పత్రికలలో వేయించుకుంటున్నారు. ఈ చెక్కుల మొత్తాలు వీరి లాభాలలో నుంచి తగ్గించుకునేవి కావు. వాటాదార్ల లాభాల నుంచి తగ్గించినవి. ఎందరో బీద వారు తమ సర్వస్వాన్ని రక్షణ నిధికి ఇస్తున్నారు. వీరితో ప్రధాన మంత్రి ఫోటోలు తీసి వేస్తున్నారా ? పెద్ద వ్యాపారస్తులు ఎవరి సొత్తునో ప్రధాన మంత్రికి ఇచ్చి తేలిగ్గా 'కీర్తి' సంపాదించుకుంటున్నారు.

ఇక మంత్రులు, ఉపమంత్రులు పర్యటనలమీద వెళ్లినప్పుడు పెద్ద వ్యాపారస్తుల ఇళ్లలో దిగుతారు. ఇదంతా ఆ, ఆ వ్యాపారస్తుల లాభాలకి తోడ్పడటమే కదా!

నిజం చెప్పాలంటే చాలామంది కాంగ్రెస్ నాయకులు తాము పారిశ్రామికవేత్తల ముందు చిన్నవారమనే అనుకుంటారు. వారితో ఫోటోలు తీయించుకొనటమే ఏదో గొప్ప పని అనుకుంటారు. వ్యాపారస్తుల లక్ష్యం మాత్రం మరికొంత డబ్బు చెయ్యటం, అంతే. మంత్రులతో ఫోటోలలో కనిపిస్తే వారి లాభాలు పెరిగే మార్గాలు కనిపిస్తాయి.

ప్రస్తుత పరిస్థితులలో సోషలిజం త్వరగా సిద్ధించదు.

—శ్రీ కృష్ణ



పరశురామప్రీతి అవుతున్న పల్లె. చిత్రం : శ్రీ మనోహన్‌దత్

మద్రాసులో ఆధునిక చిత్రకళా ప్రదర్శనం

మద్రాసులో సాంస్కృతికోత్సవాల ప్రసావన వస్తే, కేవలం భరతనాట్యాలు, సరిగమల కచ్చేరీలు మాత్రమే మనకు స్ఫురణకు వస్తాయి. కారణం, యిక్కడి ప్రజలు అలాంటి జీవనానికి అలవాటు పడిపోయారు!

మరో సాంస్కృతిక వ్యాసంగానికి అవకాశాలు చాలావరకు పరిమితం అయిపోయిన స్థితిలో చిత్రకళను ఆరాధించే విద్యార్థులు ముందుకు వస్తున్నారు. రకరకాల వ్యాఖ్యానాలకు గురిఅవుతున్న 'ఆధునిక చిత్రకళ' ను ఆరాధించే పలువురు ఔత్సాహికులు కూడా ముందుకు వచ్చి, తమతమ ప్రజ్ఞాపాటవాలను ప్రదర్శిస్తున్నారు.

ఇటీవలి రోజుల్లో మదరాసు నగరంలో జరిగిన దాదాపు ఐదారు చిత్రకళా ప్రదర్శనల్లో శ్రీ మనోహన్‌దత్ చిత్రాల ప్రదర్శన కూడా ఒకటి. ఈనెల ఒకటవ తేదీన యీ ప్రదర్శనకు ఎగ్మోరు మ్యూజియం సెంటెనరీ హాలులో ఘనంగా ప్రారంభోత్సవం జరిగింది. కళాప్రియులు, న్యాయశాస్త్రవేత్తలు శ్రీ పాకాల వేంకట రాజమన్నార్ ప్రారంభించిన యీ ప్రదర్శనకు, కళాకారులు, స్థానిక ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ కె. సి. యస్. పణిక్కర్ అధ్యక్షత వహించారు. ఈ ప్రారంభోత్సవ సభలో సినిమా నటులు శ్రీ కె. జగ్గయ్య వక్తలని చెపితే చాలామంది నమ్మరు. సినిమా వారంతా తమ 'ప్రపంచం'లో మునిగిపోయి, బాహ్యప్రపంచాన్ని క్రమేణా మరచిపోతున్న యీ గాలో విద్యావంతుడు, కళాప్రియుడు అయిన ఒక ప్రసిద్ధ తెలుగు నటుడు యీ ప్రదర్శనలో ఉత్సాహంగా పాల్గొనటం అందరినీ చకితుల్ని చేసింది.

సభలో 'కళ', అందునా 'ఆధునిక చిత్రకళ'కు సంబంధించిన చిన్న చర్చ కూడా జరిగింది. శ్రీ పణిక్కర్ 'ఆధునిక చిత్రకళ' యొక్క ప్రాభవాన్ని ప్రస్తావించగా, నటులు శ్రీ జగ్గయ్య, సామాన్యుని దృక్పథం నుంచి 'ఆధునిక చిత్రకళ' కుండే విచిత్రమైన స్థానాన్ని వివరించారు. శ్రీ రాజమన్నార్ కళ యొక్క విలువలను ఎరుక పరిచారు. సభికులు హర్షించారు.

శ్రీ మనోహన్‌దత్ యీ ప్రదర్శనలో దాదాపు 30 చిత్రాలను ప్రదర్శించారు. ఇవన్నీ చాలావరకు 'ఆధునిక చిత్రకళ' అనే మూసలో తయారయినవే. కాని, కళాకారుడు ఎన్నుకొన్న 'వస్తువులు' ప్రత్యేకమైనవి, విశిష్టమైనవి. చూపరులకుగాని, విమర్శకులకు గాని తెలియని కొత్తవస్తువును ఎన్నుకొనే బదులు, అందరికీ తెలిసిన నగరాలను (హైదరాబాదు, మదరాసు లాంటివి), నిత్యమూ చూచే ప్రకృతి వాతావరణాన్ని, కళాకారుని ప్రేరేపణకు ఆధారభూతమైన 'నగ్న సౌందర్యాన్ని' కూడా శ్రీ దత్ తమ చిత్రాల్లో ప్రతిఫలింప చేశారు.

ఈ బొమ్మల్లో రిఫ్లెక్షన్ సీరీస్ అనే ప్రతిబింబాలసముదాయం అంతకంటె ఎత్తైన మనసుల ప్రతిబింబాలతో సహా శ్రీ దత్ వేసిన దాదాపు పది ప్రత్యేకమైన చిత్రాలు, మన స్మృతిపథంలో చిరకాలం మెదులుతాయి.

శ్రీ దత్ యువచిత్రకారులు. హైదరాబాదులోని 'కాలేజి ఆఫ్ ఆర్ట్స్'లో డిప్లొమా పొంది అనంతరం మద్రాసు "కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ "లో ప్రభుత్వం వారి ఉపకార వేతనం మీద స్కాలర్‌గా వుంటూ, యీ రంగంలో తమ కృషిని నిర్విఘ్నంగా కొనసాగిస్తున్నారు. ఈ రంగంలోనే స్థిరపడిపోవాలని, తనవని చెప్పుకోదగిన ప్రత్యేకమైన బొమ్మలు గీయాలని శ్రీ మనోహన్ దత్ ఆశ, ఆశయం!

—ప్రకాశం.

భానుమతి, సి. నారాయణ రెడ్డి,

"నేను సినీ పరిశ్రమలో చేసిన కృషికి రాష్ట్రపతి ప్రకటించిన పద్మశ్రీ బిరుదుకన్నా అకాడమీవారు నా గ్రంథానికిచ్చిన బహుమతిని మిన్నగా భావిస్తున్నాను. నేను ఈరోజు పొందుతున్న గౌరవాన్ని జీవితాంతం జ్ఞాపకం పెట్టుకుంటాను" అని రచయిత్రి శ్రీమతి పాలువాయి భానుమతి ప్రకటించగా హర్షధ్వానాలు అంబరాన్ని చుంబించాయి. జనవరి 29 వ తేదీ సాయంత్రం ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ చరిత్రలో చిరస్మరణీయమైన సన్నివేశంగా భావిస్తాను. కవిసామ్రాట్టులు, కవికిశోరులు, పండితులు, రచయితలు, సాహితీ బంధువు



[illegible]

లతో నిండిపోయిన సాహిత్య పరిషత్తు ఆవరణ కిటకిట లాడినది. గత ఏడేళ్లలో ప్రకటితమైన ఉత్తమ రచనల రచయితలకు అకాడమీ బహుమతి ప్రదానం జరగడమేకాదు తొలిసారిగా అకాడమీ విశిష్ట సభ్యులుగా ఎన్నికైన ఎనుగురు సాహితీవేత్తలకు సన్మానం కన్నుల పండువుగా జరిగింది.

భానుమతి 'అత్తగారి కథలు', ముప్పాళ రంగనాయకమ్మ "బలిపీఠం" (నవల), డాక్టరు సి. నారాయణరెడ్డి "ఋతుచక్రం" (కవిత)ను ఉత్తమోత్తమ రచనలుగా అకాడమీ నిర్ణేతలు ప్రకటించారు. ఆధునిక సాహిత్యానికి సాహిత్య అకాడమీ కావిస్తున్న కృషిలో ఇదొక భాగమని అధ్యక్షులు బెజవాడ గోపాలరెడ్డి చెప్పారు. డాక్టరు బి. రామరాజు రచయితలను పరిచయం చేశారు. శ్రీమతి భానుమమ్మ బ్రహ్మానందరెడ్డి వెయ్యినూటపదహార్ల చెక్కులను ప్రదానం చేశారు. అకాడమీ కార్యక్రమాలను గోపాలరెడ్డి వివరించారు.

బహుమతి గ్రహీతలను బి. రామరాజు పరిచయం చేస్తూ, "తెలంగాణా సాహితీరంగంలో నవ్వని పువ్వుగా పుట్టి, యావదాంధ్ర రసిక జనానికి అభిమానపాత్రుడైన ఋతురాజు నారాయణరెడ్డి అని అభివర్ణించారు. 'మహిళాలోకంలో సుప్రసిద్ధ రచయిత్రిగా ముప్పాళ రంగనాయకమ్మగారు చాలామందికి పరిచయం. విశ్వనాథవారి నవలలు పురుషుల్లో ఎంత వ్యాప్తిని పొందాయో, స్త్రీలలో ఆమె రచనలు అంతే. వాస్తవిక చిత్రణ వారి రచనలో కనిపిస్తుంది. భానుమతి అభినేత్రిగానూ, గాయని

గణనీయమైన స్థానం సంపాదించుకున్నారు. వారి అత్తగార్ని తీసుకవస్తారని అనుకున్నాము. బహుశా వారి అత్తగారు ఈ సభలో ఎక్కడో ఉంటారు" అని అన్నారు. (నవ్వుల) తర్వాత ముగ్గురిలో సీనియర్ రచయిత్రి భానుమతి అకాడమీకి కృతజ్ఞత తెల్పడానికి మైకు ముందుకురాగా సభాసదులు హర్షాతిరేకంతో చప్పట్లు కొట్టారు. ఆమె పాట పాడాలని కొందరు మహిళలు కోరారు. కాని ఏమి మాట్లాడాలో తోచక అవస్థపడుతుంటే మరో మహిళ పాట పాడాలని కోరడం న్యాయం కాదన్నారు. సినిమాల్లో నటించాలన్న కోరిక తనను లోబర్చుకోలేదనీ, కాగా, రచనా వ్యాసంగం లోబర్చుకుందని అన్నారు. "చిన్నప్పట్నుంచీ రాయాలన్న అభిలాష ఉంది. సినిమాల్లో నటిస్తూనే వీలు చూసుకొని రాస్తున్నాను. నేను అనుకున్నంతగా రచనా సృష్టి చేయలేకపోయాను. మున్ముందు రచనకు ఎక్కువ సమయం వినియోగిస్తాను. పండు ముసలి అయిన తర్వాత మళ్లీ అకాడమీ బహుమతి పొందాలన్న ఆశ ఉంది" అని భానుమతి చిరునవ్వుతో చెప్పారు. శ్రీ దేవులపల్లి రామానుజరావు కృతజ్ఞతలతో ఉత్సవం పరిసమాప్తమైనది.

శ్రీమతి భానుమతి, డాక్టరు సి. నారాయణరెడ్డి, శ్రీమతి ముప్పాళ రంగనాయకమ్మ సచిత్రవారపత్రిక పాఠకులకు చిరపరిచితులు. వారి రచనలు ఈ పత్రికలో పలుమార్లు ప్రచురితమైనవి. వీరి సాహితీ జీవితానికి పరిమితమైన కొన్ని అంశాలను పరిచయం చేస్తాను.

శ్రీమతి భానుమతి

భానుమతికి సాహిత్య అకాడమీ అవార్డు లభించడంపట్ల కొందరు సాహితీవేత్తలు విస్మయపడ్డారు. నటనలో పరాకాష్ఠ నందుకోవచ్చు. కానీ సాహితీ బహుమతి ఇవ్వడమేమిటి అని కొందరు రచయిత్రులిలా ముక్కుమీద వేలేసుకున్నారు. గ్లామర్‌తో ఆమె రచనకు ఉత్తమత్వాన్ని ఆపాదించి అవార్డు ఇచ్చేసారని మరికొందరు యువ రచయితలు విమర్శించారు. రచయిత్రి అభినేత్రి కావడమే నన్న కారణం ప్రతిచోటా ప్రతిధ్వనించినది.

ఆమె కథల్లో చిలికిన చక్కని చమత్కారం, చిక్కని హాస్యం గురించి ఎవరికీ విప్రతిపత్తిలేదు ఆమె సృజనాత్మకశక్తి గురించి, ఆమె రచనా పాటవం గురించి శంకలేదు. కానీ ఆమె అభినేత్రి. అందుకే అవార్డుకు అర్హురాలు కాదనే విమర్శలో వ్యంగ్యం వ్యక్తమవుతున్నది. నటుడుకానీ, నటికానీ కేవలం సెట్స్‌కు పరిమితం కావాలికానీ, ఇతర సృజనాత్మక కళల్లో ప్రవేశించరాదనీ, ప్రవేశించినా బహుమతి పాత్రం కాదాదనే తత్వం ఇంకా తెలుగు నాళ్లలో బలంగా—ప్రబలంగా పాతుకొని ఉన్నట్టు స్పష్టమవుతున్నది.

ఈ విమర్శల కారణంగా, భానుమతిని కలుసుకునే ముందు మరోసారి ఆమె "అత్తగారి కథలు" చదివాను. మునిమాణిక్యం నర్సింహారావు వ్రాసిన

'కాంతం కథలు' గుర్తుకు వచ్చాయి. తెలుగు సృష్టికి ఆయన కొత్త రూపును కూర్చారు. ఆంధ్రదేశపు అత్తగారికి ఆమె కొత్త రూపునేకాదు, కొత్త రూపునూ కల్పించారు. తెలుగుదనంతో సుకుమారమైన చమత్కారాన్ని అందజేశారు. ఆమె గదికి వెళ్ళినప్పుడు ఒంటరిగా కూర్చొని ఉన్నారు చిన్న కాగితాలపై ఏవో నోట్సు వ్రాసుకుంటున్నారు. చుట్టూ ప్రశాంతంగా ఉంది.

'మీ కథల్లోని అత్తగారు మన సమాజంలో కనిపించదని అంటున్నారు. మీరు ఏ దృష్టితో సృష్టించారు' అని అడిగాను. "నా కథల్లోని అత్తగారు నేను సృష్టించిన అత్తగారే. మాఅత్తగారు మామూలు అత్తగారే. కాని నేను అనుకునే అత్తగారు ఎలా ఉంటారో అని భావించి ఈ అత్తగారిని కల్పన చేశాను. నేను సృష్టించిన అత్తగారితో ఎక్కడో అక్కడ మా అత్తగారు తొంగిచూస్తూనే ఉంటారు. నా కథల్లోని అత్తగారిలా, అత్తగార్లందరూ ఉంటే కోడళ్లూ—అత్తలూ ఎంత ఆనందంగా అన్యోన్యంగా ఉంటారోగదా అనిపిస్తుంది. మామూలుగా అత్తగార్లలో ఉండే చెడ్డగుణాలు—ఈర్ష్య, కూతురుపట్ల అసూయను తొలగించాను. మమతల మడత అనూ పరిమితంగా ఉంచాను. నా కథల్లోని అత్తగారిలాంటివారు ఉండి ఉంటారు. ఎక్కడో లేకపోలేదు. అయితే అలాంటి అత్తను చూసి నే నది రాయలేదు. అందరి అత్తగార్లూ నా అత్తగారిలో తొంగి చూస్తారు" అని భానుమతి వివరించారు.

"రచయిత్రిగా మీది కేవలం హాస్య దృష్టియా? హాస్యం కోసం మీ పాత్రలను కష్టపెట్టారని అంటారు?" అని మరో ప్రశ్న.

"హాస్యంకోసం నేను ఎప్పుడూ పాత్రలను కష్టపెట్టను. నాకు కావలసినది హ్యూమర్. అలా ఉండడానికి కొన్ని సంఘటనలలా—కల్పనలలా చేయవచ్చు. చిన్ననాటినుండి హ్యూమర్ అంటే చాలా ఇష్టం. జీవితంనిండా సీరియస్‌నెస్ ఉన్నప్పుడు రచనల్లోనూ సీరియస్‌నెస్ ఉండాలని నేను అనుకోను. ఆ సీరియస్‌నెస్‌ను కాస్సేపు మర్చిపోయి, హృదయంలో సంతోషం కలిగి, మాత్సోత్సాహం పొందడానికి హ్యూమర్ తోడ్పడుతుంది" అని సీరియస్‌నెస్‌తో హ్యూమరస్‌గా చెప్పారు.

జారిక్రిందపడితే వెంటనే నవ్వేసే హ్యూమర్ తన రచనల్లో కన్పించదని భానుమతి అంటారు. మరి భానుమతి హ్యూమర్ ఎలాంటిది? అని ప్రశ్నించుకోవచ్చు. 'నా కథను చదివిన వెంటనే నవ్వేసే హాస్య సృష్టి నేను పూనుకోలేదు. కథలను చదువుతారు. అందులోని సంఘటనలను, పాత్రలను మీరు ఏకాంతంగా ఉన్నప్పుడు గుర్తు చేసుకొని నవ్వుకుంటారు. అదే నా హాస్య దృష్టి. మనసం చేసుకున్నప్పుడు నవ్వగలిగిందే నా హాస్య తత్వం' అని ఆమె తెలిపారు.

రచయితల మధ్య ఫెన్సింగ్

స్త్రీల రచనల గురించి మాట్లాడాను. రచయిత్రుల రచనలు కేవలం దాంపత్య జీవితాన్ని స్త్రీరియాలిస్టిక్ పద్ధతిలో చిత్రిస్తున్నాయనీ, ఆలోచనలు రేకెత్తిం

ముప్పాళ రంగనాయకమ్మలతో ఇష్టాగోష్ఠి

విమర్శకులు అభిప్రాయపడుతున్నారు. భానుమతికూడా ఆ విషయాన్ని అంగీకరిస్తారు. "నిజమే. మీరన్నట్లు స్టీరియో టైపుగా రచనలొస్తున్నాయి. పాఠకులు వాటినేకోరుతున్నారేమో. అందుకే వారూ, వారికి నచ్చే పద్ధతిలో రాస్తున్నారు. పోతే సాంఘిక సమస్యలను చిత్రించడం లేదన్నారు. మనకిప్పుడున్న రచయిత్రులు కని స్తున్నారు 'ఒక్కొక్కరు ఒక్కొక్క పరిధిలో రాస్తున్నారు. కొంతరు బాగా రాస్తున్నారు. మన సామాజిక వాతావరణం ఇంకా సెరగలేదు. ప్రజల్లోకి స్త్రీలు వెళ్లడానికి అనువైన పరిస్థితులు ఇంకా రాలేదు. నాలుగు గోడలు దాటలేని పరిస్థితి ఉంది. కాగా చుట్టూ ఫెన్సింగ్ ఉంది. ఆ ఫెన్సింగ్‌ను దాటడానికి దోహదపర్చే పరిస్థితులు రాలేదు. అందుకే లోకజ్ఞానం రాకుండా ఉండేమో!" అని భానుమతి చెపారు.

రచయిత్రులలో గొప్ప రచయిత్రులు మనకు లేక పోవడానికి కారణ మేమంటారన్న అనుబంధ ప్రశ్నకు ఆమె ఇలా అంటారు. "ఎందుకులేరు. గొప్ప రచయిత్రులు ఉన్నారు. కాగా రచయిత్రుల సంఖ్య చాలా తక్కువేగదా. ఆ దామాషాలో రచయితలలో ఎందరు గొప్ప రచయితలున్నారు? గొప్ప రచనలు చేయదగ్గ రచయిత్రులున్నారు. మరి ఎందుకు రావడం లేదంటే కారణా లున్నాయి. ఎవరైనా సమాజాను గుణ్యమైన నూత్న భావాలతో రాస్తే తెగించి రాస్తున్నదని అంటున్నారు" (ఉదాహరణకు అలా రాస్తున్న వారిలో ఒక రిద్దరి పేర్లు చెప్పారు.)

భానుమతి 13 వ ఏట సినిమాల్లో ప్రవేశించినది అంతకుముందునుండే చదనడమంటే ఇష్టం. సాహిత్య సంగీతాది లలిత కళలు జన్మతా ఆమెలో ఉన్నాయని తండ్రి గుర్తించాడు. వాటికి మెరుగులు దిద్దడానికి ప్రయత్నించారు. సినిమాల్లో చేరగానే నాటి సినీ రచయితలతో ఆయన చెలిమి చేసుకున్నారు. వారిలో విశ్వనాథ కవిరాజు ముఖ్యులు. తండ్రి కోరికపై విశ్వనాథ కవిరాజు భానుమతికి తీరిక సమయాల్లో ఛందస్సు—వ్యాకరణమూ చెప్పారు. ఒక్కొక్కరోజు వంద పద్యాలూ కవిరాజు వ్రాయించేవారట. కవి రాజు రకరకాల కథలు చెప్తే చుట్టూ ఉన్నవాళ్లని నవ్వించేవారట. భానుమతి వింటూ కూర్చునేది. ఆమెలో చిగురించిన హాస్య దృష్టి మొగ్గలు తొడిగినది. చిన్న కథలు వ్రాసే పద్ధతిని కవిరాజు ఆమెకు నేర్పారు. దాని ఫలితంగా 1940 లో ఆమె 'మరచెంబు' అనే పేరుతో మొదటి సారి, కథ వ్రాయడం, అది పలువురిని ఆకర్షించడం జరిగింది. తర్వాత కూడా ఆమెలో కవిరాజు కథలు వ్రాయించేవారు ఆరోజుల్లోనే విశ్వనాథ సత్యనారాయణ, గిడుగు సీతాపతి, బలిజేపల్లి, తాపీ ధర్మారావు మొదలగు ప్రసిద్ధ రచయితలతో ఆమెకు పరిచయం కలిగింది. వారంతా ఆమెను ప్రోత్సహించారు. 'నాకు సాహిత్య గురువు విశ్వనాథ కవిరాజు గారు' అని భానుమతి చెప్పారు. 1945 నుండి ఆమె ఎక్కువగా కథలు వ్రాస్తున్నది. చిత్రాల్లో నటించడంవల్ల ఆమెకు ఎక్కువగా సమయం లేనందున, రచన గురించి శ్రద్ధ వహించలేకపోయారు. 1949 లో తమ భరణి సంస్థ తరఫున నిర్మించిన 'లైలా' చిత్రానికి ఆమె కథా రచన కూడా చేశారు.

అత్తగారి కథలను రేడియో నాటకంగా రాయిస్తున్నారు. చూసిన నాటకాలను వ్రేళ్లమీద లెక్కించవచ్చన్నారు. అయినా ఒక నాటిక రాయాలని అభిలాష ఉందన్నారు. సీరియస్ పద్ధతిలో హ్యూమర్ లేని నవల (ముప్పాళ రంగనాయకమ్మగారివద్ద నవలా శిల్పం నేర్చుకోదల్చానని ఒక సభలో చెప్పారు) సీరియస్ కథలూ రాయాలని ఉందని చెపారు. తెలుగు సాహిత్యంలోనే కాకుండా ఇంగ్లీ భాషతోనూ సన్నిహిత పరిచయముంది. 'పెరల్‌బక్'ను పూర్తిగా చదివాను. ఆమె రచనలు కొన్నిటిని అనువాదం కూడా చేశారు. జేన్ ఆస్టిన్ నవలలు నాకు చాలా ఇష్టం' అన్నారు. భానుమతి కథ ఎలా వ్రాస్తారు? గబగబా రాయరు. మనస్సులో స్వప్నంలా వెలిగిన భావాలను కాగితంపై రాసుకుంటారు. తర్వాత మూడ్ ఉన్నప్పుడు వ్రాస్తారు. స్ఫూర్తి లేకుండా తాను రాయజాలనని చెప్పారు. 'అత్తగారి కథలు' తమిళ పత్రికలో అనూదితమవుతున్నాయనీ, పాఠకుల ఆదరాన్ని, అభిమానాన్ని పొందుతున్నాయని భానుమతి తెల్పారు.

సి. నారాయణరెడ్డి

నాడు జామచెట్టుక్రింద ఒంటరిగా కూర్చొని పద్యాల వాసన, ఎంటలగంధంగల గీతాలు పాడుకునే 13 ఏళ్ల బాలుడు 35 వ ఏటనే మేటి కవుల్లో ఒకరై సాహిత్య అకాడమీ బహుమతి పొందడం ఆశ్చర్యమేస్తుంది కవులు జన్మతః పుడ్తారనే నా నుడి నారాయణరెడ్డి కి వర్తిస్తుంది సమాజంలో, అంతర్రాష్ట్ర స్థాయిలో ఏ ముఖ్య సంఘటన జరిగినాస్పందించి ఆయన కవిత్వం వ్రాశారు విద్యార్థి దశ పూర్తి అయ్యేవరకు మీరు వ్రాసిన కవిత్వాన్ని ఎలా వర్ణిస్తారు? అని అడిగాను. 'బయటినుండ వచ్చిన సమస్యల గురించి వ్రాశాను. అంతరంగంలోకి చూపు దింపి మానవునికి సంబంధించిన కొన్ని శాశ్వతమైన సమస్యలు—ప్రేమ, ప్రణయం, ప్రబోధం—మానవత్వం గురించి వ్రాశాను.' అని అన్నారు.

"ఋతుచక్రం' కవితను ఎలా భావనచేశారు?' అన్న మరో ప్రశ్నకు నారాయణరెడ్డి ఇలా సమాధానం చెప్పారు. "కథ లేకుండా, మన కుటుంబాల్లో భార్యా భర్తలమధ్య జరిగే సన్నివేశాలు తీసుకొని ఋతు వర్ణనల ద్వారా అల్లి చూపించడం జరిగింది. సంస్కారంగల మధ్య తరగతి కుటుంబం ఇందులో కనిపిస్తుంది. నేను వ్రాసినది ఆత్మాశ్రయంగానేకా అందులో సన్నివేశాలు గృహస్థులవే ఎదు వచ్చే ముఖ్యుల కంటే చాలావరకు వ్యవహారికానికి దగ్గరగా ఉండే భాష వ్రాసానన్న తృప్తి కూడా లేకపోలేదు వస్తువునుబట్టి 'కర్పూర వసంత రాయలు'లో ఎగిసిపోయే గుణం కన్పించినా, ఇందులో నేలమీదనడియాడే గుణం కనిపిస్తుంది" కవిత్వం సులభంగా అర్థమయ్యేట్లు ఉండాలని నారాయణరెడ్డి భావిస్తారా?

"కవిత్వంలో ప్రతి అక్షరం అర్థం కానక్కర్లేదు. అస్పష్టమయిన, అస్పష్ట మాత్రం ఉండ కూడదు కవిహృదయం అర్థమైతే చాలు" అన్నారు.

'స్వాతంత్ర్యానంతరం కవిత్వం స్తబ్ధించినదని విమర్శకులు అంటున్నారు. మీరేమంటారు?'

'తెలుగు సాహిత్యం తరువాత వెలువడిన కవిత్వానికి ఎంత ప్రాధాన్యం నిచ్చినా ఎపుడు ఉంది. సమ కాలీన సాహిత్యం ఎప్పుడూ విమర్శకు గురి అవుతుంది. 1936—40 లో ఉప్పెనగా వచ్చిన కవిత్వానికి నాడు ఆదరణ లేదు. ఈనాడు ఆదరణ లభించింది. ఈనాడు వచన కవిత్వం వ్రాస్తున్న యువకులు జీవిత సమస్యలను అందంగా, హృదయస్పందంగా చెప్పాలని ప్రయత్నిస్తున్నారు' అని నారాయణరెడ్డి చెప్పారు

మీ దృష్టిలో మహాకవులు ఎవరని అడిగితే, 'మంచి కవులంతా మహాకవులేనని నేను భావిస్తాను' అని అంటారు. శ్రీ శ్రీ గురించి చెపుతూ '20 వ శతాబ్దంలో వచ్చిన సాహిత్య పరిణామాన్ని దృష్టిలో



శ్రీ గోపాలరెడ్డిగారూ, శ్రీ నారాయణరెడ్డిగారూ.

పెట్టుకొని చూస్తే శ్రీ శ్రీ ఒక మలుపునకు కారకుడు. అభ్యుదయ కవిత్వానికి శ్రీ శ్రీ ప్రయోక్త—ప్రవక్త' అని నారాయణరెడ్డి అన్నారు.

నారాయణరెడ్డి ఛందోబద్ధంగా పద్యాలు వ్రాశారు వచన కవిత్వమూ వ్రాస్తున్నారూ. కానీ మాత్రాఛందస్సునూ వరించారు. ఇటీవలి కవుల్లో మాత్రాఛందస్సులో ఏ కవి సాధించని వైశిష్ట్యాన్నీ, వైవిధ్యాన్నీ నారాయణరెడ్డి సాధించారని విమర్శకులు ప్రస్తుతించారు. మాత్రా ఛందస్సులో కూడా మంచి కావ్యాలు వ్రాయవచ్చన్న ధీమాతో, ధృతితో 'నాగార్జునసాగరం' వ్రాశారు. 'గేయంలోయతి, ప్రాస, ఏదో ఒకటి విధిగా ఉంటూ రాయాలన్న దృష్టితో గేయ కావ్యాలు వ్రాశాను. మన పద్యాల్లో ఉండే శిల్పం గేయంలో పాటిస్తే బాగుంటుందని వ్రాశాను.' అన్నారు. మామూలుగా గేయంలో కవులు యతి, ప్రాసలు పాటించడంలేదు.

లకుమ పాత్ర తనను అమితంగా ఆకర్షించింది. అంతో కర్పూర వసంతరాయలను, మానవత్వమే గొప్పదన్న ఆశయంతో నాగార్జునసాగరాన్ని, శృంగార స్పర్శ లేకుండా ధర్మవీరం కథావస్తువుతో విశ్వనాథనాయుడిని వ్రాశానని నారాయణరెడ్డి చెప్పారు. వేమన ఆటవెలదులో, సుమతిశతకకారుడు కందంలో సూక్తులు చెప్తే, గేయంలో సూక్తులు చెప్పాలన్న ఉద్దేశ్యంతో ఆయన 'సమదర్శనం' వ్రాశారు. ఇంతవరకూ ఆయన వ్రాసిన గ్రంథాలు 13 సాహితీ వెలుగు చూశాయి.

మీ రచనల్లోకి బాగా పేరు తెచ్చినవి, మీకు నచ్చినవి ఏవి? అని అడిగాను. "కర్పూర వసంతరాయలు, నాగార్జునసాగరం బాగా పేరు తెచ్చాయి. ......

...నాకు నచ్చినదని కర్పూరవసంతరాయలు'' అన్నారు.

'ఆధునికాంధ్ర కవిత్వంలో సంప్రదాయములు—ప్రయోగములు' అను విషయంపై మూడేళ్ళు విరామం లేకుండా పరిశ్రమించి పరిశోధనచేసి సిద్ధాంత గ్రంథం వ్రాశారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం వారు అందుకుగాను ఆయనకు డాక్టరేట్ పట్టా ప్రదానం చేశారు. ఆ గ్రంథం ముద్రణలో ఉంది. 'మీ కవిత్వంపై ఏఏ కవుల ప్రభావం ఉందంటారు ?' అని అడిగితే, "ప్రణయం ఆధారంగా వ్రాసిన కొన్ని పద్యాలపై భావ కవిత్వం (కృష్ణశాస్త్రి) ప్రభావం, ప్రబోధాత్మక గేయాలపై అభ్యుదయ కవిత్వం (శ్రీరంగం శ్రీనివాస రావు) ప్రభావముంది' అని అంటారు. 'నాగార్జున సాగర్' రచనలో నారాయణరెడ్డికి సొంత గొంతు ఏర్పడిందని విమర్శకులు అభిప్రాయపడుతున్నారు.

చిన్ననాడు నారాయణరెడ్డి స్వగ్రామంలో వీధి నాటకాలు చూసేవారు. నవరాత్రి పండుగలలో హరికథకులు, గాయకులు పాడే కీర్తనలు వినేవారు 'సంగీతంతో ఆకర్షితమై సాహిత్యంలో ప్రవేశించాను.' అని అంటారు. అలా శబ్దాలతో పరిచయం కలిగింది. 13 వ ఏట పాఠ్యగ్రంథంలోని



శ్రీమతి కాను రాఘవమ్మగారూ,
శ్రీమతి ముప్పాళ రంగనాయకమ్మగారూ.

'ఒక నక్క కథ' అనే పాఠాన్ని పద్యబద్ధం చేశారు. ఆ తర్వాత పలు పాఠాలను వృత్తాలలోనికి అనువదించేవారు. తొమ్మిదవ తరగతిలో ఉన్నప్పుడు శేషాద్రిరమణ కవుల్లో ఒకరైన దూపాటి రమణాచార్యులు ఆయనకు తెలుగు పండితుడు. అంత వరకూ ఛందస్సంటే ఏమిటో తెలియని నారాయణరెడ్డికి ఆచార్యులవారు నేర్పారు. గాంధీ మరణించి నప్పుడు పద్యాలు వ్రాశారు. ఉస్మానియాలో బి. ఏ. మొదటి సంవత్సరంలో ఉండగా (18 ఏళ్ళు) రెడ్డి హాస్టల్లో తెలంగాణాలోని ప్రముఖ కవుల కావ్యగానం జరిగింది. అందులో 'చినుకులు' అనే గేయాన్ని చదివారు. దాశరథితో అప్పుడే పరిచయం. ఆ తర్వాత రెండవ సంవత్సరంలోనే తెలంగాణా రచయితల సంఘానికి దాశరథి అధ్యక్షుడుగా, నారాయణరెడ్డి ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైనారు. ఎం.ఏ. లో ఉన్నప్పుడు తొలిసారి తెలంగాణా దాటి ఆంధ్రలో ప్రవేశించారు. ఆంధ్రరాష్ట్ర అవతరణ సందర్భంతో గుంటూరులో అఖిలాంధ్ర రచయితల సమావేశం జరిగింది. అందులో కావ్యగానం చేశారు. 1954 లో తెలుగు లెక్చరర్‌గా నియమితులయ్యారు.

పూర్వ కవుల్లో నన్నయ్య, శ్రీనాథుడు నారాయణరెడ్డికి ఇష్టులు. ఇంగ్లీషు సాహిత్యంలో

ఇష్టాగోష్ఠి

షెల్లీ—కీట్సు అభిమాన కవులు. కవిత్వంగా బ్రతకటానికి ప్రయత్నించడం, మ్యూజిక్ వినడం, డ్రామాలు చూడడం తనకు హాబీ అన్నారు, కానీ అందంగా మాట్లాడ్డం ఆయన హాబీగా గమనించాను.

ముప్పాళ రంగనాయకమ్మ

ఒకరాత్రి ఆమెకో కల వచ్చింది. తాను ఒక మంచి నవల రాయబోతున్నాననీ, దానికి 'ఫలానా' పేరు పెట్టాలని. ఎందుకు ఆ పేరు స్ఫురించిందో తనకు తెలియదనీ, ఈ విషయం ఎవరూ నమ్మక పోవచ్చని శ్రీమతి ముప్పాళ రంగనాయకమ్మ (20 ఏళ్ళు) నాతో చెప్పారు. ఆ 'ఫలానా' పేరు నవలకే సాహిత్య అకాడమీ బహుమతి ఇచ్చింది. అదే 'బలిపీఠం'. అశేష ప్రజల విమర్శలకు, మన్ననలకూ గురైన నవల అది.

1962—63 మధ్యలో దినపత్రికలో ఒక కోర్టు కేసు వరుసగా ప్రచురితమైనది. ఆ కేసును రంగనాయకమ్మ ఆసక్తితో చదువసాగారు. తర్వాత జడ్జీగారు తీర్పునూ తెలుగులోనికి అనువదించ జేసుకొని చదివారు. అది వర్ణాంతర వివాహానికి సంబంధించిన కేసు. 'బలిపీఠానికి' కథావస్తువు, ఆధారమూ అదే. 'వర్ణాంతర వివాహానికి ఒక సంఘసంస్కర్త ఎలా సంసిద్ధు డవుతాడో చూపిద్దామనే ఉద్దేశ్యంతో వ్రాశాను. స్త్రీ ఎలా సంస్కారరాహిత్యంగా ప్రవర్తిస్తుందో అందులో చిత్రించాను. వర్ణాంతర వివాహానికి సమ్మతించి నప్పుడు ఉండిన సంస్కారం వివాహానంతరం లేకపోవడం వల్లనే అలాంటి కుటుంబాల్లో గొడవలు వస్తున్నాయి.' అని రంగనాయకమ్మ చెప్పారు. సంస్కారంగా బ్రతుకగలిగితేనే వర్ణాంతర వివాహాలు చేసుకోవాలని ఆమె అభిప్రాయం.

చిన్ననాటనుండే ఏదో రాద్దామనే కోరిక ఆమెలో ఉండేది. అవీ—ఇవీ ఏవి వ్రాసినా నాన్నగారు తమ 'పద్మనాయక' పత్రికలో ప్రచురించేవారు. కానీ 15 వ ఏట—1954 లో—వ్రాసిన తొలి కథ 'పార్వతమ్మ' ఒక ప్రసిద్ధ పత్రికలో ప్రచురితమైనది. స్కూల్ ఫైనల్ ప్యాసైన తర్వాత ఆర్థిక పరిస్థితుల మూలంగా ఇంట్లోనే ఉండిపోవలసి వచ్చింది. ఇంట్లో ఏమీ తోచక పోవడంచేత రాయడం అలవాటైనదని ఆమె అన్నారు. ఇంతవరకు ఆమె పది నవలలు వ్రాశారు. 'పల్లెటూరు' తొలి నవల. కథలు వ్రాయడంతోనే రచనా వ్యాసంగం ప్రారంభమైనప్పటికీ ఎక్కువగా కథలు రాయలేదు. వ్రాసిన 30 కథలూ అచ్చయినవి. మొదట్లో ధ్యేయ మేమీ లేకుండానే వ్రాసేవారు. 'కొంతకాలం గడిచాక కాకమ్మ కథలుగా అనిపించేయి' అన్నారు.

సాహిత్యానికి ఒక ధ్యేయం—ఒక లక్ష్యమూ ఉండాలి.—అంతేగాదు, వైవిధ్యంగల రచనలూ చేయాలి. అన్న దృక్పథం రావడంతో, ప్రయోజనాత్మక దృష్టితో 'ఆండాళమ్మ' నవల వ్రాశారు.

మీరు వ్రాసిన నవలల్లో మిమ్మల్ని బాగా కదిలించి వ్రాయించిన నవలేది ? అని అడిగాను. "పేక మేడలు" అన్నారు. 'ఆడవాళ్ళ బాధలు చూశాను. అవి చూసినప్పుడు బాధగా ఉండింది. సహజమైన కోరికలు, ఉన్నతమైన భావాలూ గల ఒక స్త్రీ ఎలా బాధపడుతుందీ, అతి సామాన్యమైన విషయాల్లోనూ ఎలా సుఖాన్ని పొందలేకపోతుందో చిత్రించాను. అందుకే భానుపాత్ర నాకు చాలా ఇష్టం. 'పేకమేడలు నాకు నచ్చిన నవల' అని అన్నారు.

'మీమీద శరత్ ప్రభావం ఉందంటారా ?' అని అడిగితే, "శరత్ కథలు నేనేవీ చదువలేదు. అసలు నేను ఇటీవలి వరకూ ఎవరి రచనలూ ఎక్కువగా చదువలేదు. ఇంట్లో పెద్ద పుస్తకాలూ లేవు. నేను ఇప్పుడిప్పుడే చదవడం ప్రారంభించాను. నామీద ఏ రచయిత ప్రభావమూ లేదు. ఏదైనా చదివినా ప్రభావితం కాను' అని రంగనాయకమ్మ అంటారు.

"మీరు ఎక్కువగా స్త్రీల గురించే వ్రాసారు. స్త్రీలంటే పక్షపాతమా ?"

"అదేమీ లేదండీ. నే నేది రాసినా స్త్రీల కోసమేనని ఉద్దేశించి రాయను. మగవాళ్ళూ చదువుతారు. పోతే, స్త్రీలు ఎదుర్కొంటున్న సమస్యలూ ఎక్కువ. వారికి మానసికమైన సమస్యలూ ఉన్నాయి. అందువల్ల వారి గురించి వ్రాస్తాను.' అని ఆమె చెప్పారు.

రచయిత్రులపై విమర్శ

రచయిత్రులను రంగనాయకమ్మ ఘాటుగా విమర్శించారు. "స్త్రీలు బాధ్యతారహితంగా రాస్తున్నారు. సమాజంలో వస్తున్న మార్పుల పట్ల వాళ్ళలో చైతన్యం కలగడంలేదు. సంఘంలో అన్యాయాలు జరుగుతుంటే వాళ్ళు ఫీలు కావడంలేదు. రచయిత్రులకు భేషజాలు ఎక్కువ అవుతున్నాయి. కుటుంబ జీవి తావరణం నుండి బైటికి రాలేక పోతున్నారు." అని రంగనాయకమ్మ నిష్కర్షగా చెప్పారు.


'రచయిత్రులు ఎందుకు గొప్ప రచయిత్రులు కావడంలేదు ?' అని అడిగితే ఆమె కొన్ని కారణాలు చెప్పారు. "రచనలో రచయిత్రులకు నిజాయితీ లేకపోవడం, సాహిత్యానికి ప్రయోజనం ఉందని భావించకుండా రాయడమూ, లోకజ్ఞానం కాదు, వ్యక్తిత్వమూ లేకపోవడమూ, కారణాలు."

'రచయిత్రిగా— గృహిణిగా మీ రెలా రాణించుకో గలుగుతున్నారు ?'

'నాకు ఇంట్లో అన్ని సావకాశా లున్నాయి. నేను మూడ్‌లో ఉన్నప్పుడు రాసుకోవడానికి మావారు వీలేర్పరుస్తారు. ఇంట్లో పనులు కూడా చూసు కుంటారు. నేను వ్రాసిన వెంటనే ఆయనకు చూపిస్తాను. ఆయనే నా మొదటి పాఠకుడు. ఎలాగో రాయడం నా డ్యూటీ. నాతో రాయించడం ఆయన డ్యూటీ' అని చిరునవ్వుతో భర్తవైపు చూస్తూ రంగనాయకమ్మ చెప్పారు. ఇలా, అందరికీ అవకాశాలు లేకపోవడంచేతనే మంచి రచనలు చేయ డానికి వీలు కల్గడంలేదన్నారు.

ప్రేమ వివాహాల గురించి ఆమెకు ఒక అభిప్రాయముంది. 'ఆర్థికంగా స్త్రీకి నిలబడే స్తోమత ఉండాలి. ఒక రకమైన మోజును ప్రేమ అను కుంటున్నారు. ఆ ప్రేమ నిలువదు. ఆర్థిక స్తోమత ఉన్నప్పుడే ప్రేమ కలకాలం నిల్వడానికి వీలేర్పడు తుంది.' అన్నారు.

రంగనాయకమ్మకు ఇద్దరు అబ్బాయిలు, ఒక అమ్మాయి ఉన్నారు. రావికొండ విశ్వనాథశాస్త్రి ఆమెకు అభిమాన రచయిత. కుటుంబరావు కథలూ ఇష్టమే నంటారు.



బ్రహ్మముడి

న్యాయపతి రాజగోపాలం

పాపం ఆపూరు కూడా ఒక బస్తీ కావాలని ప్రయత్నిస్తోంది. కాని రెండు మైళ్ల దూరంలో ఒక పెద్ద టవును ఉండడం నుంచి అది అభివృద్ధి కాలేకపోతున్నది. ప్రయత్నించగా యిప్పటికి ఒక రోడ్డు అంటూ ఏర్పడ్డది. ఎలక్ట్రిక్ స్తంభాలు పాతుతున్నారు. ఈ సంవత్సరమే మిడిల్ స్కూలు తెరిచారు కూడా.

ఆ మిడిల్ స్కూలు కోసం కొత్తగా వేసిన సిబ్బందిలో రాజేశ్వరరావు ఒకడు. బి. ఇడి., ప్యాసయిన వాడే. కాని ప్రస్తుతం ఏ హైస్కూళ్లలోనూ ఖాళీలు లేవని జిల్లా పరిషత్తువారు అతడిని మిడిల్ స్కూలులో ఒక ఉపాధ్యాయుడిగా వేశారు. ఏదో ఒక ఉద్యోగం లంటూ దొరికితే చాలు అని సంతోషిస్తూ రాజేశ్వరరావు ప్రవేశించాడు.

కాని,ఆపూరు చూడగానే అతడి సంతోషం సగం సన్నగిల్లింది. అక్కడ అతడికి బస దొరకలేదు. హోటళ్లు అసలు లేనేలేవు. అందుచాత టవున్లో నివసిస్తూ, రాను పోను నాలుగుమైళ్లు నడుస్తూ కొన్నాళ్లు కాలక్షేపం చేశాడు. కాని హెడ్మాష్టరు అభ్యంతరం తెల్పాడు. (అతడికి మాత్రం ఆ ఊళ్లో ఒక ఇల్లు ఇచ్చారు.) ఇంకో వూళ్లో ఉంటూ ఇక్కడ ఉద్యోగం చెయ్యడానికి విలులేదు అన్నాడు. ఏమిటి చెయ్యడమో తోచని రాజేశ్వరరావుకి అదృష్టం కొద్దీ సుబ్బరాజు ఇంట్లో వసతి కుదిరింది.

సుబ్బరాజు భార్య మరణించి చాలా సంవత్సరా లయింది. అతడికి ఒక్క కూతురు ఒక్క కొడుకు ఉన్నారు. కొడుక్కి మెడికల్ కాలేజిలో సీటు రావడం, కొమార్తెకు ఈమధ్య పెళ్లి కావడంతో సుబ్బరాజు ప్రస్తుతం ఒక్కడే మిగిలాడు. రాజేశ్వరరావుకి ఒక గది యిచ్చాడు. వంట చేసుకోవడానికి ఒక వంచపాళీ కూడా ఇచ్చాడు. రాజేశ్వరరావుకి ఇంకా పెళ్లి కాలేదు. అందుచాత అటు భార్య పోయినవాడు, ఇటు భార్య రానివాడు వంట చేసుకొనేవారు. ప్రతిరోజు పాలు, రాయిలాంటి పెరుగు సుబ్బరాజు ఇచ్చేవాడు. దానితో రాజేశ్వరరావు దేహం నెలకి కిలోగ్రాము చొప్పున బరువు ఎక్కువ అవుతున్నది.

రామయ్యగారు ఆవూరి పెద్దమనుష్యులలో ఒకరు. సుబ్బరాజుకి దూరపు బంధువు కూడా. అయితే సుబ్బరాజు అదో రకం మనిషి. ఎప్పుడూ దేని గురించో విచారిస్తున్నట్టే కనబడతాడు. మితభాషి. ఒకరి విషయాలు పట్టించుకోడు. నలుగురితో కలిసి మెలిసి తిరగడం అతడికి అలవాటులేదు. అతడు ఎన్నడూ రామయ్య

గారి ఇంటికి వెళ్ళేవాడు.కాదు. కాని కొడుకుని పెద్ద చదువుకి పంపడానికి, కొమార్తెకి పెళ్ళి చెయ్యడానికి అతడు పెద్ద మొత్తం అప్పు చెయ్యాల్సి వచ్చింది. అంత మొత్తం అప్పు ఇవ్వగలిగిన స్తోమత ఆ వూళ్ళో ఒక్క రామయ్యగారికే ఉన్నది. అప్పటినుండి సుబ్బరాజుకి రామయ్యగారి ఇంటికి తరచు వెళ్ళవలసిన అవసరం కలుగుతూనే ఉన్నది.

ఒకసారి రామయ్యగారింటికి వెళ్ళి వచ్చాక సుబ్బరాజు రాజేశ్వరరావుతో చెప్పాడు. —తమ రెండవ కొమార్తె హేమలతకి ప్రయివేటు ట్యూషను చెప్పమని రామయ్యగారు కోరుతున్నారని.

మంచిరోజు చూచి రాజేశ్వరరావు హేమలతకి చదువు చెప్పడం ప్రారంభించాడు. ప్రతిరోజు రామయ్యగారింటికి వెళ్ళడంతో అతడికీ, స్వర్ణలతకి ఒకరిపైన ఒకరికి ప్రేమ జనించింది.

స్వర్ణలత రామయ్యగారి పెద్ద అమ్మాయి ఎనిమిదవ తరగతి వరకు చదువుకొన్నది. ఆ తర్వాత రామయ్యగారు ఆమెను ఎక్కడికీ పంపించి పెద్ద చదువు చెప్పించలేదు. పాలుగేళ్ళనుండి ఇంటిపద్దనే కూర్చొన్నది.

స్వర్ణకి పెళ్ళి చెయ్యాలని రామయ్యగారు ఆయన భార్య పార్వతమ్మ రెండు సంవత్సరాల నుండి ఉవ్విళ్ళూరుతున్నారు. అయితే రామయ్యగారి చెల్లెలు జగదాంబ వలపోపైన వారు నిదానించవలసి వచ్చింది.

జగదాంబకి పదిహేనవ ఏట వివాహం జరగడం, ఇరవై అయిదవ ఏట భర్త మరణించటం జరిగాయి. భర్త పోయినప్పటి నుండి ఆమె అన్నగారి వద్దనే ఉంటున్నది. ఇప్పటికి పది సంవత్సరాలయింది. క్రమంగా అన్ని అధికారాలు సంపాదించి ఇప్పుడు రామయ్యగారి ఇంటికి ఆమె పూర్తిగా యజమానురాలయింది.

జగదాంబ చాలా అందంగా ఉంటుంది. ఈమెకు వైధవ్యం భగవంతుడు ఎలా వ్రాశాడా అని అందరికీ ఆశ్చర్యమే. చూచినవాళ్ళెవరూ ఆమెకు ముప్ఫయి అయిదు సంవత్సరాల వయస్సు ఉన్నదంటే నమ్మలేరు. స్వర్ణ, హేమ, జగదాంబ అక్కచెల్లెళ్ళలా కనిపిస్తారు. భర్త చనిపోయినప్పటినుండి జగదాంబకి భక్తి, మడి, తడి ఆచారం మరీ ఎక్కువ అయినై. నిప్పులాంటి మనిషి అని పేరు తెచ్చుకొన్నది.

తన బావగారి కొడుక్కి స్వర్ణ నిచ్చి వివాహం చెయ్యాలని జగదాంబ సంకల్పం. ఈ విషయంలో ఇదివరకే కొంతవరకు ఉత్తర ప్రత్యుత్తరాలు జరిగాయి. ఒకసారి ఆమె వెళ్ళి వచ్చింది కూడా. అబ్బాయి చదువు పూర్తి కావాలని, అంతవరకు వివాహం చెయ్యదలచుకోలేదని వాళ్ళు చెప్పారు. ఆ తర్వాత తప్పకుండా స్వర్ణని చేసుకొంటామని హామీ యిచ్చారు. అందువాత అబ్బాయి చదువు పూర్తి అయ్యేవరకు స్వర్ణని కూర్చోబెట్టవలసి వచ్చింది. మొన్నటితో అతడి చదువు పూర్తి అయింది. తిరిగి ఉత్తరాలు ప్రారంభించాయి. వాళ్ళ అబ్బాయి స్వర్ణని చూచి ఇష్టపడితే చేసుకొంటామనే కొత్త షరతుతో జవాబు వచ్చింది. ఫలానా నాడు వస్తున్నాడని రెండుసార్లు వ్రాశారు కూడా. కాని ఆ రెండు ఫలానా నాళ్ళకి అబ్బాయి రాలేదు. అది రామయ్యగారికీ, పార్వతమ్మకి కొంత నిరుత్సాహం కలిగించింది. కాని జగదాంబ మాత్రం ధైర్యంగానే ఉన్నది.

*   *   *

ఒకరోజు హేమలత "అమ్మా, అమ్మా, అక్కయ్య, ప్రయివేటు మాష్టారు పెళ్ళి చేసుకొంటారట" అని తల్లితో చెప్పింది.

పార్వతమ్మ నిర్ఘాంత పోయింది. "ఛీ, ఏమిటా మాటలు" అన్నది.

"లేదమ్మా, వాళ్ళు అనుకొంటూంటే నేను విన్నాను" అన్నది హేమ.

"ఎప్పుడు ?" అని పార్వతమ్మ అడిగింది.

"ఇందాకట. నేను చావిట్లో మంచం వెనక కూర్చొని ఆడుకొంటున్నాను. ఇంతలో రాజేశ్వరరావు మాష్టారు వచ్చారు. నేను కనబడకపోతే వెళ్ళిపోతారు కదా అని మాట్లాడకుండా అక్కడే కూర్చొన్నాను. ఇంతలో అక్కయ్య వచ్చింది. ఇద్దరూ మాట్లాడుకొన్నారు. అక్క ఇంకెవ్వరినీ పెళ్ళి చేసుకోదటమ్మా! ప్రయివేటు మాష్టారినే చేసుకొంటానని ఆయనతో చెప్పింది. నేను విన్నానమ్మా" అని చెప్పింది హేమ.

"మా గొప్పపని చేశావు కాని ఈమాటలు ఎవ్వరితో చెప్పవద్దు. ముఖ్యంగా అత్తయ్యతో చెప్పవద్దు. చెప్పావా నీ దవడ వాయగొడతాను. పోయి ఆడుకో" అన్నది పార్వతమ్మ.

హేమ వెళ్ళాక స్వర్ణని పిలిచి 'ఏమిటే ఇదంతా ? నువ్వు రాజేశ్వరరావుని పెళ్ళి చేసుకొంటానని అన్నావట ?" అని అడిగింది.

స్వర్ణ తెల్లబోయింది. "నే నెవ్వరితోనూ చెప్పలేదే. నీకు ఎవరు చెప్పారమ్మా" అని అడిగింది.

హేమలత చెప్పినదంతా పార్వతమ్మ ఆమెకు చెప్పింది. "నిజమేనా ?" అని అడిగింది.

స్వర్ణ ఒక్క క్షణం మౌనంగా ఉన్నది.

"అవునమ్మా. హేమ చెప్పింది. నిజమే" అన్నది చివరికి.

"నీకు ఇంకొక సంబంధం కుదురుతున్నది. స్థిరపడింది. ఇప్పుడు ఆ రాజేశ్వరరావుతో రహస్యంగా మాట్లాడడం, పెళ్ళి చేసుకొంటాననడం ఏమైనా బాగుందా? లోకానికి తెలిస్తే ఏమనుకొంటుంది?" అని తల్లి మందలించింది.

"లేదమ్మా. నేను మాస్టారినే పెళ్ళి చేసుకొంటాను. ఆ తెలియని బావ ఎవరో నాకు వద్దమ్మా. ఎలాగో చెప్పి నాన్నగారిని కూడా నువ్వే ఒప్పించాలమ్మా. లేకపోతే ఇక నా బ్రతుకంతా ఏడుపే" అన్నది స్వర్ణ కంట నీరు పెట్టుకొంటూ.

"నువ్వు చిన్నపిల్లవి. నీకు తెలియదు. పెద్దవాళ్ళు అన్నీ ఆలోచించే నిర్ణయిస్తారు. ఆ రాజేశ్వరరావుకి ఈ ఉద్యోగం తప్ప ఇంకేవిధమైన ఆస్తి లేదని సుబ్బరాజు నాన్నగారితో ఇదివరకు చెప్పాడట. అత్తయ్య తరఫు వాళ్ళు మంచి స్థితిగతులలో ఉన్నారట. ఏదైనా నీ ఉద్దేశం ఇలా ఉన్నదని నాన్నగారితో చెప్తానులే. ఆ పిమ్మట వారి ఇష్టం, వారి చెల్లెలుగారి ఇష్టం, నీ ప్రాప్తమూను," అన్నది పార్వతమ్మ.

బ్రహ్మముడి

ఆ రాత్రి రామయ్యగారితో ఈ విషయమంతా పార్వతమ్మ చెప్పింది. రాజేశ్వరరావుకే స్వర్ణ నిచ్చి వివాహం చేస్తే మంచిదని వాదించింది. రామయ్యగారు కూడా చివరికి ఇష్టపడ్డారు. కాని జగదాంబ ఏమంటుందో అన్న భయం మాత్రం ఆయనకి లేకపోలేదు.

* * *

సుబ్బరాజుతో క్రమంగా రాజేశ్వరరావుకి మైత్రి కలిగింది. అతడు ముభావం మనిషే కాని మెత్తటి గుండె కలవాడు, మంచివాడు అని రాజేశ్వరరావు గ్రహించాడు. సుబ్బరాజు కూడా అతడితో హృదయం విప్పి మాట్లాడేవాడు.

"మీరు రెండవ వివాహం చేసుకోలేదేం ?" అని ఒకసారి రాజేశ్వరరావును ప్రశ్నించాడు.

"ఆ ఇద్దరు పిల్లల్ని నాకు అప్పజెప్పి నా భార్య చనిపోయింది. వారికి ఏ లోటు రాకుండా పెంచే బాధ్యత నామైన పడ్డది. నేను ఇంకొక వివాహం చేసుకోవడం గురించి యోచించడానికే అవకాశం లేకపోయింది. ఎంత మంచి ఆడదైనా సవతి పిల్లల్ని అభిమానంతో చూస్తుందా ?" అన్నాడు సుబ్బరాజు.

"మీ బాధ్యత మీరు పూర్తిగా నిర్వహించారు. దైవానుగ్రహంవలన పిల్లలు ఇద్దరు పెద్దవాళ్ళయినారు. పోనీ ఇప్పుడు చేసుకొంటేనేం ?" అన్నాడు రాజేశ్వరం.

సుబ్బరాజు ఆశ్చర్యంగా చూశాడు. "ఈ వయస్సులో నాకు పెళ్ళేమిటండీ ?" అన్నాడు.

"మరీ వృద్ధులు అయినట్టు మాట్లాడతారేం? మీకు పట్టుమని నలభై సంవత్సరాలు కూడా ఉండవు" అన్నాడు రాజేశ్వరావు.

"నాకు ఇప్పుడు నలభై మూడు" అన్నాడు సుబ్బరాజు.

"నలభై మూడేళ్ళకే ముసలివాళ్ళయిపోయారా ? మీరు చాలా దృఢంగా ఉన్నారు. నలభై సంవత్సరాలలోపు వాళ్ళలా కనపడతారు. మీ వయస్సులో శాస్త్రులు కొందరు ఇంకా తొలిసారి వివాహమే చేసుకోరు" అన్నాడు రాజేశ్వరరావు.

"మా అమ్మాయి కూడా అత్తవారింటికి వెళ్తున్నప్పుడు ఇటువంటి సూచనే ఒకటి చేసిందండి. కాని నేను అంతగా పట్టించుకోలేదు. ఇప్పుడు నేను వివాహం చేసుకోవాలంటే చాలా చికాకులున్నై. నా కొమార్తె ఈడుగల అమ్మాయిని నేను వివాహం చేసుకోలేను కదా! కనీసం ముప్ఫయి, ముప్ఫై ఐదు సంవత్సరాల వయస్సుగల స్త్రీ కావాలి. అంత వయస్సుగల స్త్రీ [illegible] దొరుకుతుంది? ఎవరైనా విధ[illegible] చేసుకోవాలి. పట్టణాలలో అటువంటివి జరుగుతున్నట్టు మనం వింటున్నా మనుకోండి. కాని ఇటువంటి వూళ్ళల్లో ఎక్కడా జరగలేదు. అటువంటి పని తలపెట్టడానికి నాకు ధైర్యమూ చాలదు. ఏ స్త్రీ [illegible] అంగీకరించినా అంగీకరించదు" అన్నాడు సుబ్బరాజు.

సుబ్బరాజు మాట్లాడుతున్నప్పుడే లోపలి మనస్సులో తటాలున ఒక మెరుపు మెరిసింది—ఈ లక్షణా లన్నిటికి సరిపోయింది జగదాంబేనని. అసలు మొదట్లో జగదాంబని తనకే యిచ్చి వివాహం చెయ్యాలనుకొనేవారు. ఇద్దరిని ఒకచోట నిలబెట్టి ఈడు జోడు బాగుందని అనుకొనేవారు. ఆ చిన్నతనపు రోజులలో జగదాంబ తనని చూస్తే తుర్రుమని పారిపోయేది. కాని ఆ వివాహం జరగలేదు. రెండు కుటుంబాలకి మధ్య ఏవో గొడవలు వచ్చాయి. దానితో జగదాంబను ఎవరికో యిచ్చి వాళ్ళు వివాహం చేశారు. తనకు ఇంకొక సంబంధం పెద్దలు స్థిర పరిచారు.

కాని జగదాంబ భర్త చనిపోయాడు. తన భార్య చనిపోయింది. ఇప్పుడు ఇద్దరి పరిస్థితి మళ్ళా మొదటికి వచ్చింది. తనకి యిద్దరు పిల్లలు ఉన్నమాట వాస్తవం. కాని ఇద్దరూ పెద్దవాళ్ళయ్యారు. ఎవరి దారిన వారు పోయారు. ఇన్నాళ్ళకి తిరిగి తిరిగి తనకి స్వేచ్ఛ లభించింది. ఇప్పుడు జగదాంబని వివాహం చేసుకొంటేనేం ? తెగిపోయిన తీగెలు తిరిగి వెనవేసుకొంటేనేం ?

ఈ మధ్య తను రామయ్యగారింటికి తరచు వెళ్ళడం సంభవించింది. జగదాంబ తనతో ఎంతో కుతూహలంగా మాట్లాడింది స్వల్ప వడ్డీతో అంత పెద్ద మొత్తం రామయ్యగారు తనకి అప్పు ఇవ్వడంలో కూడా జగదాంబ ప్రమేయం కొంత ఉన్నట్లు తనకి తెలిసింది. ఆమెకి ఇంకా తన పైన మక్కువ ఉన్నట్టే కనబడుతోంది. సూచనప్రాయంగా ఆమెను ఒకసారి అడిగి చూస్తే?

కాని అలా అడగడానికి సుబ్బరాజుకి ధైర్యం చాలడంలేదు. అందులో అతడికి ఒక పెద్ద ప్రమాదం కన్పించింది. జగదాంబ నిప్పువంటి మనిషి అని పేరు తెచ్చుకొన్నది. పైగా కొన్త నోరు విసురు గల మనిషి. తను చెప్పిందంతా విని 'నాకు ఇష్టంలేదు' అని ఆమె మర్యాదగా చెప్పిందా కొంత నయం. కాని గొడవ చేసిందా ఇక ఆ వూళ్ళో తను తల ఎత్తుకొని తిరగలేడు. పైగా తను అప్పు పుచ్చుకొన్న పైకం అంతా వెంటనే తీర్చమని రామయ్యగారు తనపైన ఒత్తిడి తీసుకురావచ్చును. జగదాంబకి తన యెడల ఎట్టి ఉద్దేశం ఉన్నదో ఆమె నోటినుండే వెలుపల రావాలి. తను ఎంతమాత్రం ఆమెతో ఈ ప్రస్తావన లేవదీయకూడదని సుబ్బరాజు నిశ్చయించుకొన్నాడు.

తమ ఇంటికి సుబ్బరాజు ఈమధ్య తరుచు రావడంతో జగదాంబకి అతడిపైన ఎన్నాళ్ళనుండో అణగారిన అనురాగం తిరిగి మొలకలెత్తింది. ఇప్పుడైనా అతడు తనని వివాహం చేసుకొంటే బాగుండునని ఆమెకి తోచింది.. కాని తను విధవ. ఇది వరకు తమకుటుంబాలలో స్త్రీలు ఎవరూ రెండవ వివాహం చేసుకోలేదు. అసలు ఆ వూళ్ళోనే ఇంతవరకు అటువంటివి జరగలేదు. అయితేనేం ? అన్నగారిపైన ఆధారపడకుండా సుబ్బరాజుని వివాహం చేసుకొని తన బ్రతుకు తను బ్రతకడంలో తప్పేముంది ? కాని తను ఈ వయస్సులో ఇంకొక వివాహం చేసుకొంటే లోకం నవ్వదా ? నవ్వుని. తను తెగిస్తుంది. ఆ నవ్వే లోకం తనని పోషిస్తుందా? ఇవ్వాళ నవ్వుతుంది. రేపు మరిచిపోతుంది. ఇంతకీ సుబ్బరాజు అభిప్రాయం ఎలాగున్నదో ! స్వయంపాకం చేసుకొంటూ ఒంటరిగా కాలక్షేపం చెయ్యకపోతే అతడు తిరిగి ఇంకొక వివాహం చేసుకోకూడదూ? ఇలా ఉంటే వార్ధక్యంలో అతడిని ఎవరు చూస్తారు? దైవానుగ్రహం వలన తనని వివాహం చేసుకోవాలనే ఆలోచన అతడి మనస్సులో కలగాలి. కలుగుతుందనే ఆమె ఆశించింది. తమ చిన్నతనపు రోజులు, అప్పటి అనురాగాలు అతడి మనస్సులో నుండి తొలగలేదనే ఆమె నమ్మకం.

ఆ తర్వాత రెండు రోజులకే రామయ్యగారింటికి సుబ్బరాజు ఒకనాటి సాయంకాలం వచ్చాడు. జగదాంబ చావిట్లో ఉన్నది.

"రండి, రండి" అంటూ సంభ్రమంగా లేచింది.

"రామయ్య లేడా? వడ్డీ చెల్లిద్దామని వచ్చాను" అంటూ లోనికి వచ్చాడు సుబ్బరాజు.

"ఉన్నాడు. వస్తాడు కూర్చోండి" అంటూ "అన్నయ్యా నీకోసం సుబ్బరాజుగారు వచ్చారు" అని లోనికి కేకవేసింది జగదాంబ.

సుబ్బరాజు కూర్చొన్నాడు.


"మనుష్యులకి మమతలు, అభిమానాలు ముఖ్యంగాని డబ్బులో ఏమున్నది. ఈమాత్రము వడ్డీ చెల్లించడానికే మీరు శ్రమపడి రావాలా? పోనీ ఈవిధంగానైనా మా ఇంటికి ఇంకొకసారి వచ్చారు. అదే సంతోషం. పిల్లలవద్ద నుండి ఉత్తరాలు వస్తున్నాయా ?" అని కుశల ప్రశ్నలు వేసింది జగదాంబ.

"ఆ! ఈరోజే ఇద్దరివద్ద నుండి ఉత్తరాలు వచ్చాయి. ఏదో భగవంతుడి దయవల్ల ఇద్దరు క్షేమంగా ఉన్నారు" అన్నాడు సుబ్బరాజు.

"మీరే వంట చేసుకొంటున్నారా ?"

"ఏపాటు తప్పినా అది మాత్రం తప్పదు కదా? ఎంతో తంటాలు పడుతున్నాను."

"మీకు ఈడు మించిపోయిందా ? పెదవారా ? బంగారంలాగ ఇంకొక వివాహము చేసుకొంటె ఈ బాధలు మీరు



లేకపోయింది కదా. ఇప్పుడు కాలు నొచ్చినా, చెయ్యి నొచ్చినా రెండవ దిక్కు లేకుండా పోయారు. సమయానికి పిల్లలు రాగలుగుతారా ? నేను ఇలా అడిగానని ఏమీ అనుకోకండి. మన చిన్నతనపు చనువు పురస్కరించుకొని, మీ మేలు కోరేదానిని కాబట్టి అంటున్నాను'' అన్నది జగదాంబ.

''ఆమాట నిజమే. కాని నేను కొన్ని కారణాల నుండి అప్పట్లో ద్వితీయ వివాహం తలపెట్టలేదు. ఇప్పుడు ఆ కారణాలన్నీ సమసిపోయా యనుకో. ఇప్పుడు నేను వివాహం చేసుకోవాలంటే కొన్ని క్లిష్టమయిన సమస్యల్ని ఎదుర్కోవాలి. ఇంతకీ దైవం వ్రాసిన వ్రాత మనం తప్పించలేం. నీ బ్రతుకు చూడు ఎలాగైపోయిందో'' అన్నాడు సుబ్బరాజు.

''చెప్పక చెప్పక నా బ్రతుకే చెప్పాలి. అంతా అయిపోయింది. ఇక చావుకోసం నిరీక్షించడమే నాకు మిగిలింది'' అన్నది జగదాంబ కళ్లు తుడుచుకొంటూ.

''ఛీ, అటువంటి మాటలు అడకు. నువ్వేమీ కాటికి కాళ్లు జాచిన వృద్ధురాలివి కాదు. నిన్న గాక మొన్నటి పిల్లవి'' అన్నాడు సుబ్బరాజు.

''నాకు ముప్పై అయిదు ఏళ్లు.''

''అయితే మాత్రం? పాతికేళ్ల మనిషిలా ఉన్నావు. ఎంత అందంగా ఉండే దానివి! నీకు పెళ్లయిన కొత్తలో నువ్వు పుట్టింటికి వచ్చినప్పుడు చూసేవాడిని. నిజంగా లక్ష్మీదేవిలా కనిపించేదానివి. నీకు ఈ గతి ఎలా పట్టిందో నాకు అర్థం కావడంలేదు'' అన్నాడు సుబ్బరాజు.

జగదాంబ ముఖంమీద గుడ్డ వేసుకొని ఏడుస్తోంది.

''మొదట అనుకొన్నట్లు వివాహాలు జరిగివుంటే ఈ అవస్థలు లేకపోను'' అన్నాడు సుబ్బరాజు.

''ఘటన లేనప్పుడు ఎవరేం చెయ్యగలరు ? నేనంత అదృష్టవంతురాలిని కాదు'' అన్నది జగదాంబ.

సుబ్బరాజు ఏదో అనబోయాడు. కాని మాట బయటికి రాలేదు. పెదిమెలు వణికైయి. వెంటనే కాళ్లు చేతులు చల్లబడ్డాయి. ఇది తరుణం కాదు. అనుకొన్నాడు.

చూస్తున్న జగదాంబకి నిరాశ కలిగింది.

''ఏం సుబ్బరాజు, ఏమిటి విశేషం'' అంటూ ఇంతలో రామయ్యగారు లోపలి నుండి వచ్చారు.

* * *

రాజేశ్వరరావు స్వర్ణతో ఏకాంతంగా మాట్లాడడానికి మళ్లీ ఒక వారం రోజులు పోయాక అవకాశం దొరికింది. ఆరోజు హేమలత ఇంటివద్ద లేదు. మాస్టారి పిలుపు వినగానే స్వర్ణ చావిట్లోకి వచ్చింది. పార్వతమ్మ వంటింట్లోను జగదాంబ మేడమీద తన గదిలోను ఉన్నారు.

స్వర్ణ వస్తూనే రేడియో ట్యూను చేసింది. వాల్యూము కాస్త ఎక్కువగానే పెట్టింది. దాని గోలలో తమ మాటలు ఎవరికీ వినిపించకుండా ఇద్దరు గుసగుసలు మాట్లాడుకొంటున్నారు.

జగదాంబ తలలో ఆలోచనలు సుడిగుండంలా తిరుగుతున్నై. మొన్న తనకి సుబ్బరాజుకి జరిగిన సంభాషణ సుదీర్ఘమయినది. కాని ఫలితం మాత్రం శూన్యం. సుబ్బరాజు అభిప్రాయం ఎలా ఉన్నదో ఆమెకు తెలియలేదు. తన అందాన్ని మెచ్చుకొన్నాడు. తన దుస్థితికి విచారించాడు. చిన్ననాటి రోజులు జ్ఞప్తికి తెచ్చాడు. ఇవన్నీ ఆశాజనకంగానే ఉన్నై. కాని అంతటితో అతడు చాలించాడు. అతడికి తనని వివాహం చేసుకోవాలనే ఉద్దేశం ఉన్నట్లు ఏమాత్రం బయటపడలేదు. తనే అనవసరంగా ఏదో వెర్రిలో పడిపోతోంది. ఈ వయస్సులో ఈవూరి వాతావరణంలో తను ఇంకొక వివాహం ఆశించడం తెలివి తక్కువ. అంతకంటే తన బావగారి కొడుక్కి స్వర్ణ నిచ్చి పెళ్లిచేస్తే తనకి చాలా లాభదాయకం. వాళ్ళు తనని తప్పక చేరదీస్తారు. జీవితాంతం వాళ్ల వద్దనే గడపవచ్చును.

విమానం ఎగురుతున్నట్లు దగ్గరగా చప్పుడు వినిపించడంతో జగదాంబ ఆలోచనలకి అంతరాయం కలిగింది. ఆమె వెంటనే డాబామీదకి వెళ్లింది. ఆకాశం కనిపించలేదు. శబ్దం మాత్రం వస్తూనే ఉన్నది. ఏదైనా కారు వచ్చిందా అనుకొన్నది. రోడ్డువైపు చూసింది. అక్కడా ఏదీ కనిపించలేదు. అప్పుడు ఆమె గ్రహించింది—అది శృతి తప్పిన రేడియోలో నుండి వస్తున్న ధ్వని అని.

''రేడియో వేసేసి ఎవరి దారిని వాళ్ళు పోతారు. అది ఎలా తగలబడినా ఎవరూ పట్టించుకోరు. నెలకి ఒక బ్యాటరీ అయిపోతోంది'' అని విసుక్కొంటూ జగదాంబ మేడ దిగి చావిట్లోకి వచ్చింది.

ఎదురైన దృశ్యంతో ఆమె నిర్ఘాంతపోయింది.

''స్వర్ణా '' అని గట్టిగా అరిచింది.

స్వర్ణ, రాజేశ్వరరావు తృళ్లిపడ్డారు. మెరుపులాగా దూరంగా జరిగిపోయారు. తెల్లమొహాలు వేసి చూస్తున్నారు.

''ముందు రేడియో ఆపుచెయ్యి'' అని జగదాంబ కేక వేసింది.

స్వర్ణభయంగాలేస్తూ రేడియో ఆపుచేసింది.

''నీకు సిగ్గు, లజ్జ లేదూ ? ఈడు వచ్చిన పిల్లవి. త్వరలోనే పెళ్లి కాబోతున్నది. ఆమాత్రం జ్ఞానం ఉండొద్దూ?'' అన్నది జగదాంబ.

''అది కాదండి—'' అని ఏదో చెప్పబోయాడు రాజేశ్వరం.

''నువ్వు నోర్మూయ్'' అన్నది జగదాంబ.

''కాదత్తయ్యా, నేను వీరినే పెళ్లిచేసుకొంటాను'' అన్నది స్వర్ణ తెగించి.

''ఏమిటీ ? నానాపాట్లు పడి నీకోసం లక్షణమైన సంబంధం మేం స్థిరపరుస్తూంటే ఈ బడిపంతుల్ని పెళ్లిచేసుకొంటానని అంత ధైర్యంగా చెప్తావా? ముందు ఇంట్లోకి నడు'' అన్నది జగదాంబ.

స్వర్ణ నడిచింది.

''నేను స్వర్ణ ఒకరి నొకరం మనసారా ప్రేమించుకొన్నామండి. ఇద్దరం వివాహం చేసుకోడానికి నిశ్చయించాం.'' అన్నాడు రాజేశ్వరరావు.

''హోయబ్బో ప్రేమట! నీకు ప్రేమ కావాలంటే సినిమాలకి వెళ్లి చూడు. అంతేగాని మర్యాదస్తుల ఇంట్లో జొరబడి ఆడపిల్లల మనస్సులు పాడు చెయ్యకు. ముందు బయటికి నడు''

"లేదండి. నాకేమీ దుర్బుద్ధి లేదు. రామయ్యగారి నడిగి స్వర్ణని వివాహం చేసుకోవాలని నా ఉద్దేశం" అన్నాడు రాజేశ్వరరావు.

"తాహతుకి మించి మాట్లాడకు. నీకు పెళ్లి కావాలంటే నీ అంతస్థుకి తగిన సంబంధం చూసుకొని పెళ్లి చేసుకో. అంతేకాని మధ్యన మా ఇంటిమీద పడతావేం? అసలు నువ్వెవడివి? నీకు మాకు ఏమిటి చుట్టరికం? మర్యాదగా బయటికి నడుస్తావా, లేదా?" అని స్వరం రెట్టించి జగదాంబ అడిగింది.

"నన్ను పొమ్మనడానికి నువ్వెవరు? ఇక్కడ నీకు ఉన్న అధికారం ఏమిటి? బోడి పెత్తనం. అయినా నీ కేకలు విని నలుగురు పోగైతే నాకే చిన్నతనం" అంటూ వెనక్కి తిరిగి వెళ్లిపోయాడు రాజేశ్వరం.

అరుగుమీద వరకు అతడి వెనక జగదాంబ వెళ్లింది. అతడు వెళ్లిపోతుంటే దుర్భాషలు ఆడుతూనే ఉన్నది. ఆమె కేకలు విని పార్వతమ్మ వంటింట్లో నుండి వచ్చింది. ఎక్కడికో వెళ్లిన రామయ్యగారు కూడా అదే సమయానికి తిరిగి వచ్చారు.

"ఏమిటే గొడవ?" అని జగదాంబని ప్రశ్నించారు. జగదాంబ జరిగినదంతా చెప్పింది.

"ఆమాత్రం దానికి అతడిని కాస్త మందలించాలి గాని నోటికి వచ్చినట్లు తిట్టవచ్చునా?" అన్నారు రామయ్యగారు.

"అతడికే స్వర్ణ నిచ్చి వివాహం చేస్తే బాగుంటుందని మేము అనుకొంటున్నాం వదినా" అన్నది పార్వతమ్మ.

"ఏమిటీ?—" అంటూ తాచుపాములా లేచింది జగదాంబ—"మీకు మతి పోయిందా? 'రాముడు రావణుని చంపెను' అని పొద్దుటినుండి సాయంత్రం వరకు కేకలు వేస్తేగాని దినం వెళ్లని బడి పంతులుకి స్వర్ణ నిస్తారా? మీ ఇద్దరికి బొత్తిగా యుక్తాయుక్త విచక్షణ పోయింది. మా బావగారి అబ్బాయి కాలి గోటికైనా ఇతడు సరిపోతాడా? అతడు ఇవాళో రేపో రానే వస్తాడు. ఇటువంటి అవకతవక ఆలోచనలు పెట్టుకోవద్దు. ఆ రాజేశ్వరం నన్ను నోటికి వచ్చిన మాట లన్నీ అన్నాడు. 'నువ్వెవరు చెప్పడానికి?' అని కూడా అన్నాడు. కాబట్టి రేపటినుండి మన గుమ్మం తొక్కవద్దని వెంటనే నువ్వే అతడికి కబురు పంపించు" అన్నది అన్నతో.

రామయ్యగారు ఆమెకు ఎదురు చెప్ప లేక పోయారు. అన్ని విషయాలలోలాగే ఇందులో కూడా ఆమె చెప్పినట్లే చేశారు.


రాజేశ్వరరావు తిన్నగా తన గదికి వెళ్లిపోయాడు. ఒకవైపు కోపం, ఒకవైపు విచారం అతడిని ఆవరించాయి. ఇది కేవలం అన్యాయం అనుకొన్నాడు. ప్రేమకి అంతస్తులేమిటి? అనుకొన్నాడు. ఇంతకీ తమ వివాహానికి రామయ్యగారు పార్వతమ్మ సుముఖంగానే ఉన్నారని, నిరుత్సాహపడవలసిన అవసరంలేదని ఇందాక స్వర్ణ చెప్పింది. మధ్య ఈ జగదాంబ ఎవరు? ఆమెకి ఆ యింట్లో కొంత అధికారం ఉన్నమాట నిజమే. కాని తను కొమార్తె వివాహ విషయంలో కూడా జగదాంబ చెప్పిన ప్రకారమే రామయ్యగారు చేస్తారా? అంత పూర్తిగా తన వ్యక్తిత్వం, తన అధికారం ఆయన కోల్పోయి ఉండరు. రామయ్యగారు ఒంటరిగా ఉన్నప్పుడు ఒకసారి తను వారితో ముఖాముఖీగా మాట్లాడితే ప్రయోజనం ఉండవచ్చును. ఆయన ఒప్పుకొంటారనే రాజేశ్వరరావుకి ధైర్యం కలిగింది. తనకి ఆస్తిపాస్తులు లేకపోవచ్చును. కాని బాగా చదువుకొన్నాడు. ఎప్పటికైనా తనని హైస్కూలుకి మార్చి వేస్తారు. అప్పుడు కావలసినంత జీతం వస్తుంది. ఇక తన గుణగణాదుల గురించి రామయ్యగారు ఈపాటికి కొంత తెలుసుకొనే ఉంటారు.

కాని అతడి ఆశాసౌధం వెంటనే కూలి పోయింది. రామయ్యగారి పాలేరు వచ్చి "రేపటినుండి ప్రయివేటు చెప్పడానికి రావద్దని రామయ్యగారు తమతో చెప్పమన్నారు" అని చెప్పాడు.

రాజేశ్వరరావు నిరాశావాది కాడు. ఇక మీదట చెయ్యవలసిన దేమిటి? అని ఆలోచించాడు. స్వర్ణని తను వదులుకోవడమా అన్న ప్రశ్న లేనేలేదు. ఆమె లేనిదే తను బ్రతకలేడు. స్వర్ణ, తను ఒకరి కోసం ఒకర్ని భగవంతుడు నిర్ణయించాడని అతడు పూర్తిగా నమ్మాడు. అయితే ఈ వివాహం జరగడం ఎలాగ? ఆలోచించగా అతడికి చివరికి ఒక ఉపాయం తోచింది. దీనికి రుక్మిణీ కల్యాణమే సరియైన పథకం అన్య మార్గాంతరంలేదు అనీ. కాని స్వర్ణ ఒప్పుకుంటుందా? ఆమె రుక్మిణి వంటిది కాదు. బొత్తిగా పల్లెటూరిపిల్ల. అయినా ప్రయత్నించాలి మరి. ఎలాగైనా ఒప్పించాలి.

స్వర్ణని తిరిగి కలుసుకోవడం ఎలాగ? అన్నది రెండవ ప్రశ్న. దానికి కూడా అతడికి సమాధానం దొరికింది.

(41 వ పేజీ చూడండి)




గుజరాతీలు - వారి ఆచారాలు

శాంతి సావిత్రి

దేశంలో చాలామందికి ఇంగ్లండ్, అమెరికాలను గూర్చి తెలిసినంతైనా ప్రక్క రాష్ట్రాల గురించి తెలియదనడం అతిశయోక్తి కాదు. పరస్పరావగాహన లేనంతకాలం జాతీయైక్యత నినాద రూపంలో మాత్రమే ఉంటుంది. నా మట్టుకు నాకే మావారి ఉద్యోగరీత్యా ఈ ప్రాంతాలకు వచ్చే వరకూ ఎంత తక్కువ తెలుసో యిప్పుడు తెలుస్తోంది.

భారతదేశంలో పశ్చిమోత్తర ప్రాంతంలో ఉన్న రాష్ట్రాన్ని మూడు ప్రాంతాలుగా విభజించవచ్చు. గుజరాత్, సౌరాష్ట్ర, కచ్ అని. మేం ఉంటున్నది సౌరాష్ట్ర. ఈ మూడు ప్రాంతాలన్నీ కలిపి గుజరాత్ అని మేము వ్యవహరిస్తున్నాం. అసలు గుజరాత్ అనగానే బాపూజీ ప్రతివారికీ గుర్తొస్తారు. గుజరాత్‌లో క్రొత్తగా వచ్చిన ఎవరికైనా కొట్టొచ్చేట్టు కనబడేది యిక్కడి ప్రజల స్నేహశీలత, సౌమ్యవర్తన. ముఖ్యంగా ప్రజల్లో వ్యాపారంమీదున్న శ్రద్ధ, పై చదువులపై తక్కువ. గత శతాబ్దంలో అనేకవేల మంది గుజరాతీలు తూర్పు ఆఫ్రికాకి వెళ్ళి స్థిరపడి వ్యాపారంలో అశేషంగా ధనాన్నార్జించేరు. అక్కడి ప్రజల జాతీయ పోరాటాల్లో సహకరించకపోవటంవల్ల చాలామంది యిప్పుడు స్వదేశానికి పంపివేయబడుతున్నారు. భారతదేశంపట్ల ఆఫ్రికాలో కొన్ని దురభిప్రాయాలు ఏర్పడటానికి కారణం వీళ్ళేననటం సత్యదూరం కాదు.

గుజరాతీలు చాలా నిరాడంబరులు. సౌఖ్యం కోసం కూడా డబ్బు ఖర్చుపెట్టరు. దీన్నే కిట్టని వాళ్ళు పిసినిగొట్టుతనం అంటారు. ఎంతటి ధనవంతులైనా సామాన్యుల్లాగే జీవిస్తారు. వాళ్ళ ఆహారం కూడా అతి సాధారణమైనది. గోధుమ రొట్టెలూ, చప్పకరకమైన కూరలూ, కొద్దిగ అన్నం అంతే. 'భాక్రా' అనే రొట్టె నెయ్యి నూనె లేకుండా గోధుమపిండితో మన అప్పడాలకు మల్లే చేసి, ఎర్రటి పెనంమీద కాల్చి, వందలకొద్దీ డబ్బాల్లో, నెలల తరబడి నిలవ వుంచుకుంటారు. లక్షాధికారులు కూడా, విమానంలో ప్రయాణం చేస్తున్నా సరే, ఈ 'భాక్రా' లని, వో డబ్బా సంచీలో వేసుకు వెళ్ళటం నే నెరుగుదును ఇంకా 'భాక్రా', 'ఖాక్రా' అనే రొట్టెలు ఉంటాయి గోధుమనే కాక, సజ్జలు, జొన్నలు విరివిగా వాడతారు. బొప్పాయిపండు నిత్యం తింటారు ప్రీతిగా. ఇంచుమించుగా గుజరాతీ లందరూ శాకాహారులే. జైనమత ప్రభావంవల్లనేమో మరి. మాంసాహారులకి గుజరాత్‌లో యిల్లు దొరకటం చాలా కష్టం. ఇంట్లో అద్దెకి దిగేముందు, మాంసం, చేపలు, గుడ్లు తినం అని లాయరు ముందర బాండు మీద వ్రాసి, సంతకం చేసి యివ్వాలి.



వీళ్ల ఫలహారాలు కూడా ఎక్కువగా అటుకులు, మరమరాలు, వేరుశనగలు వగైరా! అటుకులు బంగాళాదుంపలు కలిపి "బటాకా పోహా" అని చేస్తారు. వేరుశనగపంట ఈ ప్రాంతంలో ఎక్కువ. అందుచేత వేరుశనగ నూనెనే ఎక్కువగా వంటల్లో ఉపయోగిస్తారు. నిజంగా వీళ్ల యీ పొదుపరితనం నేర్చుకోదగ్గదే. అతిథి మర్యాదలో మాత్రం లోపం లేదు. స్నేహం పెద్దగా లేకపోయినా ఆహ్వానించి కూచోపెట్టి, మొదట మంచినీళ్ళు యిస్తారు. పూర్వపు రోజుల్లో నీటి ఎద్దడి ఉండేది. అందుచేత అలాంటి విలువైన నీటి నివ్వటం, సత్కరించటమన్నమాట. తర్వాత, తేనీరు నిస్తారు "కెమ్‌ఛో?" అని పలకరిస్తారు. అంటే, "ఏమండీ, బావున్నారా?" అని అర్థం. వెళ్లిపోతున్నప్పుడు "ఆవ్‌జో" అంటారు. వీడ్కోలు చెప్తూ, మళ్లీ రండి అనే ఆహ్వానం అందులో యిమిడి ఉంది. చాలా చక్కటి పద్ధతి, పురుషులందర్నీ 'భాయ్' అనీ స్త్రీ లందరిని 'బెన్' అని పేరుతో కలిపి వాత్సల్యపూరితంగా పిలవటం వారి అలవాటు. వల్లభాయ్. ఢేబర్ భాయ్, మొరార్జీభాయ్, మణిబెన్, మీరాబెన్ మొదలైన పేర్లు అందరికీ పరిచితమైనవే. పనిమనిషినైనా, ఆఫీసులో బంట్రోతునైనా, ఉపాధ్యాయులనైనా, యిలా పిలవటమే వాడుక. స్కూల్లోని విద్యార్థులు నన్ను బెన్ అనే పిలుస్తారు. నేను మా ప్రిన్సిపాల్‌ని భాయ్ అనే పిలుస్తాను. 'మేడమ్', 'సర్' లనే కంటే, ఈ పిలుపులే ఎంతో హాయిగా ఉన్నాయి, కాదూ !

అపరిచితులమైనా, మాకు వాళ్ల భాష రాకపోయినా, యిక్కడి ప్రజలు ఎంతో స్నేహితులయ్యారు మాకు. బస్సులమీద అంకెలూ, సరే పేర్లూ అన్నీ గుజరాతీలోనే. మొదట్లో బాగా తెలియనప్పుడు, యిలాంటి విషయాల్లో బాగా సహాయపడేవారు. గుజరాతీ లిపి సుమారుగా హిందీ లిపి లాగే ఉంటుంది. హిందీ వచ్చిన వాళ్లకి గుజరాతీ రావటం చాలా సులభం. భాష హిందీ కంటే చాలా ప్రాచీనమైనది. ప్రఖ్యాతమైన "వైష్ణవ జనతో" పాట గుజరాతీ వైష్ణవభక్తుడైన నర్సీ


మెహతా వ్రాసినది. ఈ పాట గాంధీజీకి చాలా ప్రియమైనది. వీరు మాటాడే భాషలో ఆంగ్ల పదాలు దొర్లకుండా, స్వచ్ఛమైన గుజరాతీ మాట్లాడతారు. మన తెలుగువాళ్ల తెలుగులో, ఒక వాక్యంలో కనీసం రెండు, మూడు ఆంగ్ల పదాలు లేనిదే, సంభాషణ నడవదు. ఇంతకీ గుజరాతీ తెలుగంత పద సంపత్తి గల భాష కాదేమో! మనలో ఎంతమందికి తెనుగంకెలు వచ్చును ? మనకి ఎంచేతనో అరబిక్ అంకెలతోనే లెక్కలు నేర్పుతారు చిన్నప్పటినుంచీ.

గుజరాతీలు, వాళ్ల గుజరాతీ అంకెలు తప్ప, ఆరబిక్, రోమన్ అంకెలు వాడరు. బస్సుల్లో, సినిమాలో కుర్చీలపై, ఎలక్ట్రిసిటీ బిల్లు వచ్చినప్పుడూ, ఈ గుజరాతీ అంకెలతో తిప్పలు పడుతూంటాం.

ఇక్కడి ప్రజల్లో హిందువులు, జైనులు, మహమ్మదీయులు ఉన్నారు. హిందువులకి సంబంధించిన సోమనాథ్, ద్వారక, దేవ్‌స్వర్గ అన్న స్థలాలన్నీ ఈ సౌరాష్ట్రలో ఉన్నాయి. సోమనాథ దేవాలయం చరిత్ర ప్రసిద్ధమైనది. ఇటీవలనే ఈ దేవాలయాన్ని పునర్నిర్మించేరు. ఈ దేవాలయం సముద్రపు ఒడ్డున చాలా సుందరంగా ఉంది మేం ఉంటున్న వూరికి సోమినాథ్ రెండుమైళ్ళ దూరం మాత్రమే. సరే ద్వారక పురాణ ప్రసిద్ధమైనది. మొన్న పాకిస్తాన్ బాంబులు పడ్డంతో ప్రస్తుతం అందరి నోళ్లలోనూ వినవస్తున్నది ఈ పేరు. 'దేవ్‌స్వర్గ' అన్న స్థలంలోనే శ్రీకృష్ణుడు నిర్యాణం చెందేడని వీరి నమ్మిక ఇక జైనమత ప్రాముఖ్యంగల స్థలాలు 'పాలితానా' 'గిర్‌నార్.' ఈ రెండు చోట్లా పాలరాతి జైన ఆలయాలున్నాయి. గుజరాతులో ముఖ్యమైన పండుగ దీపావళి. దీపావళితో వీరికి నూతన సంవత్సరం ప్రారంభమవుతుంది. దీపావళి పండుగ ఆనందోత్సాహాలతో జరుపుకుంటారు. జీడిపప్పు, బాదంపప్పు, ద్రాక్షపళ్లు, పటిక పంచదార కలిపి, పరస్పరం యిచ్చుకుంటారు. ఇంటి నడుమ చక్కటి రంగవల్లులు తీర్చిదిద్ది, దీపపు ప్రమిదలు ఉంచుతారు. మన సంక్రాంతి, వీళ్లకీ సంక్రాంతే! సంక్రాంతినాడు ''పతంగోత్సవ్'' అని ఆబాల గోపాలం కలిసి పేపర్లు గాలిపటాలు ఎగరవేస్తూ వేడుక జరుపుతారు. జనవరి మొదటి తారీఖు నుంచీ, ఏ అంగడిలో చూసినా, రకరకాల రంగు రంగుల గాలిపటాలే పలు రకాల ఆకారాల్లో ఈ గాలిపటాల్ని తయారుచేస్తారు. వీటికి కావలసిన దారం కూడా రంగుల్లో సిద్ధపరుస్తారు ఈ 'పతంగోత్సవ్' బలే గమ్మత్తుగా ఉంటుంది. ముఖ్యంగా అహ్మదాబాద్ దీనికి ప్రసిద్ధి పొందింది. అక్కడ మున్సిపాలిటీ అధ్వర్యాన గాలిపటాలు ఎగరవెయ్యటంలో పోటీలు కూడా జరుగుతాయి. ఈ పండుగనాడు ఎండు ఖర్జూరం, పేలాలు, పంచదార ఉండలూ పంచిపెడతారు. ఇక (దసరా) నవరాత్రుల్లో ప్రత్యేకత ఏమిటంటే, రాత్రిపూట, ఈ తొమ్మిది రాత్రులూ, వాడవాడనా, స్త్రీ పురుషులు కలిసి వలయాకారంగా తిరుగుతూ ''గర్బ'' నృత్యం చేస్తారు. ఈ నృత్యం సుమారుగా, మన గొబ్బి ఆటలాగా ఉంటుంది. పారంపర్యంగా వస్తున్న ఈ నృత్యాన్ని నేర్వని గుజరాతీవాళ్లే ఉండరు. వీళ్ల కళాదృష్టి నాట్యగానాల్లోనే కాకుండా, నిత్యకృత్యాల్లో ఉపయోగించే ప్రతి వస్తువులోనూ కన్పిస్తుంది. వూరీల సీటులు, పీటలు, ఉయ్యాలలు, బోసిగా ఉండకుండా జిలుగులతో చిత్రింపబడి, రంగులతో అలంకరింపబడి ఉంటాయి. అంతెందుకూ, మామూలు మట్టికుండలు కూడా, మన నాగవల్లి కుండలలాగ రంగులతో అందంగా ఉంటాయి. కళాప్రియులు, రసికులు అయిన ఆంధ్రులు యిలాటివి ఎందుకు ఉలక్ష్యపెడ్తున్నారో !

గుజరాతీ వనితల పేర్లు సర్వ సాధారణంగా దీక్ష, కీర్తి, దర్శన, భావన, మమత, తృప్తి, స్మిత—అని భావయుక్తంగా ఉంటాయి. వీరిలో ఎక్కువ మందికి పొడవైన తలకట్టుండటం చూస్తే ముచ్చట వేసింది. వీరికి ఎక్కువ యిష్టమైన రంగు ఎరుపు. గుజరాతీ చీరకట్టు ప్రత్యేక తరహాలో ఉంటుంది. చీరని వెనుకనుంచి పయ్యెదని కుడివైపు భుజాల మీదుగా తీసి తలపైనుంచి వయ్యారంగా వేసుకుంటారు. గుజరాత్‌లో ''బాంధిణీ'' ''పటోలీ'' అనే చీరలని ప్రత్యేకం తయారు చేస్తారు. ఎక్కువగా వెండి నగలని పెట్టుకుంటారు. కడియాలు, అందెలు, కర కంకణాలు, తాళం చెవులు పెట్టుకునే గుత్తులు, మొలనూలు, కంఠహారాలు, జుంకాలు, అన్నీ చిరుమువ్వలతో వుండి నడుస్తుంటే, మువ్వల రవళి శ్రవణప్రేయంగా విన్పిస్తుంటుంది. ముఖ్యంగా గుజరాతీ గొల్లభామల అరద చందాలు, వయ్యారం ప్రత్యేకంగా పేర్కొనక తప్పదు. వెండి నగల నలంకరించుకుని, అద్దాలు, పూసలతో కుట్టుపని చేసిన ఎర్రటి పరికిణీ, వీపుపై ఆచ్ఛాదనలేని రవికె వేసుకుని, తలమీదుగా నుతారంగా వేసుకున్న మేలి ముసుగు గాలితో సయ్యాట లాడుతుంటే, పాల బిందెల, చెంబుల దొంతరని తలమీదనుంచి పడిపోకుండా, వయ్యారంగా నడిచి వచ్చే గొల్ల పడుచుల శ్రీ కృష్ణుడి ప్రియురాళ్లైన గోపికలేనేమో అన్పిస్తుంది. గుజరాతీ రైతుల దుస్తులు కూడా ప్రత్యేకంగా ఉంటాయి. బిగుతుగావున్న చుడీదార్ పైజమాలాటిది వేసుకుని గౌనులా కుచ్చులు, కుచ్చులున్న చొక్కాని వేసుకుంటారు. తలపాగ విధిగా చుట్టుకుంటారు.


ఈ ప్రజలందరూ కష్టపడి పని చేస్తారు. వృద్ధులు సైతం వూరక్కే కూర్చోడక, నూలు వడికి డబ్బు సంపాదిస్తారు. బజారు పనులన్నీ స్త్రీలే చేసుకుంటారు. స్త్రీ పురుషులు కలిసి మెలిసి, హాహ్యాళికి వెళ్ళినా, బజారుకు వెళ్ళినా, మనవాళ్ళలో లాగ ఎబ్బెట్టుగా చూడరు. ఎగతాళి చెయ్యరు. అమ్మాయిలు భయపడుతూ, బితుకు బితుగ్గా తిరగనక్కర్లేదు. స్త్రీల పట్ల వీరికి చాలా గౌరవం. ఏ ప్రాంతంనుంచి వచ్చిన వాళ్ళయినా, ఏ భాష మాట్లాడే వాళ్ళైనా వెలిబెట్టినట్టు చూడకుండా, తమలో కలుపుకుంటారు. నిజంగా వీరు అభినందనీయులు.



''ఇన్నాళ్లకి నువ్వు జీవితంలో స్థిరపడ్డావ్ !''

సీరియల్

కరుణ



కొండమూడి శ్రీరామచంద్రమూర్తి

జరిగిన కథ

జమదగ్ని భార్య శారదాంబ తన కుమారుడు ప్రసన్నతోబాటు విశ్వనాధంగారమ్మాయి కరుణను కూడా పెంచి పెద్ద చేస్తుంది. పెద్దకుమారుడైన మన్మధను జమదగ్ని [illegible] పెంచుకుంటాడు. కరుణను మన్మధ [illegible] చేసుకోమని జమదగ్ని కోరినా [illegible] స్నేహితుడు [illegible] ప్రసన్నకే ఇచ్చి చేయడానికి మన్మధ ఇష్టపడతాడు. [illegible] స్నేహితుని [illegible] కళ్యాణానిచ్చి వివాహం జరిపి [illegible] జమదగ్ని. ప్రసన్న కరుణకు వివాహం జరుగుతుంది. మన్మధ కూడా [illegible] చదువు చదవటానికి నిశ్చయించుక [illegible] మన్మధను చదివించాలని [illegible] ప్రసన్న [illegible] చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. కరుణ, మన్మధ, [illegible] ఎం. ఏ. లో చేరటానికి [illegible] వెళ్తారు.

17

"యాడకు తీసుకుపొమ్మంటరు బాబు?"

రిక్షాలో ఎక్కి కూచున్న తర్వాత మన్మధ పూళ్ళో విడుదల్చొన్న మొట్టమొదటి ప్రశ్న అది.

'ఎక్కడికి ?' అన్న ప్రశ్నకు సమాధానం చెప్పుకోవడంలోనే తన భవిష్యత్తంతా ఆధారపడి ఉంది. 'ఎక్కడికి ?' అన్నది తెలుసుకోవడంలోనే ఈ జీవికి కైవల్య సిద్ధి అవుతుంది. కానీ దానికి సమాధానం దొరకకనే ఆనాటి మునుల దగ్గర్నుంచీ ఈనాటి తత్వవేత్తల వరకూ మల్ల గుల్లాలు పడుతోంది!

అతని వేదాంతానికి అతనికే నవ్వు వచ్చింది. తను అడిగిన 'ప్రశ్నకు సమాధానం' చెప్పకుండా . అతను నవ్వడం, ఆ రిక్షా అతనికి చికాకును కల్గించింది. "యాడకు తీసుకుపొమ్మంటారు బాబూ?— బేగి సెప్పండి, నాకు టైమయిపోనాది."

"నీ ఇష్టమొచ్చిన హొటలుకు, సరిగా తిండిపెట్టే హొటలుకు, తీసుకువెళ్ళు."

పైకి డాబుగా కనబడుతున్న ఓ భవనం ముందు మన్మధను దింపేసి, తన డబ్బులు జేబులో వేసుకుని, 'ఒకరి సుఖదుఃఖములతో, తనకేమి పని' యన్నట్లుగా, ఆ రిక్షా అతను చక్కా వెళ్ళిపోయాడు. మన్మధ లోపలకు వెళ్ళి, ఓ సింగిల్ రూం అద్దెకు తీసుకుని, అందులో తమ సామాన్లు పెట్టించాడు. హొటలు చూస్తే పైకి డాబుగా కనిపిస్తోంది. కాని, గదులు మాత్రం నానా గలీజుగానూ ఉన్నాయి. గోడలకు ఏవో పాత సినిమా కాలెండర్లు, సొరుగుల్లేని డ్రాయరు, కుర్చీ, దాని పుణ్యమా అని, ఇంకా కూచోడానికి కాస్త అనువుగానే ఉన్నది. టేబిలు మీద ఉన్న నిలువుటద్దంలో ఒక ముఖమే అనేక రకాలుగా మసక మసకగా కన్పిస్తున్నది. గది మూలన కూజా ఉన్నది కాని, నీళ్ళు లేవు. మంచంమీద పేరుకు పరుపంటూ ఒకటి ఉన్నది కాని, అంతకన్నా క్రింద చాప వేసుకుని పడుకుంటే సుఖంగా నిద్రపట్టేలా ఉన్నది. డబ్బులు తీసుకుంటూ కూడా, కనీస సౌకర్యాలు చేయని ఆ హొటలు యజమానిని చూస్తే మన్మధకు విపరీతమైన కోపం వచ్చింది. కానీ లాభం ఏముంది గనుక?' 'బోయ్' ని పిలిచి, నీళ్ళు తెప్పించుకుని ముఖం కడుక్కొని, వాడే తీసుకువచ్చిన వేడినీళ్లను కాఫీ అనుకొని కళ్ళు మూసుకు తాగేశాడు. ఏవో ఒకటి. వేడినీళ్లు కడుపుకు పడడంతో తల పనిచేయడం ప్రారంభించింది. తనేం చెయ్యాలి? ఎవర్ని కలుసుకోవాలి ? యూనివర్సిటీలో సీటు ఎట్లా సంపాయించాలి ? అన్న ప్రశ్నలు ఎదురయ్యాయి. ఆ ప్రశ్నలకు, సమాధానాలు వాసనవేస్తున్న ఆ గదిలో దొరకవనుకొని, తొందర తొందరగా కాలకృత్యాలు ముగించుకొని, రోడ్డు మీదకు వచ్చిపడి, సముద్రంమీద నుండి వచ్చే విశాఖపట్నపు ఆరోగ్యవంతమైన శుభ్ర వాయువును పీల్చుకున్నాడు. అతనికి ప్రాణాలు కాస్త కుదుటపడినట్లయింది. వెనక్కు తిరిగి తను దిగిన హొటలు పేరు చూచాడు.

'వసంత విహార్', 'పేరు బాగానే ఉంది.' అతని పెదిమలమీద అవహేళనాపూర్వకమైన నవ్వు.

'పేరు గొప్ప, వూరు దిబ్బ' పద్ధతిగా కన్పిస్తున్నది సర్వమూనూ!

పది బారలు నడిచి, క్రొత్తగా తెరచినట్లున్న ఓ హొటల్లోకి అడుగు లేశాడు. రికార్డు సంగీతం పెద్దగా విన్పిస్తోంది. చీమల మందల్లా వచ్చే పోయే జనం. ఆ మహా జనంలో తనొకడు!

లోపలకు వెళ్ళి కుర్చీ ఒకటి వెతుక్కొని కూచుని తనకు కావలసిన టిఫినేమిటో సర్వరుకు చెప్పి అవి తెప్పించుకునేసరికి, అతనికి కృత్యాద్యవస్థ అయినట్లయింది. వేడి ఇడ్లీ తెప్పించుకుని, అందులో కారప్పొడి వేయించుకుని, 'నెయ్యి

వెయ్యి' అని సర్వరుతో పెద్దగా అన్నాడు. ఆ సర్వరు అది వినిపించుకోలేదు. ఇడ్లీ చల్లారిపోతోంది. మన్మథకు మరోసారి అరవడానికి బుద్ధిపుట్టలేదు. అరవకుండా ఉండటానికీ ఇష్టంలేదు. దిక్కులు చూస్తూ కూచున్నాడు. అతని అవస్థ చూచిన ప్రక్కన కూచున్న వో కుర్రాడు నవ్వుతూ, "ఈ పద్ధతులు వీళ్లకు తెలియవండీ?" అంటూ గ్లాసు తీసుకుని టేబులుమీద తాళయుక్తంగా వాయించడం మొదలెట్టాడు. అంతటి ఉత్తమమైన సంగీతం విన్పించినప్పుడు కాని, అక్కడకు సర్వరు పరుగెత్తుకు రాలేదు, "ఏం కావాలి ?" అని అడగలేదు.

"వెయ్యి వెయ్యి" అన్నాడు మన్మథ.

"మీరు ఇక్కడకు క్రొత్తవారుగా కనబడుతున్నారు. డాల్డా వెయ్యి" అని ఆ కుర్రవాడు మన్మథవేపు తిరిగి,

"విశాఖపట్నంలో నెయ్యంటే తెలీదు. దానిపేరు డాల్డా" అన్నాడు.

కాఫీ తాగి బయటకు వచ్చేలోపునే ఆ కుర్రవాడు మన్మథ మంచి స్నేహితుడయ్యారు. కొన్ని సంవత్సరాల నుంచి పరిచయం ఉన్నట్లుగా మాట్లాడుకోవడం మొదలెట్టారు. "యూనివర్సిటీలో చేరడానికి వచ్చారా? వెరీ గుడ్!—ఏ గ్రూపులో చేరడానికి వచ్చారు?—తెలీదా?—వెరీ వెరీ గుడ్ ! అట్లా తెలీకుండా ఉండడంలోనే ఎన్నో లాభాలు ఉన్నాయి. యూనివర్సిటీవారు దేన్లోకి ఆహ్వానిస్తే దాన్లోకి, నవ్వుతూ సగౌరవంగా ప్రవేశించవచ్చు. అలా కాకపోతే ఏం జరుగుతుంది?— నువ్వేదో ఇంగ్లీషు ఎం. ఏ. లో సీటు అడుగుతావు. వాళ్లియ్యమంటారు. తెలుగులో చేరతానంటావు. 'నీ కిష్టమైతే 'లా' లో చేరు. లేకపోతే తూర్పుకు తిరిగి దణ్ణంపెట్టు' అంటారు. దాంతో 'దేవుడా! ఇంత చేశావా?' అంటూ 'లా' లో చేరి, ఆ తర్వాత నల్లకోటు తొడుక్కుని, ఆ కోటు గౌరవం కాపాడ్డానికైనా నిజంలా కన్పించే అబద్ధాలాడుతూ"—ఆ కుర్రవాడు ఇంకా ఇంకా చెప్పుకు పోయేవాడే, మన్మథ ఆపకపోతే.

మన్మథ వక్కపలుకు పొట్లాం కొని అతనికి కొన్ని పెట్టి తను మిగిలింది వేసుకొంటూ, "మిమ్మల్ని ఆపింది ఎందుకూ లేదు. నాకో సందేహం వచ్చింది. తీర్చుకుందామని" అన్నాడు.

"నిరభ్యంతరంగా అడగొచ్చు. మా ప్రొఫె



గారికి తెలుగు గూడా సందేహాలున్నా యాళ్లంటేనే ఇష్టం." ఆ క్షురవాడు ఒక్క సారి కాలరు సర్దుకున్నాడు.

"ఏంలేదు. ఏ అంతర్ కళాశాలల వక్తృత్వపు పోటీల కోసమనో మీరు తెలుగులో అనర్గళంగా—అర్థం కోసం అనవసరంగా ఆపి పోవాలు పడకుండా— కృషి చేస్తున్నారని నా అనుమానం. రెండు ..."

ఆ క్షురవాడు నవ్వుతూ ఒడిగాడు. "వ్వా! రెండోది. "

"మీరు 'లా' చదువుతున్నారు. అవునా?"

"మీకెట్లా తెలిసింది ?"

"వెనకటికో తిమ్మన్న కూడా ఇట్లాగే అడిగాడట!"

"అవును. మీరు మొదట అన్నది పచ్చి అబద్ధం. రెండోదిగా గ్రహించింది నూటికి నూరుపాళ్లు నిజం. నేను 'లా' చదువు తున్నాను. నా మిత్రులకు నా పేరు 'స్వామి'. మా అమ్మగారు నాన్నగారు అప్పలస్వామి. ఏగా బ్యాంకుకు నా పేరు సింహాద్రి అప్పలస్వామి"

ఆదర్శా! "సింహాద్రి అప్పలస్వామిగారూ!"—అన్నారు రెండు చేతులూ జోడించ నమస్కారం చేశాడు.

"తమరు తను సనాదిలోంచి బయట పడి, ఈ మన్మధుణ్ణి కాస్త కటాక్షించాలి. కొందరు ప్రొఫెసర్ల అడ్రసులు చెప్పాలి."

మన్మధకు తన నవాలాన కావలసిన పనికి, అప్పలస్వామికి ఎంతో సంతోషం కల్గింది. మొహంలోకి గంభీరత తెచ్చుకొంటూ, "ప్రొఫెసరు అడ్రస్ కావాలి ? అడుగు." అన్నాడు.

"ఎవరితోనో ఎందుకు? అడుగు ముందుకు వేయడం ఆంధ్ర శాఖాధిపతితోనే ప్రారంభిస్తాను. ఆయన పేరేమిటి ? ఆయనను ప్రసన్నుణ్ణి చేసుకోవటానికి మన మేం చేయాలి ? ఎట్లా అప్రోచ్ అవుతే ఆయన సీటు ఇస్తాడు"

ఆ క్షురవాడు కాస్సేపు ఆలోచించాడు "వినుండోయ్ ! నాకో కథ జ్ఞాపకం వచ్చింది. వెంటనే మీలాగే ఒకాయన వాడు! ఏదో దూరదేశం నుంచి వచ్చాట్ట, మా ప్రొఫెసరుగార్ని చూట్టానికి. అతగాడు వెళ్లేసరికి ప్రొఫెసరుగారు దంతధావనం చేసుకుంటున్నారట. ఆయన పళ్ళు తోము కోవడం పూర్తయ్యేవరకూ ఈయన చేతులు పట్టుకుని ఆయనకు ఎదురుగ్గా అట్లా చేతులు కట్టుకుని నిలబడే ఉన్నాట్ట. ఆ తర్వాత అడిగాట్ట తెలుగు ప్రొఫెసరు గారు, తనకు ఎదురుగ్గా నిలబడ్డ పెద్ద మనిషిని.

"ఏమయ్యా ! ఎవరు నీవు? ఏమి పని మీద వచ్చితివి..."


"చి. చి...చిత్తం.... త....త ...తమర్ని చూ ...చూద్దామని.... వ....వ.. వచ్చా నండీ !"

"అట్లాగా !" ఆ ప్రొఫెసరుగారు అతన్ని కూర్చోమనలేదు. నించోమనలేదు. అక్కడే వరండాలో కూచుని ఆయన కాఫీ తాగాడు. పేపరు చదువుకున్నాడు. అక్కడ కూచునే గడ్డం గీసుకున్నాడు. ఇంత సేపూ ఆగంతకుడు అక్కడే నిలబడి ఉన్నాడు తన పనులన్నీ పూర్తిచేసుకుని, ఇంట్లోకి వెళ్ళిపోతూ, "అబ్బాయ్ ! మీరెవ్వరో నువ్వు!—ఇదిగో, ఎటర్న్ చేసిన పన్ని నేనూ చేస్తుంటాను. తెలిసిందా ? అంచాత, ఇహ వెళ్లిరా." అని లోపలకు వెళ్లిపోయాడు. ఆ క్షురనాడికి ఆన్న వోపిక మీకున్నదా ? ఉంటే నిరా టాయనను నిరభ్యంతరంగా చూడవచ్చు."

"మిగిలిన ప్రొఫెసర్లను గురించి కూడా చెప్పండి !"

మన్మధ, సింహాద్రి అప్పలస్వామి, విశాఖ పట్నంవారు రోడ్లమీద మెల్లిగా నడు స్తున్నారు. సూర్యుణ్ణి అందంగా ప్రసవి స్తున్నది సముద్రం. నగరం మెల్లమెల్లగా మెళకువ తెచ్చుకుంటున్నది

"ఏం చెప్పమంటారు ? కెమిస్ట్రీ ప్రతి నిన్న రోజుల్లో గామోను, ఒకసారి ఏదో సభలో మాట్లాడుతూ స్వరాజ్య స్వరి కార్థం మనమంతా ఒక్క నిముషం మౌన నంగా నిలబడుదాం అన్నంత సంస్కార పరుడాయన, ఫిజిక్స్ ప్రొఫెసరుగారు, 'లెటర్స్ టు ది ఎడిటర్' రాస్తుంటాడు. దాంతో ఆయనోక పెద్ద రచయిత క్రింద,



ఆయన భావాలు బెర్ట్రాండ్ రస్సెల్ భావాలన్నా విలువైనవాటి క్రింద చలామణీ! ఆయనే సారస్వత సంఘానికి అధ్యక్షులనారు. ఉగాదినాడు కామోసు, సభికులను ఆహ్వానిస్తూ, 'ఈ శుభవేళ మీ కందరికీ శుభా శుభములు ఆ సుబ్రహ్మణ్యస్వామి కల్గజేయుగాక అని ప్రార్థిస్తున్నాను' అన్నాడు. విద్యార్థుల ఈలలు, చప్పట్లు."

మన్మథ తన మిత్రుని ధోరణికి ఆపి, "నాకు వాళ్ళ గుణగణాలు కాదు కావలసింది, అడ్రస్‌లు."

సింహాద్రి అప్పలస్వామి సిగ్గుపడ్డాడు. "మా అమ్మ చిన్నప్పుడూ నాచేత పెద్దబాలశిక్ష బట్టీ పట్టించిందిటండీ! ఆ కారణంగా ఏ విషయంమీద నైనా కూలంకషంగా మాట్లాడడం అలవాటయిపోయింది. సరే. రాసుకోండి." అంటూ ఒక్కొక్క ప్రొఫెసరు అడ్రసే వివరంగా చెప్పసాగాడు.

అడ్రస్‌లు 'నోట్' చేసుకుంటూ, మధ్య మధ్యలో మాట్లాడుకుంటూ వాళ్ళు కింగ్ జార్జి హాస్పిటల్ సెంటరుకు వచ్చారు. 'డౌన్'లో సముద్రపు ఒడ్డువరకూ బొమ్మరిళ్ళా వరుసగా కట్టిన ఇళ్ళు అందముగా కనబడుతున్నాయి.

"ఇది మహారాణిపేట! ఎదురుగా కన్పించే వీధిలో, ఎడమచేతి ప్రక్క మూడో ఇల్లే. పెద్ద ప్రహరీ ఉన్నది. ఎర్ర గన్నేరు చెట్టు ఎత్తుగా పెరిగి ఆకాశంలో పూచినట్లున్నది, ఆ ఇల్లు!"

మన్మథ అతనితో గాఢంగా కరచాలనం చేస్తూ "కావలసిన సమాచారమంతా ఇచ్చారు. ఎంతో కృతజ్ఞుణ్ణి." అన్నాడు.

సింహాద్రి అప్పలస్వామి కూడా ప్రేమతో "విష్ యూ ది బెస్ట్ ఆఫ్ లక్. యూనివర్సిటీకి వచ్చినపుడు 'లా' కాలేజీకి తప్పకుండా రండి. ఇక్కడకు వస్తే నేనే మీకు కాంటీన్‌లోనో, కాలేజీ ముందున్న చెట్టు క్రిందో, 'రిక్రియేషన్ రూం' లోనో కనిపిస్తాను. సరేనా? బై బై." అన్నాడు.

అతను వెళ్ళిపోయాడు, ఉప్పెన తగ్గినట్లయింది మన్మథకి. అతను ప్రక్కను ఉన్నంతవరకూ మన్మథ మరో విషయం గూర్చి ఆలోచించుకోలేకపోయాడు. అతనికి ఇంటి సంగతులు జ్ఞాపకం రాలేదు. అతని మనస్సు లోకాలోకనం చేసింది. అప్పలస్వామి చెప్పిన దానినిబట్టి, మన్మథలో పెల్లుబుకుతున్న ఉత్సాహం కూడా తగ్గిపోయింది. అతను అంతవరకూ యూనివర్సిటీలు మహర్షులవంటి ప్రొఫెసర్లకూ, పుస్తకాల పురుగులైన విద్యార్థులకూ ఆలవాలమైన కళాలయాలనుకున్నాడు. సింహాద్రి అప్పలస్వామి చెప్పినదానిని బట్టి చూస్తే, ప్రొఫెసర్లు కూడా అత్యంత సాధారణమైన మానవుల క్రింద, వారి వారి రాగద్వేషాలకు లోబడిపోయి ప్రవర్తిస్తారని తెలుస్తోంది. ఇక్కడి విద్యార్థులు కూడా, అనుబంధ కళాశాలల్లోని విద్యార్థుల కంటే భిన్నంగా ఉండరని తెలుస్తోంది. నిరుత్సాహపడ్డాడు మన్మథ.

అతను తెనుగు ప్రొఫెసరుగారింటిదగ్గరకు వచ్చి, ఆలోచిస్తూ, క్షణంసేపు గుమ్మం ముందు నిలబడ్డాడు. ఆయన ఏమేమి ప్రశ్నలు వేస్తాడో, తనను ఎట్లా 'రిసీవ్' చేసుకుంటాడో నన్న బెరుకు లోలోపల. ధైర్యంచేసి లోపలకు అడుగు పెట్టాడు. ఎర్రగన్నేరు ఆప్యాయతలో ఆహ్వానిస్తోంది. పూలకుండీల్లో పూలు పూయని ఆకుల మొక్కలు అందంగా తల ఊపుతున్నాయి, 'నీవు వచ్చిన పని మాకు తెలుసులే' అన్నట్లు. లోపలి రేడియోలోంచి కర్నాటక సంగీతం వినిపిస్తోంది.

"మాష్టారూ!"

"ఎవరూ?" లోపలినుంచి ఓ బట్టతల ముసలాయన వాకిట్లోకి వచ్చాడు. కాఫీ తాగుతున్నవాడిలా ఉన్నాడు, ఆ కాఫీగ్లాసు చేతులో పెట్టుకుని అలాగే వచ్చాడు. మనిషి సన్నగా, ఎర్రగా, పొడుగ్గా ఉన్నాడు. కోల మొహం. కళ్ళల్లో తీక్షణత కొట్టవచ్చినట్లు కన్పిస్తోంది.

"ఎవరండీ మీరు?— ఏం పనిమీద వచ్చారు?"

"తమతో మాట్లాడదామని...." మన్మథ మాటపూర్తిచేయకుండా మధ్యలో ఆగిపోయాడు. వరండాలో ఉన్న గది తలుపులు లోపల్నుంచి వచ్చి తీస్తూ, "ఈ గదిలో వచ్చి కూచోండి. ఇప్పుడే వస్తాను." అంటూ ఆయన మళ్ళీ లోపలకు వెళ్ళిపోయాడు.

అట్లా వెళ్ళిన మనిషి మరో గంటసేపటికి గాని రాలేదు. గదిలోకి వస్తూనే, "సంధ్యావందనం చేసుకుని వచ్చేసరికి, ఆలస్యమైపోయింది. ఎవరి ధర్మాలు వాళ్ళు పాటించాలి చూడండి. మన ఉపనిషత్ వ్యాఖ్యాతలంచెప్పారు. సంధ్యావందనం చేస్తే పుణ్యం లేదుట. కాని చేయకపోతే పాపం, తలకు చుట్టుకుంటుందిట. పుణ్యం లేకపోతే లేకపోయె, పాప మెందుకూ. మెడకు వేసుకోవడం?"

మన్మథకు ప్రొఫెసరుగారు చెప్పిన వాక్యాలు విశ్వసనీయములుగా అన్పించలేదు. తను ఆయనను కాఫీ గ్లాసుతో చూశాడు. అంటే అంతకుముందే ఆయన సంధ్యావందనం అయిపోయి ఉండాలి. కాదుగా? — కాఫీ తాగి సంధ్యావందనం చేసుకునేవాడి ఉపన్యాసానికి అంత పెద్దగా విలువ ఇయ్యనక్కరలేదు.

ఆయన ఇహ వార్తలు చూడడంలో మునిగిపోయాడు. పేపర్లో కనిపించిన వార్తల్లో కొన్నింటిని తీసుకుని తన దృక్కోణం ప్రకారం విమర్శించాడు. పేపర్ల వాళ్ళ తెలుగును ఎత్తుకు తిట్టాడు. ఈ పేపర్లవాళ్ళ మూలంగానే తెలుగు దేశంలో తెలుగుభాష ఖూనీ చేయబడుతోందని వాపోయాడు.

చిన్నయసూరి వ్యాకరణాన్ని, అతని కృషినీ తెగ పొగిడాడు. కాల్డ్వెల్‌ని, కోరాడ రామకృష్ణయ్యనూ ఒకే గాటికి బంధించి, వాళ్ళ సిద్ధాంతాలు తప్పన్నాడు. ఆధునిక కవుల్లో ఒక్కడు కూడా ప్రాచీన కవుల్లో, కనీసం మూడో తరగతి కవుల్లో నైనా పోల్చడానికి అర్హుడు కాడన్నాడు. అంతా మాట్లాడడం తర్వాత, "ఎందుకు వచ్చినట్టు?" అని అడిగాడు.

"నాకు తెలుగు చదవాలని అభిలాషగా ఉంది. మీ అనుమతి కోసం వచ్చాను."

"మంచిపని చేశావ్?— నీ అభిరుచులేమిటో చెప్పు. సాహిత్యంలో ఏ విభాగమంటే నీకు ఎక్కువ ఇష్టం?— కథా, నాటకమా, కవిత్వమా, నవలా? ఏవంటే నీకు ఎక్కువ ఇష్టం?"

మన్మథ చిక్కుల్లో పడ్డాడు. ఏవి

చెప్పితే ఏమి తంటా వస్తుందో తెలియక తబ్బిబ్బు పడ్డాడు.

"అన్నీ యిష్టమే గానండీ—" అని కాసేపు ఆగి, "వచన మంటే మరి కాస్త ఎక్కువ యిష్టమండీ ?"

"బ్రతికిఉన్న నలుగురు తెలుగు విమర్శకుల్ని చెప్పు ?"

"విశ్వనాథ...."

"చాలు. చాలు. ఇహ నక్కరలేదు. నీకేమన్నా కవిత్వం రాద్దామని అనిపిస్తుంటుందా అప్పుడప్పుడూ ?"

"అవునండీ! అనుభవం తీవ్రతరమైనప్పుడు అలాగే అనిపిస్తుంటుంది."

ఆయన కుర్చీలో లేచి నిలబడ్డాడు. "అయితే నువ్వీ చదువుకు పనికిరావు. ఇక్కడ మాకు కవిత్వం చెప్పేవాళ్ళు, కథలు చదివేవాళ్ళూ అక్కరలేదు. విమర్శకులు కావాలి. ఇప్పుడొస్తున్న ఈ చౌకబారు సాహిత్యాన్ని ఖండఖండాలు చేసే మహా విమర్శకులు కావాలి. అదే నా ఆశయం అంచేత ఇహ నువ్వు వెళ్ళిరా, నువ్విహ నాకు

కరుణ

పనికిరావు. తెలుగు ఎం. ఏ. లో నీకు సీటు ఇవ్వను."

'ఇవ్వను' అని ఖండితంగా చెప్పిన వాడితో ప్రాధేయపడడ మంత తెలివితక్కువతనం అదే తప్ప మరొకటి ఉండదని మన్మథకు లోగడ అనుభవపూర్వకంగా తెలిసిన విషయం. అంచేత ఆ తెలుగు ప్రొఫెసరుగారికి ఒక్క నమస్కారం పెట్టి, బయటికి వచ్చేశాడు.

ఇహ తను హిస్టరీ ప్రొఫెసరుగారింటికి వెళ్ళాలి. ఏదో ఒక సబ్జక్టు. ఒకటి ఒరిగించిందీ, మరొకటి వొరిగించనిదీ లేదు. చదువుకో దల్చుకున్నవాడికి అన్నీ ఒకటే. అన్ని శాస్త్రాల విషయ పరిజ్ఞానానికి ఒకటే లక్ష్యబిందువు. అదే సత్యమన్న పదార్థాన్ని దర్శించడం. హిస్టరీ కోసం ప్రయత్నిద్దామని, అడ్రస్ వెతుక్కుంటూ హిస్టరీ ప్రొఫెసరుగారింటికి వెళ్ళాడు. అతని దురదృష్టానికి చిహ్నంగా ఆయన అప్పుడు ఇంట్లో లేడు. వీధిలో ఒకటి రెండు గంటలకు పైగా నిరీక్షించవలసి వచ్చింది. చివరకు ఒక నల్లకారు ఆ ఇంట్లోకి వెళ్ళింతర్వాత, ఆ కార్లోంచి స్థూలకాయుడైన నడి వయస్సు వ్యక్తి ఒకాయన దిగిం తర్వాత కాని, మన్మథకు లోపలకు అడుగు పెట్టటానికి వీలు కలగకపోయింది.

"ఏం కావాలి ?" అంటూ ఇంగ్లీషులో అడిగా డాయన, 'పైప్' కాల్చుకుంటూ.

మన్మథ నమస్కారం పెట్టి, దగ్గరకు వెళ్ళి నిల్చుని, తను బియ్యే పాసయ్యాననీ, హిస్టరీ ఎం. ఏ లో చేరాలనుకుంటున్నాననీ, సీటు యిప్పించమనీ అర్థించాడు.

ఆయన మళ్ళీ ఇంగ్లీషులోనే సమాధానం చెప్పాడు. "మెరిట్ ప్రకారం ఇస్తాం. అప్లయి చేశావా ?"


"లేదండీ !"

"ఐయామ్ సారీ. అయితే నేనేం చేయలేను. అప్లికేషన్లు సకాలంలో పంపించాలి. మార్కులు చాలా బాగా రావాలి. ఆఫీసు వాళ్ళు లిస్ట్ పంపిస్తే, అందులోంచి మేం అభ్యర్థుల్ని ఎన్నిక చేస్తాం. అసలు ఆ లిస్టులోనే నీపేరు ఉండకపోతే, ఇహ మేం చెయ్యగల్గిం దేముంది ?"

మన్మథకు ఆయన చెప్పింది సబబే ననిపించింది. నమస్కారం పెట్టి వెనక్కు తిరిగి వెళ్ళిపో బోయాడు. మళ్ళీ ప్రొఫెసరుగారే వెనక్కు పిల్చి. "నువ్వు సెప్టెంబర్ కాండిడేటువా ?" అని అడిగాడు.

"సెప్టెంబరు కాండిడేట్నే గానండి, మార్చిలో ప్యాసయ్యాను."

"నో యూజ్." ఆయన పైపు కాల్చుకుంటూ ఇంట్లోకి వెళ్ళిపోయాడు. మన్మథ రోడ్డు మీదకు వచ్చాడు. అతనిలో నిరాశ మెల్లమెల్లగా రాజుకుంటోంది. సీటు వచ్చిన ప్రసన్నను తోసిరాజని తను ఇక్కడకు పరుగెత్తుకు వచ్చాడు. పరాభవం ఎదురుగా నిల్చున్నది. అతనిలోని నిరాశ మరొ యిద్దరు ముగ్గురు ప్రొఫెసర్లను కలుసుకోగానే, మంటలా జ్వలించడం మొదలెట్టింది. ఎవరు కూడా అతనికి ఆశ ఇవ్వలేదు. కొందరు అతని మార్కులు చూసి, "అత్తెసరు మార్కులతో ప్యాసైన నీకా యూనివర్సిటీ ఎడ్యుకేషన్ ఎందుకూ ?— ఏదో ఉద్యోగం చూసుకోక ?" అని సలహా చెప్పారు. మరికొందరికి అపాటి వోపిక



కూడా లేకపోయింది. అతను తన గోడు ప్రారంభించచానే, "లిస్టు కడతారు. ఆ లిస్టులో మీపేరు ఉంటే, అప్పుడు మాకు కనిపించండి." అని పంపించేశారు. అతనికి ఎదురు దెబ్బలు గట్టిగా తగలడం మొదలు పెట్టాయి. అతని మనస్సంతా ముక్కలు ముక్కలు కింద పగిలిపోయింది. తన తెలివితక్కువతనంమీద, చేతకానితనంమీద అతనిలో కోపమూ, అసహ్యమూ కలిగాయి.


ఆ రోజంతా అతను హోటలు గదికి వెళ్ళలేదు. ఆకలి వేసినప్పుడు కాస్త కాఫీ తాగి వూరుకున్నాడు. సాయంకాలం బీచికి వెళ్ళి, ఆ ఇసుకలో పడుకుని ప్రతుళ్ళిపడే కెరటాలను చూస్తూ వేదాంతాన్ని గుర్తు చేసుకున్నాడు.సీటు రాకపోతే వెనక్కి తిరిగి వెళ్ళడమా? లేదా? అన్నది అతనిలో వర్తుల మవుతున్నది. ఆంధ్ర విశ్వవిద్యాలయం కాకపోతే, ఉత్తర దేశంలో మరో విశ్వవిద్యాలయం ! భారతదేశంలో డిగ్రీ పుచ్చుకోవడమేమంత కష్టం ? అతనికి శారదాంబ జ్ఞాపకం వచ్చింది. "పిచ్చిది ! తనమీద ఎంత ప్రేమ లేకపోతే, రైలు కదులుతూ కదులుతూ ఉండగా ఆ వేగోడీల పొట్లాం అట్లా అందిస్తుంది ? జమదగ్ని జ్ఞాపకం వచ్చాడు. 'ఆయన బాధలు ఆయనవి. ఖర్చుపెట్టిన ప్రతి నయాపైసకూ ప్రతిఫలం ముట్టాలి !' చలపతిని గూర్చిన ఇది మిద్దమన్న నిర్ణయానికి దేనికీ రాలేకపోయాడు మన్మథ. చలపతిని తల్చుకుంటున్నకొద్దీ ఆయన తనమీద చూపిస్తున్న అవ్యాజమైన అనురాగం మాత్రమే తలపుకు వస్తున్నది. తను అందుకు అర్హుణ్ని అనిపించుకోగలడా ?

ఆలోచనలతో ప్రొద్దు పోయింది గూడా గమనించలేదు మన్మథ. ఆకాశం నిద్ర మత్తుతో ఆవలిస్తోంది. చంద్రుడు తన పాత శృంగార చేష్టలు మానలేక, తార కోసం వెతుక్కుంటున్నాడు. మన్మథ లేచి, ఒళ్ళు విరుచుకుని, గదికి బయల్దేరాడు. ఆ హోటలుకు వెళ్ళాలంటే భయంగా ఉంది. ఆ వాసన, ఆ వాతావరణం, మనుష్యుల ఆ చూపులు, వాటికి దూరంగా ఈ ఇసుక తివాచీపైన, సముద్రుని సంగీతం మధ్య, పడుకుని రాత్రి వేగించేస్తే బావుండు ననిపించింది. కానీ అది వర్షా కాలం. వర్షం రాకడ చెప్పడం ఎవరితరం ?

హోటలుగదికి వచ్చి, బట్టలు మార్చుకుని, కుర్చీలో కూచుని, 'యామా ది హెల్ హోల్' అనే వో నవల తీశాడు చదవడానికి. రష్యాలో విప్లవం రాకపూర్వం, వేశ్యల పరిస్థితి, వాళ్ళను మగవాళ్ళు దోచుకున్న తీరు, పడుపు గృహాలు నడపబడ్డ విధం, నగ్నంగా, హృదయవిదారకంగా కుప్రిన్ ఆ నవలలో చిత్రించాడు. బీదరికం, చదువు లేకపోవడం, అమాయకత్వం ఎట్లా స్త్రీలను, పతితలను చేశాయో చదువుతూ మన్మథ, రాత్రి ఎంత గడిచిపోయిందీ గమనించలేదు. మనిషి ఒంటరిగా ఉన్నప్పుడు పుస్తకం ఎంత మంచి, నమ్మదగ్గ మిత్రుడో అతనికి అప్పుడు అనుభవంలోకి వచ్చింది.

"టిక్ .... టిక్ ... టిక్ ..." గోడ గడియారం చప్పుడా అది ? మన్మథ తన పుస్తక పఠనంలో ఆ శబ్దాన్ని గ్రహించలేదు. మరలా టిక్.... టిక్ .... టిక్ .... ఆ వెనగ్గా గాజుల చప్పుడు .. తలుపులు కిర్రుమంటూ పక్కకు తొలగి మూసుకుపోవడం .... మన్మథ నవలా ప్రపంచంలోంచి బయట పడేసరికి కళ్ళ యెదుట వో నవయౌవ్వన యుక్త వయస్కురాలు, రెండు దశాబ్దాల జీవితం కూడా నిరగనిది, తలలో పేరు తెలీని పూల అలంకరణంతో, పెదవులకు లిప్‌స్టిక్ వేసుకుని, సన్నని గ్లాస్కో రవిక లోంచి (బ్రాసియర్) కనిపిస్తుండగా, వో సిల్కుచీర కట్టుకొని, జారిపోతున్న అందానికి చిహ్నంగా, ఎనాటింటోవి పతనానికి రూపంగా, తలుపు దగ్గర నిలబడి ఉంది.


(సశేషం)



"ఓసారి మా అట్నుకాడ ఇవ్వండి!..."
"ఆయన పొరపాటు చేసుంటారు...పోన్లెండి...ఈసారికి క్షమించండి"

మంచుతెర

పి.ఎస్. నారాయణ



రాజశేఖరం రైలు స్పీడందుకున్న తరువాత తలుపు దగ్గర నుండి వెనక్కు వచ్చి, సూట్కేసు పక్కగా కూర్చున్నాడు. ఆ మొదటి తరగతి రైలు పెట్టెలో ఒంటరి ప్రయాణం బిక్కుబిక్కు మంటుంది.

నైట్‌గవున్లలో ముడుచుకు కూర్చున్నా చలి నేనున్నానంటూ శరీరాన్ని తట్టి చెబుతుంది. అప్పటికే సిగిరెట్టును లైటర్‌తో వెలిగించి, గట్టిగా దమ్ములాగాడు.

రాజేశ్వరి గుర్తుకు వచ్చింది— ఏం చేస్తున్నదో?

తను ఎక్కడ 'వాళ్ల' మాయమాటల్లో పడిపోతానో అని గాభరాతో నిద్రపోకుండా ఆలోచిస్తుంటుంది!

'వాళ్ల'—అనుకుండే టప్పటికల్లా చచ్చిపోయిన తండ్రి గుర్తుకు వచ్చాడు. సాయంత్రం ఐదు గంటలప్పుడు 'వాళ్ల' దగ్గర నుండి వచ్చిన టెలిగ్రాం గుర్తుకు వచ్చింది.

"నాన్నగారు పోయారు...వెంటనే బయల్దేరు!"

--రాబర్టు"

రాబర్ట్!--తను అతడిని అన్నయ్య అనుకుంటాడు!

తనకు మాత్రం అప్పుడప్పుడూ అలా అనిపించదా?..ఏమో?.. ఆహా..అలా అనుకోవాలంటే వెగటేస్తోంది—రాబర్ట్ తనకు తమ్ముడా?

శశికళ!—రాబర్ట్ చెల్లెలు - అయితే నాన్న మాత్రం తన తల్లి జ్ఞాపకార్థం ఆ పేరు పెట్టి పిలుచుకుంటున్నట్లుగా జీవితంలో కనబడ్డ అతి తక్కువ సార్లలో ఒకసారి చెప్పినట్లు గుర్తు!

ఆమె!—తన తండ్రికి—ఉహూం ఎందుకు ఇప్పుడవన్నీ........

పెట్టెలో నుండి దుప్పటి తీశాడు. కంపార్టుమెంటు డోర్ తలుపుల గడియవేశాడు. సూట్కేసు పక్కగా పెట్టి సీటు మీద పడుకొని దుప్పటి కప్పుకున్నాడు.

రేపొద్దున తను వెళ్తాడు వాళ్ళింటికి. తనను చూసి వాళ్ళు—ఇదివరకు ఒకటి రెండు సార్లు చూశారు గాబట్టి గుర్తు పట్టవచ్చు.

కూర్చోమంటారు.

కూర్చుంటాడు.

"ఎలా మాట్లాడించాలి?"

"ఆఁ..." ఒక్కక్షణం తటపటాయించి, "వారికి.. ఉహూఁ...నాన్నగారికి ఏం జబ్బు చేసింది?" అడుగుతాడు.

ఆ ప్రశ్నకు బహుశా, రాబర్ట్స్, శశికళ ఆమె గూడా ఏడ్వవచ్చు!

తనకు ఏడ్పు వస్తుందో, రాదో?

కానీ రాజేశ్వరి భయం వేరు—తను ఏడ్చే వాళ్ళను చూచి ఎక్కడ ఏడ్చేస్తాడోనని— ఏడుస్తాడని భయం లేకపోయినా ఆ ఏడుపులో వాళ్ళకు ఏం వాగ్దానాలు ఇచ్చేస్తాడో నని!

రెండొందల మైళ్ళ దూరాన్ని మరు నాడు ఉదయానికి గాని జేరుకోలేకపోయాడు రాజశేఖరం.

దూరం నుండే ఇంటిని గుర్తుపట్టాడు. చిన్న పెంకుటిల్లు. అక్కడక్కడా పెంకులు గూడా లేచిపోయినయి. రోడ్డు మీదకున్న గోడ ఉప్పు చౌడు రాలుస్తోంది. పక్కనున్న వేపచెట్టు మరీ పెరిగి పోయిందనిపిస్తోంది. మరీ నిశితంగా చూస్తే, ఆ యిల్లు అవసాన దశకు దగ్గర పడుతున్నదే అనిపిస్తోంది!

నాపరాతి బండ మీద కాలు పెట్టాడు. హ్యాండ్‌బ్యాగ్ ఎడం చేతిలో వున్నది—రాత్రి తెల్లవార్లూ ఫస్టుక్లాసు కంపార్టుమెంటులో నిద్రపోయినా తలంతా నాజూగా వున్నది.

"రాబర్ట్స్!" గొళ్ళాన్ని తలుపు మీద కొట్టాడు. ఎందుకో కంఠం వణికింది.

తలుపు తీసింది శశికళ!

శశికళ అతడి వంక తేరిపార జూచింది. ఒక్కక్షణం కళ్ళు ముడుచుకుంది.

పదేళ్ళ క్రితం—అంటే శశికళకు పదేళ్ళప్పుడు— చూడటంతో తనను గుర్తుపట్ట లేకపోతున్నదేమో అనుకున్నాడు.

శశికళ తన తండ్రి లాగానే వుంటుంది!

"రాబర్ట్స్ లేడా?"

క్షణం తడబడ్డాడు. "తమ్ముడు లేడా?" అంటే గుర్తుపట్టేదేమో!

శశికళ మరుక్షణంలోనే అర్థం చేసుకుంది. చటుక్కున వెనక్కు తిరిగింది. "రా! అన్నయ్యా!" అంది. వెంటనే ఏమను కున్నదో ఏమో, "రండి!" అంటూ పరుగెడు తున్నట్టుగా లోపలకు అడుగులు వేసింది.

టేకుచేయి విరిగిన కుర్చీ తీసుకువచ్చి వరండాలో వేసింది. చెంబుతో నీళ్ళు తెచ్చింది.

"కాళ్ళు కడుక్కోండి!"

"రాబర్ట్స్ లేడా?" అరిగిపోయిన గ్రామ ఫోన్ రికార్డులా వెగటుగా వున్నది తన ప్రశ్న!

"వస్తాడు!... ఇప్పుడే వస్తాడు... ఎక్కడికో వెళ్ళాడు!" ఆమె చివరి మాట నాలిక మీద వుండగానే రాబర్ట్స్ లోపలికి వచ్చాడు.

వస్తూనే సంతోషంగా, "నమస్కారం అన్నయ్యా!" అన్నాడు.

రాజశేఖరం లేచి నిలబడ్డాడు. "నమస్తే!" బెరుగ్గా అన్నాడు.

"ఇప్పుడేనా రావటం?"

"అవును!"

తరువాత నిశ్శబ్దం ఆ ప్రదేశాన్నంతా అలుముకుంది. ఆ నిశ్శబ్దం అతి భయంకరంగా వున్నట్లనిపించింది, రాజశేఖరానికి, —కొద్ది క్షణాల్లో ఏదో బద్దలవ్వబోతు న్నట్టుగా ఫీలయ్యాడు.

రాబర్ట్స్ తలవంచుకు నిలబడ్డాడు.

రాజశేఖరం తల ఎత్తి రాబర్ట్స్ మొఖం లోకి చూశాడు.

అతడి కళ్ళవెంట నీరు ధారలుగా కారుతోంది. నల్లటి అతడి మొఖం మరింతగా నల్లబడిపోతుంది—అతడు సర్వం పోగొట్టు కున్నవాడిలా శిలాపడిపోతున్నాడు.

రాజశేఖరం హృదయం జాలితో కరిగి పోయింది.

"నాన్నగారు!..."గొంతు గద్గదికమయింది.

"అంతా అనుకోకుండా జరిగిపోయింది. హార్ట్ ఎటాక్.... రెండు గంటలుమాత్రం అది వచ్చింతరువాత ఈ భూమ్మీద ఉండ గలిగారు....చివరి క్షణాల్లో ఒకటి రెండు సార్లు మిమ్మల్ని అనుకున్నారు గూడా..... మీకు తన క్షమాపణలు చెప్పమన్నారు..."

రాజశేఖరం కళ్ళు తడి అవ్వటం మొదలు పెట్టినయి.

ఏమిటో తెలియని బాధ హృదయాన్నంతా కెలికింది.

"తన తండ్రిపోయాడు!" అన్న సత్యం అప్పుడే తెలుసుకున్నట్లుగా గింగిర లాడిపోయాడు.

క్షణంలో కుర్చీలో కూలబడిపోయాడు. రెండు చేతులతో మొఖాన్ని కప్పుకున్నాడు.

లోపలినుండి సన్నని ఏడుపు వినిపించ సాగింది.

తలుపు ప్రక్కగా నిల్చున్న శశికళగూడా ఏడుస్తున్నదేమోననిపించింది.

ఎంతదాచుకుందామని ప్రయత్నించినా, రాజశేఖరం—ఆ తెలియని బాధను దాచుకో లేకపోయాడు!

"ప్చ్! కానీయండి.....భగవంతుడి దగ్గరకు వెళ్లిన ప్రతివాడూ అదృష్టవంతుడే.... అతడు కావాల్సినవాళ్లే దురదృష్టవంతులయి పోతారు!" రాబర్ట్స్ పెదిమలు అల్లల్లాడి నయ్ దుఃఖంతో.

తిరిగి నిశ్శబ్ద మావరించింది

ఒక్క క్షణంగాదు— పది నిముషాలు'

ఎక్కడో ఏదో—వెగటుగా వస్తున్న శబ్దం—అచ్చం ఆ గృహమే ఏడుస్తున్నట్టున్నది.

కోలుకున్న తరువాత—రాబర్ట్స్ అన్నాడు. "అమ్మా! శశీ!" అన్నయ్యకు కాఫీ ఇవ్వు!"

రాజశేఖరం త్వర త్వరగా అన్నాడు· "తాగి వచ్చాను!"

—ఎందుకో అనుకోకుండా అబద్ధమాడే శాడు!

"ఫరవాలేదు అన్నయ్యా!....ఆఁ... అసలు ముందు, మొఖం కడుక్కున్నావా?" హడా వుడి చేయసాగాడు.

తొమ్మిది గంటలయింది రాజశేఖరం స్నానం చేసేటప్పటికి.

అసలు స్నానం చేయబోయేముందే—

రాజశేఖరం అన్నాడు. "హడావుడేం వద్దు......నేను హోటల్‌కు వెళ్దామను కుంటున్నాను!"

రాబర్ట్స్ హృదయం బాధతో ములిగి పోయింది. "అన్నయ్యా!" కళ్ళు అశ్రుపూరితా లయినయి. "ఈరోజున నాన్నగారువున్నా లేకపోయినా.....ఈ గృహంలో నాకెంత అధి కారమున్నదో, నీకూ అంతే ఉన్నదన్నయ్యా! నీవు ఇంటికి పెద్దవాడివి....నీవే ఇలా అంటే...?" దుఃఖం పొర్లుకొచ్చింది.

మాట బిగుసుకుపోయింది.

రాజశేఖరం తొందర పడ్డానేమో అనుకున్నాడు. బాధపడ్డాడు.

"లేదు....లేదు...." తడబడ్డాడు గూడా, "ఇక్కడే ఉంటాను రాబర్ట్ .... ఇక్కడే ఉంటాను! గొణిగాడు. కళ్లు చెమర్చినయ్.

రాజేశ్వరి గుర్తుకు వచ్చింది. ఆమె నవ్వుతున్నట్లనిపించింది. "వాళ్లు మిమ్మల్ని వల్లో వేసుకోవట మనేది ఖాయం..... వాళ్లనాన్నకు మీరు కుమారులని గాదు.... మీ డబ్బు చూసి.....అంతే!" అన్నట్లుగా గూడా అనిపించింది.

"లేదు రాజేశ్వరీ! రాబర్ట్ని—అతి నిర్మలంగా మాట్లాడుతున్న అతడిని నేనలా ఊహించుకోలేను!" హృదయంలోనే బిగించుకున్నాడు సమాధానాన్ని.

తొమ్మిదిన్నరకు— అప్పటికే ఎండ—రాక్షసుడు మనిషిని చూసే చూపుతో·· ఆ ప్రదేశాన్ని చూస్తోంది.

రాబర్ట్, రాజశేఖరం, శశికళ గ్రేవ్ యార్డుకు బయల్దేరారు.

ఆ ఎత్తు తక్కువగావున్న కాంపౌండ్

వాల్ నడుమ—సంతలో మనుష్యుల్లా—సమాధులు ఒకదాని ప్రక్కన ఒకటి కిక్కిరిసి ఉన్నాయి.


అంతా—నూతనంగా నిర్మించిన మరో ప్రపంచంలో శాశ్వత విశ్రాంతి పొందుతున్న—ఆయన సమాధి దగ్గర నిలబడ్డారు.

రాబర్ట్ మోకాళ్లమీద కూర్చొని—ముందుకు వంగి ఏవేవో అనసాగాడు గొణుగుతున్నట్లుగా. శశికళ ఒక పువ్వును—నందివర్ధనంగాబోలు—రాబర్ట్కు అందించింది.

శాశ్వత నిద్రలో మునిగివున్న తన తండ్రిని కప్పివేస్తూ కట్టబడిన ఆ సమాధి మీద 'ప్రభువునందు నిద్రించెను' అని చెక్కబడిన అక్షరాలను తదేకంగా చూస్తూ కొన్ని క్షణాలు గడిపివేశాడు రాజశేఖరం.

శశికళ రాజశేఖరానికి ఒక పుష్పం నందించింది

రాజశేఖరం మోకాళ్లమీద కూర్చున్నాడు. ఆ పువ్వును సమాధిమీద ఉంచుతూ



"నాకు ఈ జన్మ నిచ్చిన మీకు నా హృదయంలో సరియైన స్థానం ఇవ్వలేదేమో ననిపిస్తోంది.... ఏమైనా కానీయండి..... అవన్నీ ఎందుకు ఇప్పుడు.... నన్ను మాత్రం హృదయపూర్వకంగా క్షమిస్తారనే ఆశిస్తాను!" అన్నాడు.

ముగ్గురూ ఇంటికి వచ్చేటప్పటికి పదకొండు గంటలైంది. ఎండ అప్పటికే—అందరినీ జయించి—ప్రపంచంమీద సర్వాధిపత్యం వహించినట్లుగా విర్రవీగుతుంది!

మధ్యాహ్నం మూడు గంటలప్పుడు తిరిగి ఆ గృహాన్ని నిశ్శబ్దం రాజ్యం చేస్తున్నప్పుడు — రాబర్టే మొట్టమొదటిసారిగా మాట్లాడటం మొదలుపెట్టాడు.

రాజశేఖరం భయపడ్డాడు.

ఎన్నో సంవత్సరాల క్రితం—తన తల్లి తనకు జన్మ నిచ్చి మరణించిన తరువాత—మరో రెండు సంవత్సరాలకే తండ్రి తనను, తన ఆస్తిని తాత దగ్గర విడిచి గృహం నుండి వెళ్లిపోయాడు—ఆపైన ఐదు సంవత్సరాలకు తెలిసిందిట—అప్పటికి రెండు సంవత్సరాల క్రితమే ఆయన ఒక క్రిస్టియన్ యువతిని వివాహం చేసుకున్నాడని——వాళ్లకు ఒక పుత్రుడు గూడాకలిగాడనీ!——

అదే రాజేశ్వరి భయం—తన ఆస్తిమీద హక్కు ఉన్నదంటూ వాళ్ళెక్కడ వస్తారో నని—వాళ్ల మాటలకు తను ఎక్కడ తల ఒగ్గుతాడో నని!—అసలు రాజేశ్వరి భయపడవలసిన అవసరంలేదు—ఆ ఆస్తంతా తన తాత స్వార్జితం—తనకు వ్రాసి యిచ్చాడు—రాబర్ట్కు అందులో భాగం అడిగే హక్కే లేదు అసలు.

అయినా రాజేశ్వరి భయం రాజేశ్వరిదే రాబర్ట్ మాటలను కొనసాగనీయకుండానే రాజశేఖరం అన్నాడు : "తిరిగి బండి ఎన్ని గంటలకు ఉన్నది నాకు ?"

"అదేమిటి—అప్పుడే వెళ్లిపోతావా ?" త్వరత్వరగా అన్నాడు రాబర్ట్. "లేదు! నీవు నాలుగురోజులైనా ఇక్కడ ఉండాలి !"

రాజశేఖరం బరువుగా నవ్వాడు. "లేదు రాబర్ట్ ! రేపు హెడ్డాఫీసు నుంచి ఎవరో వస్తున్నారు.... నేను లేకుండా వుండ గూడదు.... టైంటేబుల్ గ్రాం చూచి హడావుడి

[illegible]

మెంట్సు గూడా సరిగ్గా చేశారో లేదో?... అన్నీ నేనే చూడాలి !" అన్నాడు. తరువాత ఒక నిట్టూర్పు విడిచి, "ఇంత సంపాదిస్తున్నా ఏం లాభం.... క్షణం తీరిక ఉండదూ.... నయాపైసా మిగలనూ మిగలదు !" తన గొంతు తెచ్చిపెట్టుకున్న వికారంలా ఉన్నది—తను బుజాలు తడుముకుంటున్నట్లే అనిపించింది—ఎందుకు అలా అన్నానా అని తరువాత బాధపడ్డాడు గూడా!

శశికళ రెండు కప్పుల్తో కాఫీ తెచ్చి చేయి విరిగిన కుర్చీని రెండు మంచాల మధ్యకు లాగి, దానిమీద పెట్టింది.

కాఫీ సిప్ చేస్తూ రాబర్ట్స్ తల వంచుకొని అన్నాడు : "నాన్నగారు ఉంటే ఈలాంటి బాధలన్నీ నాకు తెలిసేవిగాదు—ఆయనేదో తిప్పలు పడుతుండేవారు .... శశికళకు పెళ్లీడు వచ్చింది. అసలు వివాహం గూడా కొద్ది నెలల్లోనే జరుగవలసి ఉన్నది. కానీ అనుకోకుండా ఈ దుర్ఘటన జరిగింది..... ఏమైనా కానీయ్. వచ్చే సంవత్సరం చేదామనుకుంటున్నాను....అందుకే ఈ విషయం నీతో మాట్లాడుదా మనుకుంటున్నాను!" నీళ్లు నములుతున్నట్లుగా మాట్లాడసాగాడు.

రాజశేఖరం కళ్లముందు రాజేశ్వరి తిష్ట వేసుకు కూర్చుంది. "అసలు రంగంలోకి ఇప్పుడు దిగబోతున్నాడు .... మీరు జాగ్రత్తగా మాటలు తూచి తూచి అందీ అందకుండా మాట్లాడండి !" హెచ్చరించింది.

రాజశేఖరం దగ్గుతున్నట్లుగా గొంతు సవరించుకున్నాడు.

రాబర్ట్సు తిరిగి మాట్లాడసాగాడు : "ఇక ఆలస్యం చేయలేను.... ఇప్పటికే శశికళకు ఇరవై సంవత్సరాలు దాటినయ్ !"

"నిజమే మరి!.... ఆలస్యం చేయ గూడదు !" అంటీ అంటనట్లుగా అన్నాడు రాజశేఖరం.

కళ్లు సగం ముడుచుకున్నాడు.

రాబర్ట్సు తల వంచుకున్నాడు.

"అందుకే.... అందుకే!" గొంతు మొరాయించింది. "మీ సహాయం కావాల్సి ఉన్నది అన్నయ్యా !.... అలా అడగాలంటే నాకే సిగ్గుగా ఉన్నది!"

మొట్టమొదటిసారిగా రాజశేఖరానికి రాజేశ్వరి భయం నిజమనిపించింది—ఇబ్బంది

వడుతున్నట్లుగా అటూ యిటూ. కదిలాడు.

రాబర్టు గొంతు పూడుకుపోయింది—తన మీద, తన పరిస్థితులమీద— తనకే అసహ్యంతో!

"అన్నయ్యా! ఈనాడు నేను ఈలాంటి పరిస్థితులను ఎదుర్కోవలసి వస్తుందని కలలో గూడా అనుకోలేదు.....ఆయన నాకు జీవితంలోని కష్టనష్టాలకు ఆదుకుని నిలబడతా రనుకున్నాను.... కాని....ప్రభువుకు నాయందు దయలేదు!" కళ్లవెంట నీరు గిర్రున తిరిగింది.

ఆ పరిస్థితులలో మరీ మవునంగా ఉండటానికి రాజశేఖరానికి మనస్కరించలేదు. అందుకనే—"నీవేం భయపడవద్దు రాబర్ట్.... దేవుడు ఏలా రాసిపెట్టి ఉంటే ఆలా అవుతుంది.... దానికోసరమని అనవసరంగా బుర్రలు పాడుచేసుకోవటం దేనికి?" అన్నాడు వోదార్పు కంఠంతో.

"అవుననుకో.... అయినా మన ప్రయత్నము చేయాలిగదా!"

"అవునవును!" అన్నాడు—ఎటూ తను ఈ పరిస్థితులనుండి తప్పించుకోలేనట్టుగా.

రాజశేఖరం అంతరంగంలో కలవరపడ సాగాడు.

"నిజమే — రాజేశ్వరి అన్న మాటలు నిజం!"

రాబర్ట్ ఇక ఆలస్యం చేయ్యగూడదన్నట్టుగా—తలెత్తి సూటిగా రాజశేఖరం కళ్లల్లోకి చూస్తూ, "ఎంత

మంచు తెర

లేదన్నా శశికళ వివాహానికి రెండు వేలయినా కావాల్సి ఉంటాయి—అందుకే...." గొంతు పెగల్లేదు.

రాజశేఖరం కళ్లార్పకుండాపూపిరి బిగపట్టుకొని రాబర్ట్ కళ్లల్లోకి చూస్తున్నాడు.

"—అందుకే.... ఈ ఇల్లు అమ్ముదామనుకుంటున్నాను.... ఈ ఇల్లు నాన్నగారి స్వార్జితం... బహుశః ఆరువేలదాకా రావచ్చు ....మనిద్దరం చెరో మూడువేలు తీసు తీసుకుందాం.... నా దాంట్లో రెండువేలు పెండ్లికి ఖర్చుపెట్టి.... మిగతాదావో మా స్కూలుకు దగ్గరగా చిన్నపూరిల్లు వేసుకుందా మనుకుంటున్నాను...."

రాజశేఖరం ఉలిక్కిపడ్డాడు. వెనుకనుండి ఎవరో నెత్తిన బాదినట్లనిపించింది — రాబర్ట్ ఏం అంటున్నాడు?

—నాన్నగారి స్వార్జితమైన ఈ పెంకుటింట్లో—ఆయన పెద్దకొడుకైన తనకు సగభాగ మిస్తానంటున్నాడు!

నిజంగా—రాజశేఖరం పూపిరి సల్పుకోలేని—మగతలో పడిపోతున్నట్లుగా ఢీలా పడిపో సాగాడు.

ఒక్కసారిగా—తన సంకుచిత హృదయం, రాజేశ్వరి మనస్సు, వూహలు—గుర్తుకు తెచ్చుకొని—సిగ్గుతో తల దించేసుకున్నాడు.

ఆ క్షణంలో ఎవరో అతడి జ్ఞాననేత్రం తెరిచినట్లే అనిపించగా—బాధతో విలవిలలాడిపోయాడు.

ఛీ! ఛీ!—తను వాళ్లని ఏలా వూహించు కున్నాడు?

క్షణం అంతకుముందు వూహలు మన స్సులో మెదిలినప్పుడు మొఖమంతా తెల్లబడిపోయింది.... ఎక్కడికో, ఎవరికీ కనబడని చీకటి ప్రదేశంలోకి పారిపోయి దాక్కోవాలనిపించింది. ఎంత త్వరగా వీలయితే అంత త్వరగా ఆ ప్రదేశంనుండి— శరీరాన్ని కల్మషం చేస్తున్న ఆ ప్రదేశం నుండి—పరుగెత్తి వెళ్లిపోవా లనిపిస్తున్నది.

"రాజేశ్వరీ!.... ఈనాడు— తొలిసారిగా జీవితంలో— మమతా, ప్రేమ— అంటే ఏమిటో తెలుసుకోగలిగాను రాజేశ్వరీ!" బిగ్గరగా ఏడవాలనిపించింది.

"ఏమన్నయ్యా! మాట్లాడవ్!.. ....ఏమంటావ్?.... ఈ ఇల్లు అమ్మటానికి నీకు అంగీకారమేనా?.... పరిస్థితులు అలా వచ్చినయ్యన్నయ్యా!.... అంతకుమించి నేను చేయగలిగిందేమీ లేదు..."

రాబర్ట్ మాటలు సూదుల్లా గుచ్చుకుంటుంటే రాజశేఖరం గొంతు విప్పాడు.


"లేదు తమ్ముడూ!.... వద్దు.... చెల్లి పెళ్లికి ఇల్లు ఎందుకు అమ్మాలి?.... అక్కరలేదు.... చెల్లి పెళ్లి విషయంలో నీ కెంత బాధ్యత ఉన్నదో.... మీకు పెద్దన్నయ్యగా అంతకంటే ఎక్కువ బాధ్యతే నాకు ఉన్నది.... నాన్నగారి తరువాత నేను చూచుకోవాల్సిన విషయాలు అవి!.... నీవేం బాధపడవద్దు... ఆమె వివాహం అతి వైభవంగా జరిపించే పూచీ నాది....!"

జీవితంలో—నలభై సంవత్సరాల జీవితంలో—తొలిసారిగా మరో మానవుడితో— అందునా ఇన్నాళ్లూ లేదనుకుంటున్న తమ్ముడితో— హృదయం విప్పి మాట్లాడినట్లనిపించింది!—

ఆలా మాట్లాడుతున్నప్పుడు—ఊహూం. ....అంతేకాదు. .. తిరిగి ఇంటికి వెళ్లేటంత వరకూ కూడా .... రాజేశ్వరి గుర్తుకు రాలేదు!

ఎందుకంటే—


ఏమో?



వైజ్ఞానిక గాథావళి-49

ఒకటి చేస్తూ మరొకటి

-అగస్సీజ్-



వైజ్ఞానిక క్షేత్రంలో ఒక్కొక్క విజ్ఞాని ఒక్కొక్క శాఖను పట్టి పరిశోధన చేస్తాడు. అన్ని శాఖలను గురించీ, చదువుకునేరోజుల్లో, వీలైనంత విస్తృతంగా చదివి నేర్చుకుంటాడు. వైజ్ఞానిక శాఖలు బొత్తిగా సంబంధము లేకుండా ఉండవు. అన్ని అనుబంధ శాఖలను గురించీ నేర్చి, పరిశోధన చెయ్యడానికి మాత్రము ఒకే శాఖ ఎంచుకుంటారు. దేనిలో పరిశోధన చేసినా అవలోకనాలూ ఎన్నో సేకరణ, దానికోసము తిరుగులాటలూ చాలావుంటాయి. ఇక వ్యక్తుల రుచులను బట్టి ఆలోచిద్దామన్నా సామాన్యంగా ఎవరికేనా ఒక ఇష్ట దైవము ఇష్ట భోజనము, ఇష్ట విహారము, ఇష్ట విజ్ఞానమూ వుంటాయి. ఈ రీతి స్వభావ రుచికి కట్టుబడకుండా వేరే శాఖలో సమస్య తారసిల్లితే దాని వెంట పట్టడము "వేళాకు వెర్రి" కావడము సాటవచ్చును, "ఫలవంతముకాదు" అన్నా అనిపించడము సహజము. అయినా ధైర్యముతో దూకి బారలు వేస్తూ ఈదుకు పోవడమూ, అలాగ వెళ్లినారు తమ లక్ష్యాన్ని సాధించడమూ ఆశ్చర్యము. స్విట్జర్లాండులో పుట్టి, తండ్రి అనురోధము వల్ల వైద్య శాస్త్రము చదువుతూ రాత్రిళ్ళు జలజంతుశాస్త్రము అభ్యాసము చేస్తూండిన లూయీ జె. ఆర్ అగస్సీజ్, అమెజాన్ నదిలో లభించిన అనేక మత్స్యజాతులు పరిశీలించే అవకాశము వచ్చి అటుమళ్ళి పోయాడు. చేపల రకాలు పరిశీలించడమేకాక, ఎంతో శ్రమా, వ్యయమూ, చేసి చిర భూతయుగాల నాటి చేపల శిలావశేషములను వెంబంటిని శోధించాడు. చేపలను గురించి అధికార గ్రంథాలు వ్రాశాడు.

ఇది ఒక పక్క అడుగు. అతని స్నేహితుడు జీన్ డీ ఛార్పెంటీయరు స్విట్జర్లాండు మైదానాల మీదా లోయల లోనూ కనబడే పెద్ద శిలలు ఎలాగ వచ్చి ఉంటాయా అని ఆలోచిస్తూ "హిమానీ నదములతో వచ్చి ఉంటాయి" అన్న కొత్త వాదము లేవతీశాడు. ఆశిలల వస్తువు, అవి ఉన్న లోయల ప్రక్కలా ఉన్న కొండల శిలల వస్తువు కాదు, వెనుక వాటినుంచి దొర్లి వచ్చినవి అయి ఉండవు. నీరు దొర్లించ వీలైనంత చిన్నవీ కావు అవి, పెద్ద పెద్దవి. మరి ఎలాగ వచ్చి ఉండగవ్వూ? "భూతకాలపు యుగాలలో మంచుగడ్డ కుప్పలూ కొండలూగా విస్తరించి ఉండినప్పుడు ఆగడ్డలు పల్లము వైపు పోసే. అతిమందగామి జరుగుడుతో, మంచుగడ్డ ఎక్కడినుంచో ఊడదీసి పట్టుకొ వచ్చిన శిలలు అవి" అన్నాడు. ఛార్పెంటీయరు. మంచుగడ్డ అనగానే ఘనపదార్థమూ అది జరుగుతూన్నప్పుడు పెద్దపెద్ద రాతి గుట్టల్ని తనతో కదలించి తీసుకు రాగలదు. కనుక ఛార్పెంటీయరు చెప్పినది సంభవించుడానికి వీలే. అయితే నిర్ధారణో? జరగడానికి వీలైనవి ఎన్నైనా ఉంటాయి. 'ఇదే జరిగింది' అని నిర్ధారణ చెయవద్దూ? ఆ నిర్ధారణ లేకపోవడముతో ఛార్పెంటీయరు వాదాన్ని ఉపహాసములాగ ఎదురుకున్నారు వైజ్ఞానికులు. అగస్సీజ్ ప్రతిఘటనశక్తితో పడిఉన్నాడేమో, ఈ ప్రవాహంలో. 1836 లో ప్రారంభించి ఎనిమిది సంవత్సరాలపాటు నిరంతరం శ్రమ చేశాడు. స్విట్జర్లాండు ఆల్ప్స్ పర్వత లోయలూ, స్కాట్లెండూ, వేల్స్ లోయలూ తెగతిరిగేడు. మంచుగడ్డ నదులు (Glaciers) ఉండిన వన్నుగోట లోయల పరిసరాల్లోనూ ఆ నదుల గమనము వల్ల ఎలాటి గీట్లు పడి వుంటాయి, ఆ లోయల్లో మిగిలి ఉండిపోయిన శిలల మీద మంచుగడ్డ సాగే ఒరిపిడి వల్లా, జరుగుడు వల్లా పడే ఆనవాళ్లూ, ఆ మంచు గడ్డలు చిరకాలము నిలిచి వుండిన ప్రదేశాలలో అవి అలా నిలిచి వుండినందు వల్ల ఏర్పడ్డ ఆనవాళ్లూ అక్కడి మొక్కల రకాలూ, స్వభావాలూ, అక్కడ ప్రాణుల ప్రత్యేకతలూ, అన్నీ పరిశీలించి గుర్తించాడు. ఆల్ప్స్ లోయలలో జరుగుతూండిన హిమానీ నదము మీద కుటీరము వేసుకొని దానిలోనే వారాల తరబడి నివసిస్తూ, ఆనవాళ్ళు గుర్తించాడు ప్రత్యక్షంగా జరిగే హిమానీనద ప్రవాహాల ఆనవాళ్ళు గుర్తించి, ఆటువంటి నదులు ఒకప్పుడు ఉండిఉన్న లోయల పరిసరాలలోని ఆనవాళ్ళతో పోల్చి నిశ్చయము చేసుకొని, ఆ లక్షణాలు ఛార్పెంటీయరు గుర్తించిన (లోయ) శిలలమీది ఆనవాళ్ళలోనూ, యూరప్‌లోని ఇతర ప్రదేశాల మీద కనబడ్డ ఆనవాళ్ల లోనూ పోల్చి స్థిరీకరించాడు. అతని సిద్ధాం-

తేమ; మధ్య యూరపు ప్రాంతములోకూడా ఉత్తరధ్రువమునుండి వ్యాపించి విస్తృతమై ఉండిన మంచుగడ్డ ధారాళముగా ఉండినదనీ, ఛార్పెంటీయరు చెప్పిన శిలలు ఆ హిమానీ పొర ఉనికికి ఒక చిన్ని ఉదాహరణము మాత్రమేననిన్నీ. తన వ్రాతలకు నవ్విన వారికి అగస్సిజ్ తాను చెప్పిన మేరలో మంచుచిప్పల్ని ఎత్తి చూపించాడు. వారు ఇతని వాదాన్ని పూర్తిగా అంగీకరించారు. డార్విను సంతోషించాడు. ప్రష్యారాజు ఆగస్సిజ్‌కి వేయి డాలర్లు బహూకరించాడు. అగస్సిజ్ హిమానీనదముల ఆనవాళ్లమీద గ్రంధము ప్రకటించాడు. అమెరికాలో అతనికి తనవాదము మీద ప్రసంగించే ఘనావకాశాలు ఎన్నో వచ్చాయి. స్విట్జర్లాండుకు మరలి పోయే అభిలాష వదులుకున్నాడు.

వైజ్ఞానిక గాధాశతి

చేపలను గురించిన కృషికూడా అతనిది తక్కువదికాదు. ఫలాని కొండ పొరలలోని ఫలాని పొరలో కనబడ గలిగిన మత్స్య శిలా వశేషము ఏ లక్షణాలతో వుంటుందనీ అని అతణ్ణి ఒక వైజ్ఞానిక సభలో ప్రశ్నించారు. తన పరిశీలనే ఆధారంగా అక్కడ ఉంటుదనుకున్న చేప సగటు లక్షణాలు అంచనా వేసి, బొమ్మ రాశాడు లగస్సిజ్. ఆబొమ్మ చూచి అందరూ హర్షధ్వానాలు చేశారు. ఒక వైజ్ఞానికుడు ఆపొరలో లభించిన శిలా మత్స్యమును తీసి చూపించాడు. బొమ్మా అదీ ఒక్క లాగున్నాయి.

అగస్సిజ్ తాను నేర్చిన నైద్యమును ఉపయోగించనే లేదు! ●

బాలసాహితి

మౌల్వీనసిరుద్దీన్ - కథలు

*మహాధర్ నళినీ మోహన్

మౌల్వీ కోటు

మౌల్వీ నసీరుద్దీన్ సంతలో తన గాడిదను అమ్మేశాడు. ఇంటికి కాలి నడకను పోవలసి వచ్చింది. ఊరు చాలాదూరం. అప్పుడే చీకటి పడిపోతోంది. ఏం చేయాలో తోచలేదు.

అంతలో వాళ్ల ఊరిపెద్ద గుర్రం ఎక్కుపోతూ కనిపించాడు. గబగబా దగ్గరకు వెళ్లి ఊరిపెద్దతో మౌల్వీ ఇలా అన్నాడు.

"సలాం. సలాం. తమరొక్క ఉపకారం చేసి పెట్టాలి. మీరేమీ అనుకోకపోతే నాకోటు తమతోబాటు మన ఊరికి తీసుకు వెళ్లగలరా?"

ఊరిపెద్ద అంగీకరించాడు.

"సరే. ఇల్లాతే. ఊళ్లో ఎవరికి ఇమ్మంటావు?"

"ఎవరికీ ఇవ్వ నక్కరలేదు. అది తనంతట తానే లేచి మా ఇంటికి వెళ్లిపోతుందిలెండి" అన్నాడు మౌల్వీ.

మౌల్వీ చమత్కార ధోరణి ఎరిగి ఉన్న ఆ ఊరిపెద్ద ముఖం చిట్లించాడు.

"సరిగ్గా చెప్పవయ్యా చంపక. నీ కోటు తనంతట తానే ఎల్లా నడిచి వెడుతుంది?"

"సరిగ్గా చెప్పడానికేముంది? ఈ కోటు తానొక్కర్తీ వెళ్లదు. కోటులో దూరి ఉండి, నేను దానికి సాయపడతాను."

ఊరిపెద్ద నవ్వుకుని మౌల్వీకి చెయ్యి అందించాడు. ●



రత్నాల వర్తకుడు

మౌల్వీ నసీరుద్దీన్ రాజధానీ నగరం రావడం అదే మొదటిసారి. అంతకు ముందెప్పుడూ అంత పెద్దనగరం చూచి ఉండని మౌల్వీ ఆశ్చర్యంగా, ఆశగా కనబడ్డ వస్తువు లన్నింటినీ ఇంతింత కళ్లు చేసుకొని చూస్తున్నాడు. విశాలమైన రాజవీధిలో ఒకచోట రత్నాలు, బంగారునగలు అమ్మేపెద్దదుకాణం కనబడింది. దగ్గరగావెళ్లి గాజు తలుపుల వెనుక అమర్చి ఉన్న నగలను అమాయకంగా, ఆశ్చర్యంతో చూడసాగేడు.

దుకాణాదారు మౌల్వీని, ఆయన చినిగిన బట్టలను, ఆయన ముఖంలో తొణికిసలాడుతున్న ఆశ్చర్యాన్ని, ఆ పల్లెటూరి వాలకాన్ని గమనించాడు. వేళాకోళం చెయ్యాలనిపించింది.

"ఏయ్ ! ఏమిటి చూస్తున్నావు?"

పరిచయం ఏమీలేని తనతో 'నువ్వు' అని ఏకవచనంలో మాట్లాడుతున్న వర్తకుణ్ణి మౌల్వీ ఎగాదిగా చూచాడు. సౌమ్యంగానే సమాధానం ఇచ్చేడు.

"ఈ నగలూ, రత్నాలూ చూస్తున్నాను. చాలా బాగున్నాయి."

వర్తకుడు మరో అడుగు ముందుకు వేశాడు.

"అబ్బే! నీకు కళ్లు సరిగ్గా ఆనవు కాబోలు. ఇది నగల దుకాణంకాదు. గాడిదల సంత!" అని తన హాస్యానికి తానే వెకలిగా నవ్వేడు.

మౌల్వీ చిన్నబుచ్చుకోలేదు.

"వ్యాపారం బాగా సాగుతున్నట్లుందే" అన్నాడు నవ్వు మరిపిస్తున్నట్లు.

"ఆ సంగతి నీకెల్లా తెలుసూ ?"

"కనిపిస్తూ ఉంటేను. కొట్టులో ఇంక ఒక్కటే గాడిద మిగిలింది. మిగిలినవన్నీ అమ్ముడైపోయి ఉండాలి" ●

బర్మా దేశంలో తెలుగువారు: సంస్కృతి

(గత సంచిక తరువాయి)


తెలుగు వారికి బర్మాలో ఒక శాశ్వతమైన స్వంత భవనం నెలకొల్పాలనే ఆకాంక్షతో ఆదేశంలోగల సుమారు అరవై తెలుగు సంస్థలూ సమైక్యంగా, ఏక కంఠంతో, ఏక వ్యక్తిగా నిలిచి, అన్నింటికి మాతృ సంస్థ అయిన "ఆంధ్ర మహాజన సంఘం" పేరిట దాదాపు 75 వేల రూపాయిలతో ఒక మూడంతస్థుల భవనం నిర్మించారు. ఇది రంగూన్ నగరానికి ముఖ్య కూడలి అయిన లూయి వీధిలో వుంది. దీన్నే మనవారు కేంద్ర సంఘంగా పరిగణిస్తుంటారు. ఇది తెలుగు వారి మౌలిక ధనంతో, స్వంత కాయకష్టంతో నిర్మించిన భవనం. బర్మాలో వలస, స్థిర నివాసం అనే భేదభావాలు లేకుండా అందరూ సమైక్యమై, సంఘాలతో పాటు అనేక ఆలయాలు కూడా నిర్మించుకున్నారు. వాటిలో ముఖ్యమైనది 'కిమిండైన్' శ్రీరామాలయం. ఇది రంగూన్ నగరానికి ఆరు మైళ్ల దూరంలోవుంది. ఎకరానికి మించిన స్థలంతో దాదాపు రెండు లక్షల పై ఖరీదు చేసే యీ ఆలయాన్ని, రెండవ ప్రపంచ యుద్ధానికి ముందు ఆంధ్రులు కట్టారు. ఇది గాక, మోర్మేన్, హెంజడా, బస్సీన్, పీగూ, మెర్గీ్వ మొదలగు అన్ని ప్రాంతాల్లోనూ శ్రీరామాలయాలు విరివిగా అగుపిస్తుంటాయి. ఇవన్నీ తెలుగు వారి నిర్మితములే! కిమెండైన్ శ్రీరామాలయంలో, శ్రీరామ నవమి ఉత్సవాలు తొమ్మిది దినాలు మహా వైభవంగా జరుగుతాయి. హరికథలు, పౌరాణిక, వైజ్ఞానిక ప్రదర్శనలు, మొదలగు వినోద! కార్యక్రమాలెన్నో జరుగుతాయి. ఈ వేడుకల్లో తెలుగు వారితో పాటు, తతిమ్మా జాతుల వారు కూడా వేలసంఖ్యలో హాజరై ఆనందిస్తారు. ముఖ్యంగా బర్మీయు లెక్కువగా పాల్గొంటారు. బర్మాలోగల తెలుగు వారు ఇంకొక ఆధ్యాత్మిక సంస్థను కూడా నిర్వహిస్తున్నారు. దీనిపేరు శ్రీబాలయోగి భక్త సమాజం. ఇది రంగూన్ నగర ముఖ్య కూడలిలోవుంది. మహాశివరాత్రి నాడు ముమ్మిడివరంలో శ్రీబాలయోగేంద్రుల దర్శనం యిచ్చేరోజునే యీ ఉత్సవం రంగూన్‌లో జరుగుతుంది. భారీస్థాయిలో సాంస్కృతిక ప్రదర్శనలు ఏర్పాటుచేయబడతాయి. అచ్చటగల తెలుగు ఔత్సాహక సమాజాలన్నీ ఇందులోపాల్గొంటాయి.

బర్మీయుల సహకారం, సహాయం పొందగలిగిన తెలుగు సంస్థ ఇంకొకటి వుంది. దీనిపేరు శ్రీ ఆంధ్ర బౌద్ధ భక్త సమాజం. ఇది బుద్ధ కౌన్సిల్ వారి ఆధ్వర్యాన నడుపబడుతుంది. ఆంధ్రులను బౌద్ధ మతంవైపు మళ్లించే మతాంతీకరణ కార్యక్రమం యీ సంస్థ కొన సాగిస్తూ వుంటుంది.

ఇవిగాక, బర్మా ఆంధ్ర గౌరీ సంఘం. ఆంధ్రయువజన భజన కూటం, ఆంధ్ర సాహితీ సమితి, హరిజన సేవాసంఘం, తెలుగుముందంజ కూటం, మొదలైనసంఘాలెన్నో వున్నాయి. ఇక స్త్రీ జనాభ్యుదయానికి రంగూన్‌లో "ఆంధ్ర వనితా మండలి" మోక్మాన్‌లో "ఆంధ్ర మహిళా మండలి" అనే సంఘాలు కూడా పని చేస్తున్నాయి. ఆంధ్రరాష్ట్ర, విశాలాంధ్రవతరణోత్సవాలు, భారత, బర్మా దేశాల స్వాతంత్ర్య దినోత్సవాలు తెలుగు వారి ఆధ్వర్యాన సంస్థలన్నీ సమైక్యమై బర్మా అంతటా బ్రహ్మాండంగా జరుపుతాయి. భారత్, బర్మా దేశాల పతాకాలతో ముఖ్య వీధులన్నీ తోరణాలతో, అలంకరించి కళా వైజ్ఞానిక ప్రదర్శనలు, నాటక నాటికల పోటీలు, బహిరంగ సభలు ఒకటేమిటి తెలుగుదనాన్ని అనేకవిధాల చాటి చెప్పుతుంటాయి. 'అమ్మ' వార్ల ఉత్సవాల్లో, అగ్ని గుండ ప్రవేశం, శరీర శూల ధారణ మొదలైన చిత్ర విచిత్ర పద్ధతులు— మనవారి కుండే భక్తి ప్రపత్తులను చూచి బర్మీయులు ఆశ్చర్య చకితులౌతుంటారు. దీపావళి, సంక్రాంతి, ఉగాది పర్వదినాలు మనవారు అతి కోలాహలంగా జరుపుతారు. నగర మందంతటా శివాలయాలు, వైష్ణవాలయాలు కోకొల్లలుగా కన్పడుతుంటాయి. అవి ఎల్లప్పుడూ పూజార్చనలతో కలకల్లాడుతుంటాయి. తెలుగు మహిళలు ప్రతిశని సోమవారాలు దేవాలయాల్ని దర్శించడం, ఉపవాసాల్ని పాటిస్తూ నోములు వ్రతాలులాంటి పుణ్యకార్యాలు చేస్తుండటం పరిపాటి.


పవిత్రస్థలాలు - దేవాలయాలు


బర్మావారు దేవాలయాన్ని 'పయా' అంటారు. అర్జునుని కుమారుడైన బభ్రువాహనుడు నిర్మించిన బగాన్ పయా, రంగూన్ నగరంలోని గబాయే పయా, మౌల్మేన్‌లోని చైతలోన్ 'పయా (దీన్నే... కుమారస్వామి ఆలయమని కూడా పిలుస్తుంటారు.) పేగూలోని అతి పెద్దదైన మహాబుద్ధుని విగ్రహం, రంగూన్‌కి తూర్పుగా వున్న బూటౌటాంగ్ పయా అతి ప్రసిద్ధములైనవి. బూటౌటాంగ్ పయా వద్ద విచిత్రమైన ఒక చిత్ర కోట వుంది. దీని లోనికెళ్తే తిరిగి రావడం కష్టం. అయినా శ్రమ అనక తిరిగితే చుట్టూ తిరిగి



కవాయుంగ్ వారియమ్మ ఉత్సవంలో, తెలుగు, తమిళులతో పాటు బర్మీయులు కూడా పాల్గొని వేడుకలను తిలకిస్తున్న దృశ్యం.










బర్మా

యథాస్థలం రాబోయే సరికి దాదాపు పది హేను నిముషాలు పడుతుంది. బర్మాలో ప్రతి ముఖ్య వీధి కూడలిలోనూ, భగవాన్ బుద్ధుని విగ్రహాలు, ఆలయ ప్రతిష్ఠాపన గావింప బడివుంటాయి. ప్రతి విగ్రహం బంగారుపూతతో తళతళ మెరిసి పోతుం టుంది. పూలుపెట్టి, కొవ్వొత్తులు వెలిగించి వెనుకకు చాచిన మోకళ్ల మీద కూర్చొని చేతుల్లోపూలు వుంచుకొని, 'బుద్ధం శరణం గచ్ఛామి, ధర్మం శరణం గచ్ఛామి, సంఘం శరణం గచ్ఛామి' అంటూ నిశ్చల మనస్సుతో ప్రార్థిస్తుంటారు. ఆలయాల్ని, త్రికోణాకారముతో నింగినంటేలా నిర్మిస్తారు. ప్రతి ఆలయం బయట విద్యుదీకరణంచేసి ఆలయాన్నంతా బంగారు పూతతో మిరుమిట్లు గొల్పేలా చేస్తారు.

స్వదేశాగమనం :

క్రమంగా బర్మాదేశంలో రాజ్యాంగ మార్పులుజరిగి,విప్లవ ప్రభుత్వాధినేత జనరల్ నేవిన్ బర్మాను కైవసం చేసుకున్నాడు. చట్టాల్లో అనేక మార్పులు— చేర్పులు జరిగాయి. బ్యాంకులు, వ్యాపార సంస్థలు సంఘాలు, దేవాలయాలు, ఆస్పత్రులు, ఒక్కటేమిటి కిళ్లీషాపులతో సహా అన్నింటినీ జాతీయం చేసుకుంది ప్రభుత్వం. పౌరసత్వముంటేనేగాని ఉద్యోగాలుండని పరిస్థితి ఏర్పడింది. పౌరసత్వం పొందడం మహా దుర్లభం. ఈ స్థితిలో మొత్తం ప్రవాసులందరి పరిస్థితి మహా దారుణంగా పరిణమించింది. సాగించడానికి వ్యాపారాలు గాని చేయడానికి వృత్తులుగాని లేక రత్నగర్భయైన భారత దేశానికి తిరిగి రావడం తప్ప మరో మార్గం కన్పించలేదు. అందుచేతనే అన్ని జాతులకు మల్లే సర్వస్వమును గోల్పోయిన తెలుగువారు కూడా పొట్ట చేత్తో పట్టుకొని మాతృభూమికి తిరిగి రావడమైంది. వీరి భవిష్యత్తు కాలమే నిర్ణయించు గాక!

—షిశెట్టి లక్ష్మణరావు ●


ఆమె సుఖంగా
జీవించేటట్టు
చూడవలసిన
బాధ్యత మీదే
కాగా రక్షణ చేకూర్చండి. ఆనంద
ప్రదమైన, ఆరోగ్యవంతమై సుఖ
దాయకమైన చిన్నతనంలోనే జీవితానికి
బీమా ద్వారా రక్షణ చేకూర్చండి. అలా
చేయడం పెరిగే వయస్సుకు రక్షణ.
ఉన్నత విద్యాభ్యాసానికి అవకాశం.
పెళ్లికి కావలసిరాగల ఖర్చులకు తగిన
డబ్బు. మీకు స్నేహపాత్రుడైన ఎల్.ఐ.సి.
ఏజెంటుతో నేడే మాట్లాడండి.
జీవిత భీమాకు
ప్రతిగా మరొకటి లేదు!

ఆంగ్లతారాపథం-4

బ్రిటిష్ చిత్రరంగంలో విచిత్రవ్యక్తులు



బ్రిటన్‌లో వున్న అగ్రశ్రేణి ఫొటోగ్రాఫర్లలో జాక్‌కార్డిఫ్ ఒకరు. అందరితోనూ ఆయనకు సన్నిహిత సంబంధాలున్నాయి. ఒక నటికి అలంకరణ సవరించే బాధ్యతకూడా ఆయనే పుచ్చుకొన్నారు.

బ్రిటిష్ సినిమా విశాలమైనది. అసంఖ్యాకమైన తారలు, అంతకు తక్కువకాని టెక్నీషియన్లు యీ సినిమాకు కాపలాదారులు. అందువల్ల యీ రంగంలో జరిగే లోపాలకు అందరికీ బాధ్యత ఉంటుంది. రక రకాల వ్యక్తుల సంగమం యిది. అందరికీ వ్యక్తిత్వా లున్నాయి. ఆ వ్యక్తిత్వాలను కాపాడుకొనేందుకు జరిగే ప్రయత్నాలు చరిత్ర పుటలలోకి ఎక్కుతాయి.

నాకు బాగా తెలిసిన డేవిడ్ నెవిన్, ఎర్రోల్ ఫ్లిన్ అలాంటివారే. వాళ్లిద్దరూ ఎంత చిత్రమైనవారంటే— ఇరవై నాలుగ్గంటలూ ఒకరిమీద మరొకరు కథలల్లుకొని చెప్పుకొంటూండే వారు. బ్రిటిష్ సినిమా ప్రపంచంలో యీ రకం ధోరణి చాలా అరుదు. కారణం ఎవరి ప్రపంచంలో వారు మునిగిపోయి ఉంటారు. తమను గురించిన ధ్యాస మినహాయిస్తే, మరొకటి ఆలోచించే తత్వం కాదు వారిది.

మొదటిసారి ఎర్రోల్ ఫ్లిన్‌ను కలిసే సరికి అక్కడ నాకు జరిగిన అనుభవం చిత్రమేననిపించింది. ఉన్నట్టుండి నా మీద ఫ్లిన్ విరుచుకపడేసరికి నాకే ఆశ్చర్యం వేసింది. కాని, ఆ తరువాత తెలిసింది—ఆయన తత్వమే అంతని.

ఒకసారి, ఇంగ్లండ్ దేశంలో ఒక గ్రామం తీరాన షూటింగ్ జరుపుతుండగా, ఆ సినిమాకు సంబంధించిన అసిస్టెంటు డైరెక్టర్ ఒకరు నా దగ్గర కొచ్చి, ఫ్లిన్ విపరీతంగా మద్యంలో మునిగిపోయినట్లు చెప్పాడు. ఫ్లిన్ మిగతా లోకాన్ని మరిచిపోయాడట.

ఆ మధ్యాహ్నం భోజనానికెళ్లాం, అక్కడే ఒక హోటల్‌కు. ఫ్లిన్ ఆసమయంలో అదే హోటల్లో ఒక గదిలో ఉన్నాడు. తాగిన వ్యక్తిలా కనిపించలే దతను. కాని, చేతిలో గ్లాసు, ప్రక్కన మద్యం సీసాలు ఉన్నాయి. చూస్తూండగానే అక్కడ ఆయనక్కు మరొకరికి తగాదా వచ్చింది. ఎర్రోల్ ఫ్లిన్ రెచ్చిపోయాడు.

చివరి భాగం

"నే నెవరినో తెలుసా, ఎరోల్‌ఫ్లిన్ నా పేరు'' అన్నా డాయన.

ఎదుటి వ్యక్తి కూడా తిరగబడ్డాడు, ఫలితంగా చేతులు కలిశాయి....కాని ఆ తరువాత తేలింది, యిద్దరూ అఖండులేనని.

ఫ్లిన్ యింకా విచిత్రమైన వ్యక్తి. ఒకసారి రోమ్‌నుంచి టెలిఫోన్‌చేశాడు నాకు. తనతో ఒక సినిమా ఎందుకు తీయకూడదని అడిగాడు. నేను సరే అన్నాను.

ఇంతలోనే ఆయన "నీకు సగమే డబ్బు వస్తుంది. కాని, బోలెడంత ఆనందం, ప్రేమ, ప్రణయం..... కావలిస్తే, నీ భార్యను కూడ వెంట బెట్టుకురా'' అన్నాడు.

అలాంటి ఎరోల్ ఫ్లిన్ మాట్లాడుతూనే పట్ట పగలువేళ సెట్టుమీద స్పృహతప్పి పడిపోయాడు. అప్పటికి సినిమా సగమే అయింది. అయినా వెంటనే ఆయన్ను హాస్పిటల్‌కు తీసి కెళ్లాం. అక్కడ చేర్పించాక, కొంత కాలానికి, ఫ్లిన్‌కు ఎప్పుడు నయమవుతుందని అడిగాం. ఆస్పత్రి అధికారుల సమాధానం : "ఇంకా తొమ్మిదినెలలకు టెలిఫోన్ చెయ్యండి. అప్పటికి చెప్పగలం. ఫ్లిన్ లివర్ వ్యధతో బాధపడుతున్నాడు''—అన్నారు వారు.

మేం కలిసిన మొదటి రోజునే ఆయన కొత్త 'డ్రింక్' ఒకటి పరిచయం పెట్టాడు. జిన్, వోడ్కా కొత్తిమీళ్లలో కలిపి మా అందరి చేత త్రాగించాడు. చాలా బావుంది. నిజంగా!

ఇటాలియన్ నటులలో నేకలిసిన - మరో విచిత్రమైన వ్యక్తి రోసాన్ బ్రెజ్జి. జీవితాన్ని పూర్తిగా అనుభవించటంలో ఆయన అందవేసినచేయి. ప్రేమనుగురించి ఆయన ఒకేమారు చెపుతూ—"నేను అంత అందంగా ఉండటం నా తప్పు కాదు. లండన్, న్యూయార్క్‌లలో అందమైన అమ్మాయిలు నావెంట పడుతున్నారంటే, నా తప్పెలా అవుతుంది'' అనేవాడాయన.

ఫుట్‌బాల్‌లో కూడా ఆయనదే పైచేయి. ఇటాలియన్ లాయర్లలో ప్రముఖుడాయన. ఒకసారి తన్ను ఇంటర్‌వ్యూ చేస్తున్న విలేఖరితో ఆయన మాట్లాడుతూ, "నేను కూడా మంచి షార్ట్‌హాండ్ రైటర్‌ను''—అన్నారట. అదీ నిజమే!

ఆయన చాలావరకు ఆత్మస్తుతి చేసికొంటున్నా క్రమేణా అవన్నీ వాస్తవాలు కావటమే మమ్మల్ని చకితుల్ని చేశాయి. చాలామంది చేయలేనిది కూడా యిదే.

రోమ్‌లో అనుకొంటూ, ఆయనొకసారి చాలా పెద్ద భవనాన్ని కొన్నారు. దాన్ని చాలామంది 'ఛాంపియన్ ఫ్లాట్' అనేవారు. ఆ మాటలువిన్న తరువాతనే బ్రెజ్జి ఆ 'ఛాంపియన్ ఫ్లాట్'ను స్వంతం చేసికొన్నారట.

బ్రెజ్జి జీవితం అంతా తమాషాగా ఉంటుంది. సాహసానికి (ఒక్కొక్కప్పుడు మొండి ధైర్యానికి కూడా) ఆయన పెట్టింది పేరు. ఆయన కారు నడపటం అంటే ఆ కారు వేగం 'స్పీడ్ లిమిట్'లను అధిగమించి చాలాదూరం వెళ్లటమన్నమాట.

ఒకసారి ఆయన 'జీప్' కారులో ప్రయాణం చేస్తూ, తన ప్రయాణం ప్రతి క్షణం ఎంతో ఉల్లాసకరంగా ఉందన్నాడు. తనకు విమానంలో ప్రయాణం చేసినట్లే ఉందట.

అలా ఉంటాయ్ తారల జీవితాలు. జీవితాల చాటున అగాధాల్లాగావుండే గాథలూ.

—జాక్ కార్డిఫ్



పశ్చిమజర్మని స్టుట్‌గార్ట్‌లో పోలీసు శిక్షణ పొందుతున్న ఆడ ఎలుగుబంటి 'అల్‌ఫ్రెడ్'!

నాన్నగారి విచారం తొలగింది!





బాధ అనేది మాకు ఒక సమస్య...చూడండి మేము మీకు ఏవిధంగా సహాయపడతామో!

పరిశోధన: 'ఆస్ప్రో' యొక్క పరిశోధనా సంస్థలోని ఒక పరిశోధనా దళానికి నేను ఉపదేశకుడను. బాధను ఆపుజేయడానికి మంచి మంచి పద్ధతులను కనిపెట్టుటే మా పని. ఈ విషయమును గురించి ఏకాగ్రతతో ప్రపంచమంతటా పరిశోధనలు జరుపుతున్న అగ్రగణ్యమైన పరిశోధనా సంస్థలలో మేము ఒకరము. నొప్పిని నివారించుటకు నేడు క్రొత్త మార్గము 'ఆస్ప్రో' ఫార్ములా అని మేము తెలుసుకొన్నాము. అందుచేతనే ప్రపంచమంతటా డాక్టర్లచేతను, ఆసుపత్రులలోను ఇది వాడబడుతోంది.

బాధ అంటే ఏమిటి? మెటాబొలిక్ ఉత్పత్తులు, దేహము వాటిని తీసుకొని పోగలిగే కంటే హెచ్చు వేగములో, స్నాయువులలో కూడుకొని చేరి పోవడం వల్ల మరుగుపడిన వాపు కలుగుతుంది. దానితో నరములకు ఒత్తిడి కలిగి బాధ కలుగుతుంది.

'ఆస్ప్రో' ఎలా పనిచేస్తుంది: 'ఆస్ప్రో' దేహములో వెంటనే యిమిడి, వాపును, నరముల మీద వత్తిడిని తగ్గించి నొప్పిని వెడలగొడుతుంది.

'ఆస్ప్రో'ను ఈ వ్యాధులకు వాడండి: నొప్పి • తలనొప్పి • ఒంటినొప్పి • పంటినొప్పి • కీళ్ల నొప్పి • జ్వరముతో కూడిన జలుబు • ఫ్లూ • కీళ్ల నొప్పులతో గూడిన జ్వరము.

మోతాదు: పెద్దవారికి: రెండు బిళ్లలు. అవసరమైతే తిరిగి వేసుకోవండి. పిల్లలకు: ఒక బిళ్ల లేక మీ డాక్టరు సలహా ప్రకారము వాడండి.



'ఆస్ప్రో' నొప్పిని వెడలగొడుతుంది!

బ్రహ్మముడి
(19వ పేజీ తరువాయి)

రామయ్యగారి ఇంటిని ఆనుకొని వాళ్ళదే ఒక తోట ఉన్నది. స్వర్ణ అప్పుడప్పుడు సాయంకాలం వేళలో ఒంటరిగా తోటలోకి వస్తూంటుంది. ఒకటి, రెండు రోజులు ఈను కనిపెట్టాడంటే అవకాశం లభించక పోదు అనుకొన్నాడు.

అతడికి అట్టి అవకాశం కొద్ది రోజుల లోనే కలిగింది.

* * *

చెరకు అమ్మిన సొమ్ము సుబ్బరాజు చేతి వచ్చింది. చెరకు బాగా పండడం, ధర బాగా పెరగడం నుండి అతడికి చాలా సొమ్ము ముట్టింది. దీనితో రామయ్యగారి బాకీ తీర్చివెయ్యాలని సుబ్బరాజు ఒకరోజు సాయంత్రం తిరిగి రామయ్యగారింటికి వెళ్ళాడు. జగదాంబ హాల్లోనే ప్రత్యక్ష మయింది.

"రామయ్య లేడా ?" అంటూ అతడు లోపలి ప్రవేశించాడు.

"ఎక్కడికో వెళ్ళాడు. వచ్చే వేళ అయింది. కూర్చోండి" అన్నది జగదాంబ.

"ఇంట్లో ఎవరూ సందడి లేదేం ?" అన్నాడు సుబ్బరాజు కూర్చొంటూ.

"వదిన యథాప్రకారం వంటింట్లో ఉన్నది. స్వర్ణ మేడమీద ఉన్నది" అన్నది జగదాంబ.

జగదాంబతో ఏకాంతంగా ప్రసంగించ డానికి ఇదే అనువైన సమయం అను కొన్నాడు సుబ్బరాజు. ఒకవైపు నుండి భయం అతడిని వెనక్కి లాగుతున్నది. "ధైర్యంగా అడిగెయ్. అంతగా ఆమె గోల చేస్తే అంతకంటే నువ్వే ఎక్కువ గోల చెయ్యవచ్చును. వెంటనే అప్పు తీర్చమని రామయ్య నిర్బంధిస్తే నైకం జేబులో సిద్ధంగానే ఉన్నది" అంటూ అంతరాత్మ ఒకవైపు నుండి అతడిని ముందుకి తోస్తు న్నది.

సుబ్బరాజు ఏవిధంగా సంభాషణకి ఉపక్రమిస్తాడో అని జగదాంబ ఆతృతతో ఎదురుచూస్తున్నది. తన కలలన్నీ పగటి కలలేనా ? తన వూహాలన్నీ గాలిలో మేడ లేనా ? లేక తనకి ఇంకా మంచిరోజులు వచ్చే అదృష్టం ఉన్నదా ? ఇదే తెలియు వలసిన సమయం. ఇటువంటి అవకాశం ఇంకొకసారి కలగడం కష్టం అను కొన్నది. సుబ్బరాజు గుడ్లు అప్పజెప్పి చూస్తున్నాడే కాని అతడి నోటంట మాట బయటికి రావడంలేదు.

స్వర్ణ మేడ దిగి వచ్చింది. ఈమధ్య జగ దాంబ ఎప్పుడూ తనవైపు ఒక కన్ను వేసే ఉంచింది. తను ఎక్కడికి వెళ్ళినా, ఎవరితో మాట్లాడినా గమనిస్తూనే ఉన్నది. రాజేశ్వరరావు ఒకటి రెండుసార్లు తోటలోకి రావడం స్వర్ణ మేడమీద నుండి చూచింది. కాని జగదాంబ కావలా నుండి ఆమె తోటలోకి ఒంటరిగా వెళ్ల లేకపోయింది. ఇప్పుడు చావిట్లో సన్నివేశాన్ని స్వర్ణ చూచింది. తన తండ్రి తిరిగి వచ్చే వరకు జగదాంబ సుబ్బరాజుతో మాట్లా డుతూ కూర్చొంటుంది. తనకి ఇదే మంచి తరుణం. ఈరోజు రాజేశ్వరరావు వస్తే ఎంత బాగుండును అనుకొంటూ తోట లోకి దారితీసింది.

* * *

"ఏమిటి అలా చూస్తున్నారు?" అని చివరికి జగదాంబ ప్రశ్నించింది.

"ఆ—ఏమీలేదు. మన ఇద్దరి బ్రతు కులు ఇలా—ఇలా—వ్యర్థం కావలసిందేనా అని ఆలోచిస్తున్నాను" అన్నాడు సుబ్బరాజు.


"భగవంతుడు ఎలా నిర్ణయిస్తే అలా జరగక తప్పదు" అన్నది జగదాంబ. అతడి ధోరణి ఆమెకి బాగా నచ్చింది. తన ఆశ ఫలిస్తుందేమో అనుకొన్నది. ఉత్సాహంతో అతడివైపు చూస్తున్నది.

"అది కాదు. మనం—మనం ఇద్దరం"

"ఏమిటి మన మిద్దరం?" అన్నది జగ దాంబ సన్నని గొంతుకతో. ఆ మధుర క్షణం సమీపించబోతున్నది అనుకొన్నది. లేచి అతడికి కొస్త దగ్గరగా వచ్చింది.

కాని సుబ్బరాజుకి ఆ వాక్యం పూర్తి చేసే ధైర్యం లేకపోయింది. ఆమె తనని సమీపిస్తూంటే అతడికి ఒళ్ళు తెలియని భయం పట్టుకొన్నది. ముచ్చెమటలు పోసినై. నాలిక పిడచకట్టింది.

"మంచినీళ్లు—మంచి మంచినీళ్ళు కావాలి" అన్నాడు అతడు బొంగురుపోయిన గొంతుకలో.



జగదాంబ ఒక్క అడుగుతో ఇంట్లోకి వెళ్లింది. గ్లాసుతో నీరు తెచ్చింది.

"పుచ్చుకోండి" అంటూ సుబ్బరాజు చేతికి అందించింది. ఆమె చేతులు వణుకుతున్నై.

కాని సుబ్బరాజు చేతులు అంతకంటే వణుకుతున్నై. ఇద్దరి వణుకు చేతుల మధ్య గ్లాసు జారిపోయింది. అనుకోకుండా సుబ్బరాజుకి కొంత స్నానం అయింది.

"గ్లాసు వదిలేశావేం ?" అన్నాడు సుబ్బరాజు.

"మీరు పట్టుకోకుండా వదిలేస్తే నేనేం చేసేది?" అన్నది జగదాంబ.

"నేను పట్టుకోకుండా నువ్వు వదిలేస్తే నేనేం చేసేది ?" అన్నాడు సుబ్బరాజు. అసలు విషయం విడిచి ప్రసంగము ఈవిధంగా మారినందుకు అతడికి కొంత హాయి కల్గింది.

"పోనీ ఇంకొక గ్లాసు తెస్తానుండండి" అంటూ జగదాంబ లోనికి వెళ్లింది.

ఆమె తిరిగి వచ్చేసరికి రామయ్యగారు చావిట్లో ప్రవేశిస్తున్నారు.

ఛీ, ఛీ, ఏం బ్రతుకు" అనుకొన్నది జగదాంబ. ఈ తరుణం ఇలా వెడిపోయింది. ఇక తనకు నిరాశే మిగిలింది. ఈ క్షణంలోనే అన్నయ్య తిరిగి రావాలా ? అయినా సుబ్బరాజు ఏం మనిషి? మగవాడికి మరీ అంత భయమైతే ఎలాగ? తను అనవలసిన ఆ రెండు మాటలు గూడా అతడు పూర్తిచేస్తే ఎంత బాగుండేది? మళ్లా ఇటువంటి అవకాశం దొరకదు. దొరికినా సుబ్బరాజు ఈలోగా తన అభిప్రాయం మార్చుకోవచ్చును. తనకి ఇక విముక్తిలేదు. చనిపోయేవరకు పరాధీనం బ్రతుకు తప్పదు. విధి తనని మోసగించింది. ఆమెకు విధి పైన అందరిపైన ఎక్కడలేని కోపం వచ్చింది. అదే సమయంలో పార్వతమ్మ వంటింట్లోంచి వచ్చి "స్వర్ణా, స్వర్ణా" అని మేడవైపు పిలుస్తున్నది. కాని స్వర్ణ పలకలేదు. స్వర్ణ మేడమీద లేదన్న సంగతి తెలియగానే ఆమె ఒంటరిగా ఎక్కడికి వెళ్లిందా? అని జగదాంబకి అనుమానం కలిగింది.

* * *

స్వర్ణ తోటలో కూర్చొని పుస్తకం చదువుతోంది. ఆమె కళ్లు క్షణక్షణానికి రాజేశ్వరరావు రాకని అన్వేషిస్తున్నై. ఎండవేడిమి తగ్గి కాస్త చల్లనిగాలి అప్పుడే ప్రారంభించింది. నడివయస్సు పక్షులు ఒక్కొక్కటి గూళ్ళు చేరుకుంటున్నై. మామిడి చిగుళ్లపైన అరుణకాంతులు పడి తోటంతా ఎర్రగా ఉన్నది.

స్వర్ణ ఆశించినట్లే రాజేశ్వరరావు వచ్చాడు. "నీతో మాట్లాడాలని ఎన్ని రోజుల నుండి ప్రయత్నిస్తున్నానో తెలుసా? చివరికి ఈరోజు దర్శనం లభించింది." అంటూ ఆమె పక్కన కూర్చొన్నాడు.

"మీరు రావడం నేను గమనిస్తూనే ఉన్నాను. కాని మా అత్తయ్య నన్ను తోకలా వెంటాడుతూనే ఉన్నది. ఇప్పుడెలాగో అవకాశం దొరికింది. కాని ఆమె ఏక్షణానైనా ఇక్కడికి వస్తుంది. మళ్లా మన ఇద్దరిని చూచిందంటే చాలా ప్రమాదం" అన్నది స్వర్ణ.

రాజేశ్వరరావుకి వెంటనే ఒక ఆలోచన తట్టింది. "మనం మాట్లాడవలసిన ముఖ్యమైన సంగతులు ఉన్నై. అందుచాత నేను ఆ పొదల చాటున కూర్చొంటాను. నువ్వు పుస్తకం పట్టుకొని చదువుతున్నట్లు నటించు. మీ అత్త సైటు కాగానే 'అప్పుడు కారుమబ్బుల అలమి కొనెను' అని గట్టిగా చదువు. నేను వెంటనే అలా — అలా మాయమై పోతాను" అన్నాడు రాజేశ్వరరావు. స్వర్ణ సరే అన్నది.

రాజేశ్వరరావు పొదలచాటున కూర్చొన్నాడు. స్వర్ణ పుస్తకం పట్టుకొని అతడికి దగ్గరగా ఇటు అటు పచారు చేస్తున్నది.

"ఏమిటి విశేషాలు ? నేను వెళ్లాక ఏమైనా గొడవ జరిగిందా ?" అని అతడు అడిగాడు.

"పెద్దవాళ్ళు ఏదో మాట్లాడుకొన్నారు.



"ఓరి నీ ఇల్లు బంగారం కానూ!..."
"ఎందుకలా ఊర్కే ఆశపెడ్తావ్ ?!?"

మా అమ్మ, నాన్నగారు నన్ను పల్లెత్తు మాట అనలేదు. జగదాంబ మాత్రం నన్ను ఇరవైనాలుగు గంటలు కనిపెట్టుకొనే తిరుగుతున్నది'' అన్నది స్వర్ణ పుస్తకంలోకి చూస్తూ.

''మళ్లా ఏదైనా ఉత్తరం వచ్చిందా ?'' అని పొదలోంచి ప్రశ్న వచ్చింది.

''వచ్చింది. రేపు అతడు వస్తున్నాడట'' అని పుస్తకంలో నుండి సమాధానం వెళ్లింది.

''రేపే ?'' అన్నది పొద.

''రేపే'' అన్నది పుస్తకం.

''ఇక లాభంలేదు స్వర్ణా. నేను ఒక నిశ్చయానికి వచ్చాను. మన వివాహం జరగాలంటే ఒక్కటే మార్గం కనిపిస్తోంది. ఈ రాత్రే మనం పలాయనం చిత్తగించాలి'' అన్నాడు రాజేశ్వరరావు.

''అమ్మో, నేను రాను'' అన్నది స్వర్ణ.

''నేను చెప్పింది విను. మనం ఏ అన్నవరమో వెళ్లి అక్కడ దేవుని సాన్నిధ్యంలో పవిత్రంగా వివాహం చేసుకొందాం'' అన్నాడు రాజేశ్వరరావు.

''ఏమో బాబు. అటువంటి పనులంటే నాకు భయం'' అన్నది స్వర్ణ. ఇంతలో ఆమెకు ఏదో కన్పించగానే ''అంతట కారుమబ్బులు అలముకొనెను'' అని బిగ్గరగా చదివింది.

జగదాంబ దగ్గరికి వచ్చింది. ''ఏమిటే చేస్తున్నావ్?'' అని ప్రశ్నించింది.

''ఇదిగో, పుస్తకం చదువుకొంటున్నాను అత్తయ్యా'' అన్నది స్వర్ణ.

''ఎవరితోనూ మాట్లాడడం లేదా?'' అన్నది జగదాంబ.

''ఇక్కడ ఎవరూ లేరే'' అన్నది స్వర్ణ ఆమాయకంగా.

జగదాంబ నాలుగు వైపులా చూచింది. ఆమెకు ఎవ్వరూ కనిపించలేదు. ''నేను ఒక మగ గొంతుక స్పష్టంగా విన్నాను'' అన్నది.

స్వర్ణ నవ్వింది. ''అదా ! పుస్తకంలో సంభాషణ నేనే రెండు గొంతుకలతో చదువుతున్నాను అత్తయ్యా'' అన్నది.

''ఏదో! ఇకమీదట నువ్వు ఒంటరిగా తోటలోకి రావద్దు'' అన్నది జగదాంబ.

''అలాగే అత్తయ్యా'' అంటూ ఆమె వెంట వెళ్లింది స్వర్ణ.

* * *

రాజేశ్వరరావు తిర్నిగి తన గది చేరుకొన్నాడు. వాడెవడో రేపే వస్తాడట. ఇది ఒక చిక్కు వచ్చిపడింది అనుకొన్నాడు తనలో. స్వర్ణకి తనపైనపూర్తిగా అనురాగం ఉన్నమాట నిజం. కాని ఆమె స్వతంత్రురాలు కాదు. రేపు వాడు వచ్చి చూచి నచ్చింది అన్నాడంటే ఇంట్లోవారందరు ఆమెపైన బ్రహ్మాండమైన ఒత్తిడి తెస్తారు. అప్పుడు స్వర్ణ ఒప్పుకోక తప్పదు. లేదా ఈ బలవంతపు పెళ్లికి యిష్టంలేక ఆమె ఆత్మహత్య తలపెట్ట వచ్చును. తన ఉద్దేశం ఆమెతో ఇందాకట తోటలో కొంతవరకు చెప్పాడు. ఆమె మెత్త బడుతున్నది కూడా. ఈలోగా జగదాంబ వచ్చి వ్యవహారం పాడుచేసింది. ఇప్పుడు ఉపేక్షించదగిన సమయంకాదు. ఈ రాత్రే తను, స్వర్ణ ఎక్కడికైనా వెళ్లిపోవాలి. కాని ఈ రాత్రి ఆమెతో తిరిగి మాట్లాడడం ఎలాగ ? తీవ్రంగా ఆలోచించాడు రాజేశ్వరం. అన్ని వివరాలతో కనీసం ఒక ఉత్తరమైనా వెంటనే ఆమెకు అందజెయ్యాలి అనుకొన్నాడు. ఉత్తరంమాత్రం ఆమెకు అందడం ఎలాగ అన్నది ఒక పెద్ద సమస్య అయిపోయింది. చివరికి అతడికి ఒక మార్గం తోచింది.

స్వర్ణ గది ఏదో అతడికి తెలుసును. ఇదివరకు హేమలత అతడికి ఒకసారి వాళ్ల ఇల్లంతా చూపించింది. అది నాలుగు ఇళ్ల భవంతి. అందులో ఒకవైపు మేడ వేసి రెండు గదులు కట్టారు. మేడమీద ఎడమ చేతివైపు గది చూపించి 'ఇది స్వర్ణ గది' అని అప్పుడు హేమలత చెప్పింది. ఇప్పుడు తను ఉత్తరం వ్రాసి మళ్లా వాళ్ల తోటలో ప్రవేశించి ఉత్తరాన్ని సూటిగా కిటికీలోంచి ఆమె గదిలోకి విసిరేస్తే ఆమెకి తప్పకుండా అందుతుంది. దానితో ఆమె సమ్మతించవచ్చును. ఏదైనా ప్రయత్నం మనవంతు, ఫలితం భగవంతుని వంతు అనుకొన్నాడు.

కాగితం కలం తీసి ఉత్తరం వ్రాశాడు.

''ప్రియతమా,

ఈరోజు నీతో చెప్పబోయిన ఆ విషయము, దాని వివరాలు నీకు పూర్తిగా చెప్పకుండానే మన సంభాషణకి అంతరాయం వచ్చింది. నీ సమ్మతి నేను పొందలేదు. ఈ ఉత్తరం చదివాక నువ్వు సమ్మతిస్తావని నేను పూర్తిగా నమ్ముతున్నాను. ఈ రాత్రి మనం వెళ్లిపోవాలి. మనకి ఏమాత్రం వ్యవధిలేదు. కారణాలు నీకు తర్వాత చెప్తాను. మనం ఒకరికోసం ఒకరం నిర్దేశింపబడ్డాం. మధ్యలో ఎన్ని అవాంతరాలు వచ్చినా చివరికి మనం ఒక్కటే కాబోతున్నాము. కాబట్టి ఇప్పుడు నేను చెప్పబోయే ప్రణాళిక నువ్వు తప్పకుండా అమలు జరపాలి. ఈ రాత్రి పన్నెండు గంటలు కొట్టగానే మీ పెరటి తలుపు తీసుకొని నువ్వు రావాలి. నేను గోపన్న బండి తీసుకువచ్చి సిద్ధంగా ఉంచుతాను. ఒంటిగంటకి వచ్చే రైలులో మన ప్రయాణము. రేపు అన్నవరంలో వివాహం చేసుకొంటాం నువ్వు దేనికి భయపడవద్దు. లోకానికి వెరవవద్దు. మన ఆశయం పవిత్రమైనది. నువ్వు ఏ కారణంవల్లనైనా రాకపోతే నా శేష జీవితమంతా చీకటి అవుతుంది.

ఇట్లు,

నీ రాజు.''

ఉత్తరం ఒకసారి చదివాడు. బాగానే కుదిరింది అనుకొన్నాడు. తిరిగి రామయ్యగారి తోటలో ప్రవేశించాడు. మేడమీద కిటికీలలో నుండి వెలుతురు కనిపిస్తోంది. ఉత్తరానికి ఒక రాయి కట్టి బలంకొద్దీ ఎడమచేతివైపు కిటికీలోకి విసిరివేశాడు. అక్కడనుండి తిన్నగా గోపన్న వద్దకు వెళ్లాడు. తన బండి కట్టడానికి గోపన్న మొదట నిరాకరించాడు. కాని రాజేశ్వరరావు రెట్టింపు అద్దె ఇస్తానని ఆశ కలిగించడంతో అతడు మెత్తబడ్డాడు.

(ఇంకా వుంది)

వారఫలం

18-2-1966 శుక్రవారం మొదలు 24-2-1966 గురువారం వరకు.

మేషం : భాగస్వాములతో కలిసిచేసే వ్యాపారాల్లో నూతనావకాశాలు లభిస్తాయి. అధికారుల వలన జరుగవలసిన వ్యవహారాలు పూర్తిగా నెరవేరేవరకు నమ్మడానికి అవకాశంలేదు. వృత్తిరీత్యా చేసే ప్రయాణాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. ఉద్యోగంలో గౌరవం బాగా ఉంటుంది. శుభకార్యాల విషయంలో మీ ఆలోచనలకు అనువైన సంఘటనలు జరుగుతాయి. సాహిత్య కళారంగాల్లో మీ కృషికి యిదివరకు యేర్పడిన ఆటంకాలు తొలగిపోతాయి. కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరుగుతుంది. రాజకీయ నాయకులకు యోగవంతమైన సమయం.

స్త్రీలకు—ఆరోగ్యం ప్రస్తుతం బాగానే ఉన్నా, నిర్లక్ష్యం చేయతగదు. సాటివారిలో గౌరవం బాగా ఉంటుంది.

వృషభం: వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు చురుకుగాసాగుతాయి. వ్యాపారంలో నూతన మార్గాల ద్వారా ఆదాయం పెరుగుతుంది. వృత్తిలో మీ ఎదుట పొగడుతూ చాటున దూషించే వ్యక్తులతో వ్యవహరించవలసి వస్తుంది. కొన్ని వ్యవహారాల్లో మీరు మొగమాటాలకు లొంగిపోవడం వలన ప్రయోజనంలేని కార్యభారాన్ని వహించవలసి వస్తుంది. ఉద్యోగంలో మీ పరిస్థితి సామాన్యంగా ఉంటుంది. సంతానానికి కించిదనారోగ్యం చేయవచ్చును. బంధువుల వ్యవహారాల్లో మీరు శ్రమపడి కృషి చేసినా, నిష్ఫారం తప్పక పోవచ్చును

స్త్రీలకు—కుటుంబ కార్యక్రమాలు సామాన్యంగా ఉంటాయి. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

మిధునం : వృత్తివ్యాపారాల్లో ఆదాయం కొంచెం పెరిగినా, దానికి తగినట్లుగా వ్యయం కూడా పెరగడంవలన మీరు అదనంగా సాధించినది యేమీ ఉండకపోవచ్చును. వారం ప్రారంభంలో సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది. ఆందోళన కలిగించే వార్తలను వింటారు. ఉద్యోగంలో మీ మంచితనమే మీకు యిబ్బందిని కలిగిస్తుంది. విద్యా వైజ్ఞానిక రంగాల్లో మీ కృషికి అవరోధాలు యేర్పడతాయి. వారాంతంలో చేసే ప్రయాణాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. కుటుంబ వ్యవహారాలు యిదివరకటికంటే బాగా ఉంటాయి.

స్త్రీలకు—ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. బంధువుల వ్యవహారాల్లో మీ ప్రయత్నాలు శ్రమ మీద ఫలిస్తాయి.

కర్కాటకం: ఇంతవరకు మీకు అన్ని వ్యవహారాల్లోనుసహకరిస్తున్నవారే యిప్పుడు తటస్థంగాఉండిపోవడంవలన అనుకోని యిబ్బందిని ఎదుర్కోవలసి వస్తుంది. మీరు స్వతంగా చేసే వ్యాపారాలకంటే భాగస్వాములతో కలిసి చేసే వ్యాపారాలు లాభదాయకంగా ఉంటాయి. రావలసిన డబ్బు మీద ఆధారపడి నూతన వ్యవహారాలు ప్రారంభించడం తగదు. రాజకీయ వ్యవహారాల్లో ప్రతిపక్షాల సంచలనం పెరగడం వలన మీ కార్యక్రమాలను మార్చుకోవలసి వస్తుంది. స్వల్ప అనారోగ్యం చెయ్యగల సూచనలు ఉన్నాయి. మిత్రులకు సహాయం

స్త్రీలకు—కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరుగుతుంది. సాటివారితో మాట పట్టింపులు రావచ్చును.

సింహం : వృత్తి వ్యాపారాల్లో చాలా శ్రమమీద స్వల్పాభివృద్ధిని సాధించగలరు. వృత్తిలో కొంతమంది వ్యక్తులు మిమ్మల్ని కవ్వించి కలహ ప్రసంగం తీసికొని రావడానికి ప్రయత్నిస్తారు. ఆర్థిక వ్యవహారాలు యిదివరకటికంటె కొంచెం బాగా ఉంటాయి. ఉద్యోగంలో ముఖ్యమైన వ్యవహారాలు మీరు స్వయంగా చూడడం మంచిది. కోర్టు వ్యవహారాల్లో కొంచెం శ్రమమీద అనుకూలత లభిస్తుంది. ఆరోగ్యం ప్రస్తుతం బాగా ఉన్నా, శరీర శ్రమతో కూడిన కార్యక్రమాలు పనికిరావు. శుభకార్యాల విషయంలో అననుకూలమైన వార్తలను వింటారు.

స్త్రీలకు—కుటుంబ కార్యక్రమాలు ఒడుదుడుకులు లేకుండా నెరవేరతాయి. నూతన విషయాలను తెల్సుకొంటారు.

కన్య : గ్రహబలం అనుకూలంగాఉంది. వృత్తి వ్యాపారాల్లో యిదివరకు ఏవో కారణాలవలన ఆగిపోయిన వ్యవహారాలను యిప్పుడు లాభదాయకంగా పూర్తిచేయగలరు. వ్యాపారంలో కొత్తవారి పోటీని ఎదుర్కొని అనుకూలతను సాధించగలరు. ఆర్థికంగా మీ స్వంత వ్యవహారాలు బాగానే ఉన్నా, యితరుల నిమిత్తం శ్రమ పొందవలసి వస్తుంది. ఉద్యోగంలో కొంచెం కార్యభారం పెరుగుతుంది. కాని మీ కృషిని అధికారులు గుర్తించగలరు. ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి.

స్త్రీలకు—ఆరోగ్యం బాగానే ఉంటుంది. కార్యక్రమాల్లో ప్రముఖపాత్రను నిర్వహించగలరు.

తుల : వృత్తి వ్యాపారాల్లో ఆదాయం బాగానే ఉంటుంది. కాని, కొన్ని వ్యవహారాల్లో కార్యసాధన కోసం మీ అభిప్రాయాలు వ్యతిరేకంగా వ్యవహరించవలసి వస్తుంది. వ్యాపారంలో మీ యెదుట పొగడుతూ చాటున దూషించే వ్యక్తులతో వ్యవహరిస్తారు. సాహసముతో కూడిన వ్యవహారాల్లో యితరుల జోక్యం వలన నష్టం వస్తుంది వృత్తిరీత్యా చేసే ప్రయాణాలు కొంచెం శ్రమ మీద ఫలిస్తాయి. సాహిత్య కళారంగాల్లో మీ కృషికి అనుకోని ఆటంకాలు వస్తాయి. సాంఘిక కార్యక్రమాల్లో ప్రయోజనం గల వ్యక్తులను కల్సుకొంటారు.

స్త్రీలకు—కుటుంబ వ్యవహారాల్లో అధిక వ్యయం జరుగుతుంది. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

వృశ్చికం : మీ స్వంతపనులు సులువుగానే నెరవేరతాయి గాని యితరుల వ్యవహారాల్లో శ్రమ పొందవలసి వస్తుంది. వ్యాపారంలో మీరు యిదివరకు నిర్లక్ష్యం చేసిన వ్యవహారాలకు యిప్పుడు ప్రాముఖ్యత రావటం వలన మీరు పొందవలసిన లాభాన్ని పొందలేక పోవచ్చును. రావలసిన డబ్బుమీద ఆధారపడి నూతన వ్యాపారాలు ప్రారంభించడం తగదు. స్థిరాస్థి వ్యవహారాల్లో కొత్త సమస్యలు తలయెత్తగలవు. కుటుంబ వ్యవహారాలు బాగానే ఉంటాయి. శుభకార్యాల విషయంలో మీ ఆలోచనలకు కొంతమంది బంధువుల సహకారం లభిస్తుంది.

స్త్రీలకు—ఆరోగ్యం బాగా ఉంటుంది. సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి. ప్రయాణాలోచనలు చేస్తారు.

ధనుస్సు: వృత్తిలో మీరు యిప్పుడుచేసే ప్రయత్నాలు కొన్ని వ్యర్థమైపోయినట్లు కన్పిస్తాయి గాని వాటి ఫలితాన్ని ముమ్ముందు తప్పకుండా పొందగలరు. వ్యాపార విస్తరణ ప్రయత్నాల్లో యిదివరకు ఏర్పడిన అవరోధాలు తొలగిపోతాయి. ఆదాయం మాట ఎలాగ ఉన్నా, సమయానికి ఏదో ఒక విధంగా డబ్బు చేతికి రాగలదు. ఉద్యోగంలో అధికారుల ఆదరాభిమానాలను పొందగలరు. కోర్టు వ్యవహారాలు బాగా ఉంటాయి. సాంఘిక కార్యక్రమాలకు మార్పులు వస్తాయి. ఆరోగ్యం బాగా ఉంటుంది. అలంకార వస్తువులు కొంటారు.

స్త్రీలకు—కుటుంబ వ్యవహారాలు సంతృప్తికరంగా ఉంటాయి. సాహిత్య కళారంగాల్లో మీ కృషి రాణించగలదు

మకరం : ఈ వారం సామాన్యంగా ఉంటుంది. వృత్తి వ్యాపారాల్లో క్రమాభివృద్ధిని సాధించగలరు. భాగస్వాములతో కలిసి చేసే వ్యాపారాల్లో స్వల్ప భేదాభిప్రాయాలు రావచ్చును గాని అందువల్ల ఏ కార్యక్రమమూ ఆగిపోదు. వృత్తిలో మీకు ముమ్ముందు లాభించగల వ్యవహారాల్లో అనుకూలమైన మార్పులు వస్తాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు కొంతవరకు లాభిస్తాయి. ఉద్యోగంలో మీ పరిస్థితి యిదివరకటికంటే బాగా ఉంటుంది. ప్రయాణాలు ప్రయోజనకరంగా ఉంటాయి రాజకీయ వ్యవహారాల్లో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు.

స్త్రీలకు—ఆరోగ్యం బాగా ఉంటుంది. శుభసూచకంగా ధన వ్యయం జరుగుతుంది. పుణ్య కార్యాలు చేస్తారు.


కుంభం : మీరు క్షణంకూడా విశ్రాంతిలేకుండా ఎంతో కృషి చేస్తేనే గాని ఏ వ్యవహారాన్ని సాధించలేరు. రావలసిన డబ్బు సమయానికి అందక పోవడం వలన లాభించే వ్యవహారాలను కూడా వదులుకోవలసి వస్తుంది. వృత్తిలో కొత్తవారితో పోటీ ఏర్పడడం వలన తరచుగా మీ కార్యక్రమాలను మార్చుకోవలసి వస్తుంది. నూతన వ్యాపారాలు ప్రారంభించడానికి యిది సమయంకాదు. వ్యాపారరీత్యా చేసే ప్రయాణాలు కొంచెం శ్రమ మీద ఫలిస్తాయి. ఆరోగ్యం ప్రస్తుతం బాగానే ఉన్నా, శరీర శ్రమతో కూడిన కార్యక్రమాలు పనికిరావు. సజ్జన సాంగత్యం లభిస్తుంది.

స్త్రీలకు—కుటుంబ కార్యక్రమాలకు మార్పులు వస్తాయి. బంధువుల వ్యవహారాల్లో గౌరవం బాగా ఉంటుంది.

మీనం: అధికారులవలన జరగవలసిన వ్యవహారాల్లో కొత్త సమస్యలు తలయెత్తడం వలన మిగిలిన కార్యక్రమాలను మార్చుకోవలసి వస్తుంది. వ్యాపారంలో ఎవరినీ విశేషంగా నమ్మి వ్యవహరించడం మంచిదికాదు. వృత్తిలో మీ తాలూకు వస్తువులు సాయం ప్రమాదం ఉంది. వారం ప్రారంభంలో సాహసముతో కూడిన వ్యవహారాలు కొంతవరకు లాభించగలవు. ఉద్యోగంలో మీరు చేయవలసిన ముఖ్యమైన నిర్ణయాలు వాయిదా వేయడం మంచిది. స్వల్ప అనారోగ్యం చేయగల సూచనలు ఉన్నాయి. దైవకార్యాలు నెరవేరతాయి.

స్త్రీలకు—ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. సాంఘిక కార్యక్రమాల్లో ప్రముఖపాత్రను నిర్వహించగలరు.

—మహేష్ ●



CBTH-2 A TEL



బాలచంద్రుడ్ని అడవులకి పంపేస్తున్న బ్రహ్మనాయుడు

పల్నాటి యుద్ధం

పౌరుషప్రతాపాలకు ఆంధ్రజాతి మరొక పేరు. దానికి విశిష్టమైన చరిత్ర ఉంది. ఒక మహోన్నత దశ అనుభవించింది. ఆంధ్ర రాజుల విజయశంఖారావాలతో తెలుగుదేశపు నాలుగు మూలల విజయపతాకాలు రెపరెపలాడాయి. తెలుగు యోధుల వీరగాథలతో కవుల ఘంటాలు ఒరవడి దిద్దుకున్నాయి. తెలుగు ఉలుల అద్భుతస్పర్శతో నల్ల బండలు నవ్వుకున్నాయి.

రత్నసింహాసనాలు అంతరించాయి. రాజులు అస్తమించారు. పట్టణాలు, కట్టడాలు కాలగర్భంలో కలిసిపోయాయి. సాహిత్యంలో నిలిచిపోయిన గాథలు, వీరరక్తంతో తడిసిపోయిన యుద్ధభూములు: కొన ఊపిరితో ఉన్న శిథిలాలు మనకు చరిత్రాధారాలు.

అదేవిధంగా ఎనిమిది వందల సంవత్సరాల చీకటి చాటున మరుగుపడిందే పల్నాటి వీరగాథ.

ఈనాడు మనకు అక్కడ కనిపించేది నాగులేరు, నల్లబండలు. కానీ ఆ బండల చాటున అణగిపోయిన వీరుల గుండెల చప్పుడు వినిపిస్తుంది. పల్నాటి ముత్తయిదువుల నల్లపూసలు కబళించిన నాగులేరు యింకా బుసపెడుతూనే యున్నది. బాలచంద్రుని కత్తి కడిగిన గంగధార మనవైపు జాలిగా చూస్తున్నట్టుంటుంది. తను నమ్మిన సిద్ధాంత విజయానికి జీవితాంతం పౌరుషంతో పోరాడి చరిత్రలో నిలిచిపోయిన నాయకురాలు నాగమ్మ కనుమ యింకా కనిపిస్తూనే యున్నది. బాలచంద్రుని శౌర్యం విని ఉప్పొంగని తెలుగు బిడ్డ, మాంచాల త్యాగానికి గర్వించని వీరవనిత తెలుగుగడ్డపై లేరు. పల్నాటి యోధుల పదును కత్తులకు బలైపోయిన కార్యమపూడి యుద్ధరంగం చూస్తుంటే ఈనాటికీ తెలుగువారి గుండె కలుక్కుమంటుంది.

'పల్నాటియుద్ధం' చిత్రం వివరాలు

నిర్మాణం: శ్రీ అనురాధా ఫిలింస్.

నిర్మాతలు: శ్రీయుతులు టి. హనుమంతరావు, వై. లక్ష్మయ్యచౌదరి, డి. సూర్యనారాయణ.

దర్శకత్వం: శ్రీ జి. రామినీడు,

రచన: శ్రీ సదాశివబ్రహ్మం.

పాటలు, పద్యాలు: కీర్తిశేషులు మల్లాది రామకృష్ణశాస్త్రి.

ఛాయాగ్రహణం: శ్రీ పి. నాగేశ్వరరావు.

సంగీతం: శ్రీ ఎస్. రాజేశ్వరరావు.

విడుదల: పూర్ణాపిక్చర్స్.

నటీనటులు: ఎన్. టి. రామారావు, గుమ్మడి, కాంతారావు, రాజనాల, ముక్కామల, బాలయ్య, మిక్కిలినేని, కె. వి. ఎస్. శర్మ, హరనాథ్, భానుమతి, జమున, అంజలి, వాసంతి, హేమలత, ఛాయాదేవి.

పల్నాటి చరిత్రకు మూలపురుషుడు అనుగురాజు. ఇతడు హైహయ వంశజుడు. చేది దేశము నుండి క్రీ. శ. పండ్రెండవ శతాబ్దమున ఆంధ్ర దేశమున స్థిరపడ్డాడు. ఇద్దరు భార్యలున్నా అతనికి సంతానము లేదు. ఇలా ఉండగా చందవోలు రాజుతో అనుగురాజుకు పోరు సంభవించింది. ఆ యుద్ధంలో చందవోలు మహారాజు ఓడిపోయి తన కుమార్తె మైలమాదేవిని మూడవ కళత్రంగా అనుగురాజుకిచ్చి వివాహం చేసాడు.

ఈ వివాహానంతరం కొంతకాలానికి మైలమాదేవికి నలగామరాజు—భూరమాదేవికి కామరాజు, నరసింహరాజు, ఘట్టిరాజు, పెరుమాళ్ళరాజు—వీర విద్యాదేవికి చినమలి, పెదమలిదేవరాజులు జన్మించారు. కొడుకులంతా బాల్యదశలో ఉండగానే రాచపుండు పుట్టి అనుగురాజునకు అవసానదశ ముంచుకొచ్చింది. మహామంత్రి దొడ్డనాయుడు కూడ పెద్దవాడైపోయాడు. అందుచేత తన బిడ్డల భవిష్యత్తు, పల్నాటి రాజ్యభారం బ్రహ్మనాయునిపై యుంచి అనుగురాజు కన్నుమూసాడు.





ఐతాంబ   బాలచంద్రుడు   సబ్బాయి   మాంచాల

పల్నాటి వీరులు

పల్నాటి వీరుల తొలి ప్రస్తావన మనకు కనిపించేది శ్రీనాథుని క్రీడాభిరామంలో.

"కోలదావున ద్రిక్కటి గూడియున్న
గచ్చువేసిన చిత్రంపు గద్దె పలక
వ్రాసినారదె చూడరా వైశ్యరాజ
శిల బ్రహ్మాది వీర నాసీర చరిత."

అని శ్రీనాథుడు పల్నాటివీరుల కొరకు కోవెల, దానిలో గచ్చు చిత్రపు గద్దె పలకమీద పల్నాటి వీరులచరితం వ్రాసి ఉండడం మొదలయిన వివరాలు తెలిపాడు.

పల్నాటియుద్ధానికి కారణాలు ముఖ్యంగా మూడని శ్రీనాథుడు క్రీడాభిరామంలో తెలిపాడు.

"ఆరువెల్లి నాయురాలి దుర్మంత్రంబు,
కోడిపోరు, చాపకూటి కుదువు,
ప్రథమ కారణములు పల్నాటి యేకాంగ
వీర పురుష సంప్రహారమునకు."

ఏదో దాయాద కలహంగా కనిపించే ఈ పోరాటాన్ని గొప్ప సంగ్రహారంగా భావించడం, ఆ వీరులకు ఓరుగల్లులో దేవాలయం, అక్కడ కుడ్యాలపై వారి చరిత్ర లిఖించడం, బుర్ర కథ కూడా చెప్పడం—మొదలయిన వాటిని పరిశీలించగా ఇది కేవలం రాజకీయంగా మాత్రమేకాక తదితరంగా ప్రాధాన్యం వహించిఉంటుందని భావించవలసివుంది. ఆ యుద్ధ కారణాలు సంఘ సంస్కారం, మత ప్రచారం మొదలయినవి. జాతి కుల భేదం లేని చాపకూడు, సంఘసంస్కారానికి ఆనాడూ, ఈనాడూ కూడ బాహ్య చిహ్నమే. అలాటి సంస్కారాన్ని సాగించిన బ్రహ్మనాయునిపై అప్పటి సంస్కార ప్రతికూలాలు కత్తి కట్టడంలో ఆశ్చర్యంలేదు.

కాకతీయరాజులు సంఘ సంస్కరణం పట్ల ఆదరం కలవారు గనుక అలాటి ఏకాంగ వీరులకు గుడి కట్టించడం సహజమే. క్రీడాభిరామానికి మూలమని చెప్పే ప్రేమాభిరామం రచించిన రావిపాటి త్రిపురాంతకుడు ప్రతాపరుద్ర చక్రవర్తి కాలంలో 1295—1326లో వున్న వాడు. అప్పటికే పల్నాటి వీరులకు అంత ప్రచారం ఉందన్నప్పుడు ఆ యుద్ధం కనీసం ఒకటి రెండు తరాల క్రిందయినా జరిగి ఉండాలి. రుద్రమదేవికాలంలోనో గణపతిదేవుని కాలంలోనో ఇది జరిగి నట్టు చరిత్రాధారాలు స్పష్టంగా లేవు. కనుక శ్రీ అక్కిరాజు ఉమాకాంతంగారు అన్నట్టు ఇది 1172లో జరిగిందనే అనుకుందాము. రాజకీయ చరిత్రకారులు ఏమన్నా,సంఘసంస్కరణ వాంఛించే మనం కాకతీయ చక్రవర్తులలాగ పల్నాటివీరులకు సముచితస్థానం ఇవ్వడం కద్దు.

మంత్రివాదులు చిన్నవార్తై నందున వీరవిద్యాలదేవి సహాగమనం చేయలేదు. మిగిలిన యుద్ధరు రాజులు పతి ననుసరించారు.

మైలమాదేవి కుమారుడు, జ్యేష్ఠపుత్రుడు అయిన నలగామరాజుని పెంచి పెద్దచేసి పల్నాటి రాజ్యానికి పట్టాభిషిక్తుణ్ణి చేసాడు బ్రహ్మనాయుడు. బ్రహ్మనాయుని మంత్రిత్వంలో, వీరవిద్యాలదేవి అన్నగారైన కొమ్మరాజు సర్వసైన్యాధిపత్యంలో పల్నాడు సుభిక్షంగా యుండేది. నరసింహరాజు నలగామరాజుకు బావటగా యుండేవాడు. నలగామరాజుకు ఒక్కగా నొక్క ముద్దులబిడ్డ పేరిందేవి. ఆమె చిన్ననాడే తల్లిని పోగొట్టుకున్నది.


అనుగురాజు కుమారుణ్ణి పెంచి పెద్దచేసినవాడు బ్రహ్మనాయుడు. ఈయన దేవర్ల వంశస్థుడు. దొడ్డనాయుని కుమారుడు. ఈ వీర చరిత్రకు మూలపురుషుడు. శాంతిప్రియుడు. ఈనాడు ప్రపంచమంతా ముక్తకంఠంతో కాంక్షించే శాంతి, సహజీవనాలకు బ్రహ్మనాయుడు ఎనిమిది వందల సంవత్సరాలనాడు పొంది ప్రస్తావన చేసాడు.

బ్రహ్మనాయునికి బహుకాలంగా సంతానంలేదు. ఆయన సతీమణి ఐతాంబ పూజలు ఫలించి, చెన్నకేశవుని దయకలిగి ఆమె కడుపు పండింది. వెలిసిపున్నరోజు ఆమెకు పండంటి బిడ్డ పుట్టాడు. మేనమామ కన్నమనాయుడు అతనికి బాలచంద్రుడని నామకరణం చేయమని సూచించాడు. ప్రజలంతా "భళి" అన్నారు.

రాజమందిరంలో నలగామరాజు తమ్ముడు నరసింహరాజుతో ముచ్చటిస్తుండగా కోమరాజు ఈ వార్త తెలియజేశాడు. రాజమాత వీరవిద్యాలదేవి స్వయంగా కానుకలు తీసుకుపోవడం సముచితమని మహారాజుకు సూచించగా, మహారాజే అందుకు సిద్ధమయ్యాడు. బ్రహ్మనాయుడంటే వారికి ఎనలేని కృతజ్ఞతాభావం. బ్రహ్మనాయునికి కానుకలందజేశాక భోజనానంతరం ముచ్చట్లలో బ్రహ్మనాయుడు రేఖాంబతో, చెన్నకేశవుని సాక్షిగా ఆమెకు కుమార్తె కలిగితే తన కుమారుని కిచ్చి వివాహం జరిపించగలనని ప్రమాణం చేశాడు.

జ్యోతిష్కులు బాలచంద్రుని జాతకం గురించి చెప్పినా, అతనివల్ల యుద్ధం రాగలదన్నీ, మారణహోమం జరుగగలదనీ, అతను వీరాధి వీరుడని కీర్తి గడించగలడని చెప్పారు. బ్రహ్మనాయుడు ఆ మాటలు

—రామచంద్ర



కంగారు పడకు! అది ఆడపిల్ల పేరు కాదు! మధుర పానీయం!

ఎంబ్రోసియా


అన్నివేళలా అందరూ వాడతగిన రుచికర పండ్లరస పానీయం!

రిజిష్టరు. నం 2174 + స్థాపితము 1938.

అసలు బంగారు రేకు కవరింగు చేయబడిన

శ్రీ స్వదేశి ఆభరణములు

అందమునకు + గ్యారంటీకి మా ప్రత్యేకత



కేటలాగు ఉచితం.

శ్రీ స్వదేశి గోల్డు కవరింగు వర్క్సు

H.O. చిలకలపూడి P.O. — కృష్ణాజిల్లా.

పండిత డి. గోపాలాచార్యులవారి

జీవామృతం

ఆరోగ్యానికి బలానికి

ఆయుర్వేదాశ్రమం (ప్రైవేట్) లిమిటెడ్

మదరాసు-17

దగ్గు నివారిణి తిరగపెట్టకుండా దగ్గును యిప్పుడే నిర్మూలించండి. ఖరీదు రు. 157-15 ట్రయల్ రు 12-13 పై.

చెవుడు పూర్తికోర్సుద్వారా చెవుడు పూర్తిగా నయమగును. పూర్తి కోర్సు రు. 147-15. ట్రయల్ రు. 17-97 పై.


కంటిలోని పొర పక్వమైనా, కాకపోయినా ఆపరేషన్ లేకుండా రు. 87-97 పైసలకు త్వరిత నయం చేయబడును.

జాబులు ఇంగ్లీషులో వ్రాయండి.

DR. SHERMAN, F C. S.
181, R. N .Guha Road, Calcutta-28.

50 సంవత్సరముల ఖ్యాతిగల

దృఢమైన వస్సా పిస్టల్ (Regd)



లైసెన్సు అవసరంలేదు. నాటకములకు, సినిమాలకు మరియు ఆత్మ రక్షణకు యీ పిస్టల్ చాల ఉపయోగకరమైనది.

లిటిల్ చీఫ్ 6 షాట్లు రు. 25/-

లిటిల్ చీఫ్ 50 షాట్లు రు. 25/-


లైఫ్-టైమ్ గ్యారంటి గలది. 50 షాట్లు ఉచితం. 6 షాట్ల పిస్టలుకు ప్రతి 100 షాట్లకు రు. 10/- అదనం. 50 షాట్ల పిస్టలుకు ప్రతి 100 షాట్లకు రు. 4/-అదనం. లెదర్ కేస్ రు. 5/- పోస్టేజి ఉచితం. ఇంగ్లీషులో మాత్రమే వ్రాయవలెను.

VASA WATCH CO,

163, (AM) Bhuleshwar, Bombay—2.

మూలికా ప్రభావం!

మూలికలు రోగనివారణకొరకే ప్రకృతిలో సృష్టించబడ్డాయి! ఎట్టి రకపు 'మూలవ్యాధి' అయినను, ఒకేఒక మోతాదుతోను; ఏ రకపు 'ఉబ్బస వ్యాధి' అయినను 13 మోతాదులతోను; ఎంతకాలమునుండిఉన్న 'మధు మేహం' అయినా 15 మోతాదులతోను, మూలికాదివ్యౌషధము లచేనివారణ. ఏవ్యాధికైననూ, వ్యాధివివరములతో రు15/- లుపంపిన, పూర్తి ఔషధము పొందగలరు. శ్రీ సాయి రిలీఫ్ సర్వీస్, కాకినాడ—1



పుష్పము మీ అదృష్టం చెప్పగలదు

మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవుచున్నది, మీ సరియైన చర్యను గురించిన్నీ మీరు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోసుకార్డుపైన మీకు ఇష్టమగు ఒక పుష్పము పేరున్నూ, మీరు వ్రాయు తేదీ, వేళవివరములున్నూ, మీ సరియైన చిరునామానూ, వెంటనే వ్రాసిపంపండి. జ్యోతిష శాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి, మీరు కార్డు వ్రాసినతేదీ లగాయతు 12 మాసములలోను మీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవితమార్గము, ఏ వ్యవహారములో మీకు జయము కలుగునో, ఉద్యోగం విషయంలో మంచిచెడ్డలు, మార్పులు, ఆరోగ్యవిషయము, పరదేశగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, నిధినిక్షేపములు, లాటరీ, ఆకస్మిక ద్రవ్యలాభము మొదలగువానిని గురించి స్పష్టముగా మాసవారీగా వ్రాసి రు. 1.25 పై. లకు మాత్రము వి. పి. గా పంపగలము. (వి. పి. ఛార్జీలు ప్రత్యేకం) దుష్ట గ్రహములేవైనా ఉన్నయెడల శాంతిచేయు విధానం కూడా తెలుపగలము. వివరములు మా పూచీపై పంపబడును. మేము పంపిన భోగట్టా మీకు తృప్తిగా లేనియెడల పైకము వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించండి. అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

PT. DEV DUTT SHASTRI, RAJ JYOTSHI (A. W. P.)
P. O. BEAS (Amritsar.)

రచయితలకు మనవి

మా కార్యాలయం చేరే ప్రతిరచనతోనూ దానిరచయిత గాని, రచయిత్రిగాని అది తమ స్వంతరచనేననీ, దేనికీ అనుకరణ కాదనీ హామీ వ్రాసి పంపాలి. ఇటువంటి హామీలేని రచనలను ప్రచురణకి స్వీకరించలేము.

సంపాదకుడు
ఆంధ్రసచిత్రవారపత్రిక



కన్నమదాసు నరసింహరాజు పేరిందేవి అలరాజు

వల్ల కలతచెందాడు. కన్నమనాయుడూ ప్రమాదాన్ని శంకించి ఆయనను అనుసరిస్తూనే ఉన్నాడు.

తను నమ్మిన సత్యాన్ని విసర్జించడమా! లేక తన సిద్ధాంతాలకోసం బిడ్డను బొలిపెట్టడమా! లేకలేక కలిగిన తన గారాబుపట్టి వలన దేశం నాశనమవుతుందని విని ఆ పితృహృదయం విలపించింది. తన ఏకాంత మందిరంలో ఒంటరిగా కూర్చుని మూగవేదన ననుభవించాడు. చివరకు తలారులను పిలిచి బిడ్డను మూడవకంటి వానికి తెలియకుండా వధించమని ఆజ్ఞాపించాడు. వంద మామిళ్లా మెరిసిపోతున్న అడ్డాలలో బిడ్డడ్ని వధించడానికి తలారులకు సైతం మనస్కరించలేదు. పిడుగుపాటుగా ఎక్కడినుండో వచ్చి బాలుడి మేనమామ కన్నమనాయుడు ప్రమాదాన్ని తప్పించి బాలుడ్ని తీసుకు గొల్లపల్లెకు వెళ్ళి, యాదవ చంద్రమునకు ఆ బిడ్డడ్ని అప్పగించి పెంచి పెద్దచేసేందుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశాడు.

అడ్డాలలో బిడ్డడు అంతర్ధానమయేసరికి అయితాంబ గుండె పగిలినట్టు ఏడ్చింది. భర్తతో మొర పెట్టుకున్నది. రాజకుటుంబమంతా ఆ వార్త విని బ్రహ్మన్నను చూడవచ్చారు. సర్వసేనాని కోమ రాజుతో యువరాజు నరసింహరాజు "మామయ్యగారూ! ఈ ద్రోహం తలపెట్టిన ఘాతుకుల్ని పట్టి వారి తలలు నరికి కోటగుమ్మానికి కట్టండి.'" అని ఆదేశించాడు. బ్రహ్మన్న హృదయంలో ఈమాట కలుక్కుమంది. ఆవేశంతో "నరసింహా" అని పొలికేక పెట్టాడు.

అంతలోనే ఒక వార్తాహరుడు, "నాగులేరు పొంగి గ్రామాల మీదపడి ఏళ్ళూ కోళ్ళూ ఏకంచేస్తూంది. పశువులు పక్షులు పిల్లలు పెద్దలు వరదలో పడి కొట్టుకు పోతున్నారు" అని తెలియజేశాడు. నలగామరాజు, సర్వసేనాని కోమరాజు ధనాగారాలు, ధాన్యాగారాలు తెరచి బాధితులకు వలసిన సదుపాయాలు సమకూర్చమన్నారు. బ్రహ్మనాయుడు ఆ ఏర్పాట్లు తానే గావించేందుకు ప్రయాణమయాడు. కొడుకు పోయిన శోకంలో ఈ కార్యభారం వహించవలదని అందరూ చెప్పారు. "పోయిన వారికోసం వున్నవారిని పోగొట్టుకోలేం. ఈ దేశమే నా ప్రాణం. ఈ ప్రజలే నా సర్వస్వం. వారికోసం నా కడపటి రక్తపుబిందువు కూడా ధారబోస్తాను" అంటూ ఆయనే బయలు దేరాడు.

ఆకాశం చిల్లిపడ్డట్టు కుంభవృష్టి కురుస్తుండగా **వాగులు వంకలూ పొంగి నాగులేరులో కలిసిపోయాయి.**

సినిమా కథ

ఉవ్వెత్తున పొంగి గ్రామాలకు గ్రామాలను ముంచి వేస్తుంటే స్త్రీల ఆర్తనాదాలు, శిశువుల రోదన, భూమ్యాకాశాలను బ్రద్దలు చేసాయి. కొమ్మరాజు, కన్నమనాయుడు, బ్రహ్మనాయుడు వారిని ఓదార్చి ధైర్యం చెప్పి, నిరాశ్రయులకు ఆశ్రయం కల్పించారు. శరణార్థుల సంఖ్య అధికం కావడంతో వసతికై కోవెలను సైతం వినియోగపర్చమని బ్రహ్మనాయుడు ఆదేశించాడు. సర్వ మతాలవారికి చాపకూడు ఏర్పాటు చేసారు. ఆవిధంగా సనాతనులతో తగువు వచ్చింది. వివిధ కులాలకు చెందిన ఎనమండుగురు పసివాళ్లను వెంటబెట్టుకుని బ్రహ్మన్న అయితాంబ చెంతకు వెళ్లాడు. వారిలో పోయిన బిడ్డ రూపాన్ని చూడ మంటూ వూరడిల్లమన్నాడు.

బ్రహ్మన్న మంత్రి హరిజనులను దేవాలయాలలో ప్రవేశపెట్టడం సహా సంక్తి భోజనాలు పెట్టించడం ధర్మచ్యుతి అని ఆయనను నిరోధించబోయాడు గోపన్నమంత్రి. అయితే శక్తి చాలలేదు.' 'బ్రహ్మన్న మంత్రీ! శైవులనవమానించి నీవు బ్రతికి పోలేవు. ప్రళయకాల రుద్రుని కోపాగ్ని జ్వాలలకు నీవూ నీ రాజ్యం దగ్ధమై పోగలదు. ఈ అవమానానికి ప్రతీకారం తీర్చుకుంటాను" అంటూ వెళ్ళిపోయాడు.

ఆరవల్లి నాగమాంబ గురజాలసీమలో చిట్లగామాలపాడు నివాసిని. అసాధారణ ప్రజ్ఞావంతురాలు. గోపన్న మంత్రి గురుత్వంలో సామదాన భేద దండోపాయ విద్యలన్నీ నేర్చుకున్నది. ఆమె తండ్రి రామిరెడ్డి బ్రహ్మన్న సేవకులవల్ల గాయపడి మరణించాడు. బ్రహ్మన్నపై ప్రతీకారం తీర్చుకునేందుకు కొడుకు లేడేయని విలపిస్తూ మరణించాడు. ఆమె తానే కొడుకై ప్రతీకారం తీర్చుకోగల నన్నది. కాని నాగమ్మలో భగవద్భక్తి ఎక్కువై ఈ వూహ మరచింది.

బ్రహ్మన్నచే పరాభవించబడిన గోపన్న మంత్రి, ముఖ్యులైన కొందరు వీరశైవుల్ని వెంటబెట్టుకుని నాగమ్మవద్దకు వెళ్ళి "గురుదక్షిణకోరి వచ్చానమ్మా!" అన్నాడు.

"ఏమిటి ఆజ్ఞాపించండి" అంది ఆమె.

"పల్నాటిలో శైవ మతం నామరూపాలులేకుండా పోతూంది. దీనికంతటికీ కారకుడైన బ్రహ్మన్నను పదవీభ్రష్టుడ్ని చేయడం, శైవమతాన్ని పునరుద్ధరించడమే, నీవు నా కీయవలసిన గురుదక్షిణ" అన్నాడు అతని ప్రేరేపణతోస్తానని ఆమె శపథం చేసింది.

నాగమాంబ నలగామరాజువద్దకు బ్రహ్మన్న లేని సమయంలో వెళ్ళి అతని తండ్రి అనుగురాజు తన కిచ్చిన దాన పత్రాన్ని చూపింది. ఆమె అనుగురాజును బెబ్బులివాతనుండి కాపాడినందుకు, యుక్తరత్రా ఎన్నో విధాల సహాయం చేసినందుకు మూడు దినాలపాటు పలనాడును పరిపాలించేందుకు వర మిచ్చినట్లు ఆ పత్రంలో వ్రాసియున్నది. నలగామరాజు తండ్రి ఆజ్ఞానుసరించి ఆమెకు సింహాసన మిచ్చేందుకు సమ్మతించాడు. ఆమె తనకు రాజముద్రికలిస్తే చాలంది. ఆ రాజముద్రికలను తన నమ్మినబంటు వీరభద్రునకిచ్చి, రాజభటుల సహాయంతో వైష్ణవుల ఇళ్ళు కొల్ల గొట్టించింది. వైష్ణవులు బ్రహ్మన్నవద్ద మొరపెట్టుకోగా ఆయన రాజదర్బారుకువెళ్ళివిచారణ జరుగగలదన్నాడు.

వీరభద్రుడు కొల్లగొట్టి తెచ్చిన ధనాన్ని సభ భవనంలో పోయించింది నాగమ్మ. అతితెలివి వస్త్రా... బుద్ధితో బ్రహ్మన్న వైష్ణవులకు విలువైన కానుకలిచ్చారని ఆరోపణ చేసింది. కొమ్మరాజు దోపిడీ గురించి విని మహారాజును అడుగగా నాగమ్మ ఆయనను పరాభవించి పంపింది. బ్రహ్మన్న, కొమ్మరాజు కుతంత్రాలు పన్నుతూ మహారాజు ఎల్లకాలమూ తమ చేతుల్లో కీలుబొమ్మలుగా ఉండాలని నారభిలషిస్తున్నట్లు ఆమె విశదపరచగామహారాజు చకితుడై, ఆమెను రహస్య మందిరంలో సమాలోచనలకై ఆహ్వానించాడు. పొరుగు రాజ్యాధిపతుల్లో వ్యతిరేకత కలిగించేందుకు వర్ణ సంకరం చేయిస్తున్నాడనీ, సవతి తమ్ముడ్ని గద్దె కెక్కించాలని రాజమాతతో కుమ్మక్కయి వ్యవహరిస్తున్నాడనే విషం నూరిపోసి, ఆత్మ రక్షణ చేసుకొమ్మని మహారాజును ఆమె హెచ్చరించింది.

"నాగమ్మగారూ మమ్మల్ని యిట్టి అయోమయ స్థితిలో విడిచిపెట్టివెళ్ళడం న్యాయంకాదు" అంటూ ప్రాధేయపడ్డారు నలగామరాజు, నరసింహరాజు. సభా మండలికి బ్రహ్మన్న ఏతెంచినట్లు ప్రతీహారి చెప్పగా ఆయనను తామెదిరించి మాట్లాడలేమనీ అందువల్ల సమయోచితంగా సమాధానం చెప్పవలసిందనీ వారామెను కోరారు.

సభా మండలిలో బ్రహ్మన్న మహారాజునుదోపిడీ గురించి అడిగాడు. నాగమ్మ బదులుచెప్పి బ్రహ్మన్నను ఎత్తి పొడిచింది. తన రాజభక్తినే శంకిస్తూ ఆమె ప్రసంగిస్తూండగా మహారాజు మిన్నకుండి అతన్ని దిగాలు పడేట్టు చేసింది. ఇలా ... చేయలేనంటూ" పదవీ త్యాగం చేసి ...

సినిమా కథ


వీర విద్యలదేవి పుత్రులు మలిదేవాదులపై హత్యా ప్రయత్నం జరిగింది. బ్రహ్మన్నమంత్రితో చెప్పవద్దని అడిగేందుకు, ఈ హత్యా ప్రయత్నం గురించి ప్రస్తావించేందుకు రాజమాత మహారాజు వద్దకు వెళ్ళింది. మహారాజు సమక్షంలో వీర విద్యల దేవిని స్వైతం నాగమ్మ అవమానించింది. మహారాజు నాగమ్మనే సమర్థించాడు. ఆ రాజ్యంలో తన బిడ్డలకు న్యాయం జరుగదనీ, తమకు ఇవ్వ దలచుకున్నది ఇమ్మనీ ఆమె మహారాజును అడిగింది. మాచర్ల రాజధానిగా దానికి చెందిన రాజ భాగాన్ని ఏలుకొమ్మని పంపకం నిర్ణయించాడు మహారాజు.

బ్రహ్మన్న, "ఈ పల్నాడు బ్రద్దలు కావడానికి నేనంగీకరించను. ఆనాడు పూజ్యులైన అనుగురాజు గారికిచ్చిన మాటకోసం ఈ పల్నాటి సీమను అఖండంగాను, ఆదర్శవంతంగాను తీర్చిదిద్దాలని ఇన్నేళ్ళుగా చేసిన తపస్సంతా వృథా చేస్తారా అమ్మా" అంటూ వాపోయాడు. ఆమె తనబిడ్డలను కూడా నలగామ నరసింహులను సాకినట్లుగానే సాకి ప్రయోజకులను చేయుమని ఆయనను అడిగింది. ఆయన ఎట్టకేలకు సమ్మతించాడు.

నాగమ్మ నరసింహరాజుకుగల రాజ్య కాంక్షను గుర్తించి అతన్ని పలనాటికి ప్రభువును చేయగలనని ఆశ పెట్టింది. దానితో అతడు నాగమ్మ చేతిలో పేష్వా అయ్యాడు.

మలిదేవాదులు సపరివారంగా మాచర్ల చేరి ఒక మహానగరాన్ని నిర్మించుకొని వైభవంగా ఉండగా మలిదేవునికి కళ్యాణపురాధీశ్వరుని కుమార్తెతో వివాహం నిశ్చయం చేసాడు బ్రహ్మనాయుడు. ఈవార్త నలగామరాజుకు తెలియ జేసేందుకు, ఆయనకు ఆహ్వానమందజేసేందుకు సర్వసేనాని కొమ్మరాజు కుమారుడు అలరాజును పంపారు.

(సశేషం)



నాగమ్మకి అధికారం ఇస్తున్న నలగామరాజు.

సినిమా వార్తలు

'లోగుట్టు పెరుమాళ్ళ కెరుక' చిత్రం పూర్తి

గౌరీ ప్రొడక్షన్సువారు 'లోగుట్టు పెరుమాళ్ళ కెరుక' చిత్రం పూర్తి చేశారు. దీనికి మూలకథ మళయాళ చిత్రం 'సర్పకయు.'

ఈ చిత్రంలో శోభన్‌బాబు, రాజశ్రీ నాయికా నాయకులు. ఇంకా గుమ్మడి, పద్మనాభం, అల్లు రామలింగయ్య, కె. వి. ఎస్. శర్మ, పేకేటి, గీతాంజలి, కళ్యాణి మొదలగువారు నటించారు. ఈ చిత్రానికి రచన—పీటూరి. సంగీతం—కోదండపాణి, (నూతన) దర్శకుడు— శ్రీ దాస్. నిర్వహణ—యస్. భావనారాయణ.

రవీంద్ర ఆర్ట్సు ప్రొడక్షన్సు

రవీంద్ర ఆర్ట్సు ప్రొడక్షన్సువారి ద్వితీయ కానుకగా సాంఘిక చిత్రాన్ని నిర్మించడానికి కావలసిన సన్నాహాలు చేస్తున్నారు.

ఇంతవరకు యన్. టి. రామారావు, అంజలీదేవి, కాంచనలను ఎన్నుకున్నారు. మిగతా నటీ నటుల ఎన్నిక ప్రస్తుతం చేస్తున్నారు.

సంభాషణలు — ఆచార్య ఆత్రేయ వ్రాస్తున్నారు. పాటలు—దాశరధి, దేవులపల్లి కృష్ణశాస్త్రి వ్రాస్తున్నారు. సంగీతం టి. చలపతిరావు కూరుస్తారు. నిర్మాత— డి. వి. రెడ్డి, దర్శకుడు — మధుసూధనరావు.

ఫిబ్రవరిలోనే విజయా—వాహినీ స్టూడియోలో సెట్సుపైకి వెళ్తారు.

'పాదుకా పట్టాభిషేకం'

అమరావతి చిత్రవారి 'పాదుకా పట్టాభిషేకం' చిత్రం షూటింగ్ ఈ మధ్య శ్యామలా స్టూడియోలో జరిగింది. గుహుడి రాజ్యంలో రామ, లక్ష్మణ, సీతలకు:

'వినరయ్యా! శ్రీరాముని గాథ....

కనరయా! రఘురాముని లీల!'

అను శ్రీరామ చరిత్రను నిర్మల, రాజేశ్వరిలు నృత్యం చేస్తూ వినిపించడము భరద్వాజ ఆశ్రమంలో నివసించేందుకు, రామ, లక్ష్మణ, సీతలు స్థలం కోరడం వగైరా దృశ్యాలు చిత్రీకరించారు.

పై రెండు సెట్సులో కాంతారావు, శశికాంత్, కృష్ణకుమారి, మిక్కిలినేని, కాశీనాథ్ తాతా వగైరా పాల్గొన్నారు.

ఇంకా ఈ చిత్రంలో ధూళిపాళ, రమణారెడ్డి, సూర్యకాంతం, బాలయ్య, గంగ, మల్లాడి, లీలావతి, విద్య, జయంతి, హరనాథ్, విద్య, వాణిశ్రీ మొదలగువారు నటిస్తున్నారు

ఈ చిత్రానికి సంగీత—ఘంటసాల, నిర్మాత—సి. ఆర్. రెడ్డి.

విక్రమ్ ప్రొడక్షన్స్‌వారి వసంతసేన 'ప్రారంభం'

శ్రీ బి. ఎస్. రంగా ద్విభాషా చిత్రం (తెలుగు—హిందీ) 'వసంతసేన' ప్రారంభించారు. హిందీ చిత్రం ఇంతవరకు మూడు సెట్సు పని చేశారు.

జనవరి 31వ తేదీ సాయంత్రం 3 గంటలకు తెలుగు చిత్రం ప్రారంభం అయింది. స్టూడియో అంతా హడావుడిగా పచ్చని తోరణాలతో, కారు హారన్ మోతలతో నిండిపోయింది. విక్రమ్ స్టూడియోలో ఫుల్‌ఫ్లోర్‌లో

చారుదత్తుని గృహం సెట్టు ఎంతో చక్కగా కళాదర్శకుడు శ్రీ సుధేందు రాయ్ వేశారు. సెట్టులో ఒక మూల సరస్వతీ పటములకు లాంఛనప్రాయంగా వేదమంత్రాదులతో పూజ జరుగుతుంది.

మేకప్‌రూమ్‌లోనుండి అపురూప సుందరునిగా చారుదత్తుని వేషంలో శ్రీ నాగేశ్వరరావు వచ్చారు. వారి వెనుకనే మైత్రేయి వేషంలో శ్రీ రేలంగి ఉన్నారు. వీరిరువురు రాగానే ముహూర్తానికి టైమ్ అయిపోతుందని అంతవరకు కుర్చీలో ఆశీనులై ఉన్న వందలాది అతిథులు ఫ్లోర్‌లోకి వెళ్ళారు. సగం మేకప్‌లోఉన్న శ్రీమతి అంజలీదేవి కూడా పూజకు హాజరైనారు. ఈ చిత్రంలో నటించనున్న గిరిజ, బాలకృష్ణ, సత్యనారాయణలే కాకుండా యింకా హరనాథ్, ధూళిపాళ, పేకేటి, శ్రీమతి జమునా రమణారావు వగైరాలు ముహూర్తానికి వచ్చారు. ప్రముఖ నిర్మాతలు, దర్శకులు భరణీ రామకృష్ణ, పి. పుల్లయ్య, నవయుగ శ్రీనివాసరావు హాజరైనారు. సరిగ్గా ముహూర్తానికి శ్రీ నాగేశ్వరరావు, రేలంగిపై తొలి చిత్రీకరణ జరిపారు. అఖిల భారత ఫిలిం ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీ ఏ. ఎల్. శ్రీనివాసన్ స్విచ్ ఆన్ చేశారు. వారికి శ్రీ రంగా పూలమాల వేసి సత్కరించారు.

సినిమా వార్తలు

ఇంకా యీ చిత్రంలో యస్. వి. రంగారావు, పద్మిని, సవిత మొదలగు వారు నటిస్తున్నారు.

ఈ చిత్రానికి సంగీతం—యస్. రాజేశ్వరరావు, ఛాయాగ్రాహకుడు, నిర్మాత, దర్శకుడు—బి. యస్. రంగా.

ఈ చిత్రం ఈస్ట్‌మన్ కలర్‌లో నిర్మిస్తున్నారు.

సినీనటుడు కె. వి. యస్. శర్మ ఆకస్మిక మరణం

సినిమా నటుడు కె. వి. ఎస్. శర్మ చాలా చిత్రాల్లో నటించారు. నాటకాలలో కూడా గొప్ప పేరును సంపాదించుకున్న వ్యక్తి. సాంస్కృతిక కార్యకలాపాలలో కూడా ముందడుగువేసే మనిషి శ్రీ కె. వి. యస్. శర్మ. ఆయన ఈమధ్య విజయవాడలో ఒక నాటక రిహార్సల్సులో పాల్గొన్నారు. రిహార్సల్సులో ఉద్రేకమైన పాత్రకు సంబంధించిన సంభాషణలు మాట్లాడారు. ఆ రాత్రి విజయవాడలో వారి ఆకస్మిక మరణం జరిగింది. ప్రస్తుతం ప్రదర్శింపబడుతున్న 'లొగుట్టు పెరుమాళ్ళకెరుక' చిత్రంలోనూ, ఈనెలలో విడుదల కానున్న శ్రీ అనురూపా ఫిలింస్ వారి 'పల్నాటియుద్ధం' చిత్రంలోను నటించారు. ఈ రెండూ శ్రీ శర్మ చివరి చిత్రాలు.



హిందీ నటి సిమి.


శ్రీ శర్మ మరణం చిత్ర రంగానికి పెద్ద లోటు. అటువంటి పాత్రలు పోషించే నటులు ఫిలిం పరిశ్రమలో చాల అరుదు.

'రంగులరాట్నం' రికార్డింగ్

వాహినీ సంస్థ పేర మళ్ళా సాంఘిక చిత్రం తెలుగులో తయారవుతుంది. ఈ చిత్రానికి శ్రీ బి. ఎన్. రెడ్డి దర్శకత్వం వహిస్తున్నారు. చిత్రానికి 'రంగుల రాట్నం' అని నామకరణం చేశారు.

ఈ చిత్రానికి సంబంధించిన రెండు పాటలు ఈమధ్య రికార్డింగ్ చేశారు. శ్రీమతి పి. సుశీల ఒక పాట పాడారు. ఏ. పి. కోమల మరియు వసంత కలసి మరోపాట పాడారు. సంగీత దర్శకత్వం యస్. రాజేశ్వరరావు వహిస్తున్నారు.

క్రొత్త, పాత నటీ నటులు కలయికతో యీ చిత్రానికి కావలసిన తారాగణం ఎన్నిక జరిగింది. త్వరలోనే సెట్సుపైకి వెళ్తున్నారు.



'వసంతసేన' (తెలుగు) ప్రారంభోత్సవ సందర్భంలో శ్రీ ఎ. ఎల్. శ్రీనివాసన్, మిత్రుడు.

'ఆంధ్రసచిత్ర వారపత్రిక'లో ప్రచురణకు ఇండియన్ ఇంక్ తో వేసిన కార్టూనులు మాత్రమే పంపాలి. సాధారణంగా 4"×2", 4"×4" చిత్రాలు పత్రికలో పడుతూ ఉంటాయి. సం॥

సినిమా వార్తలు

రిపబ్లిక్ ప్రొడక్షన్స్ నెం. 4.

రిపబ్లిక్ ప్రొడక్షన్స్ అధినేత శ్రీ సి. సీతారామ్ ఇదివరకు పెళ్ళి సందడి, బొబ్బిలియుద్ధం మొదలగు చిత్రాలను నిర్మించి విడుదల చేశారు. ప్రస్తుతం మరో చిత్రాన్ని విజయా—వాహినీ స్టూడియోలో నిర్మిస్తున్నారు. ఇంత వరకు ఆరు రీళ్ళు చిత్రం పూర్తి అయింది.

ఈ చిత్రంలో శోభన్‌బాబు, బాలయ్య, రామకృష్ణ, ప్రభాకరరెడ్డి, రామశర్మ, ప్రసాద్, రాజశ్రీ, గీతాంజలి, పండరీబాయి, సూర్యకళ మొదలగువారు నటిస్తున్నారు పద్మశ్రీ నాగయ్య, రాజనాల అతిథి నటులుగా పాల్గొంటున్నారు.

ఈ చిత్రానికి సంగీతం—యస్. రాజేశ్వరరావు నిర్వహిస్తున్నారు రచన: నిర్మాత—దర్శకుడు—సి. సీతారామ్.

'హాస్యప్లీడరు' అయిదురీళ్లుపూర్తి

రేఖా అండ్ మురళి ఆర్ట్స్ పేర ద్వితీయ కానుకగా సమర్పించటానికి మరో సాంఘిక చిత్రాన్ని హాస్య నటుడు పద్మనాభం నిర్విరామంగా తయారు చేయిస్తున్నారు.

ఇంతవరకు అయిదు రీళ్లచిత్రాన్ని పూర్తి చేశారు. ఈ నెలలో సుమారు ఇరవై రోజులు షూటింగ్ షెడ్యూలు ఉంది. ఈ షెడ్యూలుతో మూడు వంతులు చిత్రం పూర్తి కాగలదు.

ఈ చిత్రంలో శోభన్‌బాబు ద్విపాత్రాభినయం చేస్తున్నారు. పద్మనాభం ఒక ముఖ్య పాత్రను నిర్వహిస్తున్నారు ఇంకా యీ చిత్రంలో రమణారెడ్డి, రావి కొండలరావు, గీతాంజలి, వాణిశ్రీ, మొదలగువారు నటిస్తున్నారు శ్రీ ఎన్. టి. రామారావు, శ్రీమతి సావిత్రి అతిథి నటులుగా నటిస్తారు

ఈ చిత్రానికి మూలం శ్రీ బమిడి పాటి రాధాకృష్ణ వ్రాసిన "ఇదేమిటి?" నాటకం. ఈ చిత్రానికి సంభాషణలు కూడా శ్రీ రాధాకృష్ణ వ్రాశారు. సంగీతం — కోదండపాణి నిర్వహిస్తున్నారు. దర్శకత్వం—కె హేమాంబరధరరావు వహిస్తున్నారు

'తారాశశాంకం'లో ఒక దృశ్యం

తారను వరింపజేయాలి మాయ చంద్రుడు బృహస్పతి ఆశ్రమంముందు ప్రత్యక్షమవుతాడు తార దేవిని పూజ చేస్తూ, పూజలో నిమగ్నురాలై యుంటుంది పూజకు భంగం చేస్తూ తారను పిలుస్తాడు చంద్రుడు. తార తిరిగి చూస్తుంది ఎదురుగా చంద్రుడు కనిపిస్తాడు. అనుమతి లేకుండా ఆశ్రమంలోనికి రావటం అనుచిత సంబోధన చేయటం మంచిదికాదంటుంది. వృద్ధభర్తతో ఉండి, నీ ఏరువాప్పి ఎందుకు పాడుచేసుకుంటావని తన ప్రేమను తెలియజేస్తాడు. తార తన దీనస్థితికి భగవంతుని ప్రార్థిస్తుంది.

ఈ సన్నివేశం రామకృష్ణా పిక్చర్స్ వారు నిర్మిస్తున్న 'తారా శశాంకం' లోనిది. ఈమధ్యనే వీనస్ స్టూడియోలో చిత్రీకరించారు. చంద్రుడుగా రామకృష్ణ, తారగా దేవిక పాల్గొన్నారు.

ఇంకా యీ చిత్రంలో గుమ్మడి, కాంతారావు, లింగమూర్తి, మిక్కిలినేని, బాలకృష్ణ, అల్లురామలింగయ్య, వాణిశ్రీ వాణిశ్రీ మొదలగువారు నటిస్తున్నారు.

సంగీతం—టి. వి. రాజు, దర్శకత్వం—మానాపురం అప్పారావు నిర్వహిస్తున్నారు నిర్మాత—కె. సత్యనారాయణ

—ఫిల్మీజీ

చిత్రసమీక్ష:

లోగుట్టు పెరుమాళ్ళ కెరుక...

అపరాధ పరిశోధనతో బాటు, ఒంటికు సంబంధించిన చిత్రాలు—కొన్ని థేమ్స్‌నదీ తీరాన, మరికొన్ని హాలీవుడ్ రాజ్యంలోను తయారయి, వెండితెర పుష్ప ప్రతివాడకు, ప్రతిసీమకు ఎగుమతులు, దిగుమతులు కావటం చూసి, ఆమాత్రం మనమూ ఏంచెయ్యక వెయ్యకూడదనే ప్రయత్నాన్ని తెలుగులో కొందరు చేయటం జరుగుతోంది. ఆ కోవలోనిదే "లోగుట్టు పెరుమాళ్ళ కెరుక".

గౌరి ప్రొడక్షన్స్, అంటే భావన్నారాయణగారి, సినిమాల పేరు చెప్పగానే, అవి ఎలాంటివో, ఎవరి కోసం ఉద్దేశింపబడ్డవో మనం సులభంగా చెప్పుకో వచ్చు. దీని వివాద వాద్ప్రతివాదాలకు అవకాశాల్లేవు. అదే వరసలో విజయవంతులయిన నిర్మాత శ్రీ భావన్నారాయణ జరిపిన మరో ప్రయత్నమే యీ చిత్రం.

కొంత సస్పెన్స్, కొంత శృంగారం, కొంత కథ, కొంత హాస్యం, కొంత లాస్యం—అంతా తూకంవేసి, హెచ్చు తగ్గు లేకుండా, మేళవించుకొంటూ తయారు చేసిన యీ చిత్రంలో శోభన్‌బాబు, గుమ్మడి, రాజశ్రీ, గీతాంజలి, ప్రభృతులు ప్రధాన పాత్ర ధారులు, మంచి నటనను ప్రదర్శించారు. పద్మనాభం, అల్లు రామలింగయ్యగారలు 'హాస్యం' అందించారు. ఇతర పాత్రధారులు: వాణిశ్రీ, సూర్యకళ, కళ్యాణి, పొనమ్మ, బేబి అవంతి, సత్యనారాయణ, ప్రభాకర రెడ్డి, రామకృష్ణ, పేకేటి శివరాం ప్రభృతులు!

మూడుగంటల సేపు కాలక్షేపాన్ని ఆశించే సినిమా ప్రియుల కోసం తయారయిన యీ చిత్రం ఆశయం నెరవేరుతుంది!

—ప్రకాశం



'లోగుట్టు పెరుమాళ్ళకెరుక'లో శోభన్‌బాబు, గీతాంజలి.

నందా



నందా

అభిమానుల ఉత్తరాలే నటనను తీర్చి దిద్దుకోడానికి సరైన సాధనాలు' అంటుంది నందా. ఎరదా హిందీ చిత్రరంగానికి కొత్త కాదు. దాదాపు తొమ్మిది సంవత్సరాల నటనానుభవంలో సాధించిన ప్రగతే ఆమె నటనలో నేడు మనకి కన్పిస్తున్న విశిష్టత. బేబీ నందాగా ఉన్నప్పటినుంచి యిప్పటి వరకూ ఆమె నటించిన చిత్రాలకు అభిమానుల ఆదరణ లభించింది. అందుకే 'ఫాన్స్' అంటే ఆమెకు అభిమానం.

'తుఫాన్ ఔర్ దియా' లో ఆమె ప్రదర్శించిన నటన నటిగా ఆమెకొక ప్రత్యేక స్థానాన్ని కల్పించింది. ఆ చిత్రం విడుదలైన తరువాత అభిమానులందరికీ ఆమె 'దీదీ' అయింది. తర్వాత అనేక చిత్రాల్లో సోదరిగా నటించినందువల్ల అందరికీ సోదరి అయింది.

"అందాల సినీతారల జీవితమంతా నందనవనం కాదు. అన్ని వేళలా ఆనందమయంగా ఉండవు," అంటుంది నందా. ఆమె దినచర్యంతా యాంత్రికంగా నడిచిపోతుంది. ఉదయం తొమ్మిది గంటలకు స్టూడియోకి వెడితే సాయంకాలం పొద్దుపోయిన తర్వాత అలసి యింటికి చేరుతుంది. అప్పుడు ఆమెకు విశ్రాంతి లభిస్తుందా అంటే అదీ లేదు. అభిమానుల టెలిఫోన్ కాల్స్ విసిగించటం ప్రారంభిస్తాయి.

ఇక అవుట్‌డోర్ షూటింగ్సులో ఎదురయ్యేది 'ఆటోగ్రాఫ్ హంటర్స్' పిల్లలతో సర్దుకుపోవాలంటే మాటలుకాదు. గుంపులు గుంపులుగా చుట్టు ముట్టి కాగితం ముక్కల్ని, బస్ టికెట్లుసైతం అందించి ఆటోగ్రాఫ్ కావాలనే వాళ్ళను మాత్రం నందా నిరుత్సాహపరుస్తుంది. ఎందుకంటే ఆటోగ్రాఫ్ ఒక్కసారిగా అంతమందికి యివ్వటం శక్తికి మించిన పని. అదీ గాక నాలుగు రోజులపాటు చూసుకోడానికె గాని ఆటోగ్రాఫ్ బస్ టికెట్‌లా పారేయడానికి కాదుగదా! ఎండనక వాననక అవుట్‌డోర్‌లో పనిచేసి అలసిఉన్న నటని గానీ నటుని గానీ యిలాంటి చిన్న చిన్న విషయాలకోసం విసిగించకపోవటమే నిజమైన అభిమానానికి నిదర్శనం అంటుంది నందా!

—మాధవ్

ఒకకప్పుటీ రెండుబిస్కెట్లు

బొంబాయిలోని బాంబె టాకీస్ లిమిటెడ్ వ్యవస్థాపకులూ, ఆ సంస్థకు మేనేజింగ్ డైరెక్టరూ అయిన శ్రీ హిమాంశు రాయిని నేను తరచుగా కలుసూ ఉండేవాడ్ని. 1940లో ఆయన చనిపోయారు. తర్వాత రెండేళ్ళకు ఆయన భార్య శ్రీమతి దేవికారాణిని చూడటానికి ఆమె ఆఫీసుకి వెళ్ళాను. వెళ్ళేసరికి శ్రీమతి దేవికారాణి పూర్వం తన భర్త కూర్చునే కుర్చీలో కూర్చుని ఉంది. శ్రీ హిమాంశురాయి మరణం నాలో కలిగించిన ఆవేదనను ఆమెకు వ్యక్తం చేశాను. కానీ భర్త పోయిన తర్వాత అంత చాకచక్యంగా ఆ సంస్థను నిర్వహిస్తున్న ఆమె సమర్థతకు సంతోషించాను. అదే సంగతి ఆమెతో చెప్పాను. దానికి సమాధానంగా శ్రీమతి దేవికారాణి "నేను ఈ స్టూడియోని జయప్రదంగా నిర్వహించగలుగుతున్నానంటే ఆ ఘనత కీర్తిశేషులైన



దేవికారాణి

శ్రీ హిమాంశురాయికే చెందుతుంది. ఆయనే నాకు మార్గదర్శకులు. ఆయన ఆచరించిన విధానాల్నే నేను నమ్మకంతో అనుసరిస్తున్నాను" అని చెప్పింది.

తర్వాత నేను అక్కడికి వెళ్ళిన పనిని గూర్చి చర్చించటం మొదలు పెట్టాము. అలా మేము మాట్లాడుతూండగానే శ్రీమతి దేవికారాణి సెక్రటరీ లోపలికివచ్చి ఎవరో ఒక వ్యక్తి ఆమెను చూడానికి వచ్చాడని చెప్పి, వచ్చినతని పేరు తెల్పాడు. అతన్ని కొన్ని నిమిషాలు వేచిఉండమని చెప్పమని శ్రీమతి దేవికారాణి సెక్రటరీతో చెప్పింది. అతను బయటికి వెళ్ళబోతున్నంతలో మళ్ళీ పిలిచి, 'ఆ వచ్చినతనికి ఒక కప్పు టీ, రెండు బిస్కెట్లూ యివ్వండి" అన్నది.

శ్రీమతి దేవికారాణి, ఆమె సెక్రటరీ మాట్లాడుకున్నదాన్నిబట్టి చూస్తే ఆ వ్యక్తి

ఒక కప్పు టీ

వ్యక్తి అంత ప్రముఖుడుకాదనిపించింది. అయినా అతనిపట్ల ఆమె చూపిన కనీస మర్యాద, సభ్యత నన్ను చకితుడ్ని చేసినవి.

"ఒక కప్పు టీ" టీ ఒక్కటేకాదు. "రెండు బిస్కెట్లు కూడా". అది కూడా "రెండే రెండు బిస్కెట్లు." ఇది ఆమె మాటల్లోని అర్థం. దీన్నిబట్టి కీర్తిశేషులైన హిమాంశురాయి తనను చూడటానికి వచ్చినవారిని ఎలా మర్యాద చేసేవారో, అదే సమయంలో దుబారా కాకుండా ఎలా జాగ్రత్త పడేవారో నాకు అవగాహన అయింది 'స్వల్ప విషయాల్లో కూడా కనీస మర్యాదను పాటించటం' అన్న తన భర్త ఉద్దేశ్యాన్ని శ్రీమతి దేవికారాణి ఎంత సహృదయంతో అనుసరిస్తున్నదో తెలుసుకున్నాను.

ఈనాటికి కూడా శ్రీమతి దేవికారాణి అన్న ఈ మాటలు నాకు జ్ఞాపకానికి వస్తూనే ఉంటయి—"ఒక కప్పు టీ, రెండు బిస్కెట్లూ."

—వి. ఎస్. సుక్తాంకర్.

పుస్తకాలం

విషవలయం

ఆంధ్ర నాటక బ్రహ్మ శ్రీ ఆచార్య చింతపల్లి హనుమంతరావు రచించిన 'విషవలయం' నాటిక మా కార్యాలయం చేరినది. 40 పేజీలు. వెల : ఒక రూపాయి. ప్రతులకు : ఉదయసాహితీ పబ్లికేషన్స్, విజయవాడ—1.

వింత తత్వాలు

ఆంధ్ర రత్న బుక్ డిపో, తెనాలి వారు ప్రచురించిన "వింత తత్వాలు" సాంఘిక నాటకం మా కార్యాలయం చేరింది. రచయిత శ్రీ సీతంరాజు. 99 పేజీలు. వెల : రెండు రూపాయలు. కాపీలకు: ప్రచురణకర్తలకు వ్రాయాలి.

శ్రీ హనుమాన్ పాతాళ విజయము

శ్రీయుతులు నాగశ్రీ, దరిశి వీరరాఘవస్వామి రచించిన 'శ్రీ హనుమాన్ పాతాళ విజయము' స్టేజి నాటకము మా కార్యాలయం చేరినది. వెల : ఒక రూపాయి డెబ్బయిఅయిదు పైసలు. కాపీలకు: పబ్లిషర్స్, ఆంధ్ర రత్న బుక్ డిపో, తెనాలి

Edited Printed and Published by S. Radhakrishna at the Andhra Patrika Press; 6&7 Thambu chetty Street Madras-1. Phones : Editorial, 21747; Other depts 29766. Chief Editor: S. Sambhu Prasad.





"తల్లివి
కాబోతున్నావు
నువ్వు ఇద్దరి
తిండి తినాలి మరి"

రోజూ ఒక్కో
ప్రినేటల్
కేప్స్యూల్
వేసుకో!

ఆమె ఆరోగ్యం కోరి అమ్మ చెప్పిన మాటలో ఎంత అనుభవం వుందీ! ఎందు కంటే కడుపులో బిడ్డ తల్లి నుంచే తన పోషకాహారాన్ని తీసు కుంటుంది. తల్లికీ, బిడ్డకీ కావలసిన అత్యవసర పదార్థాలు నిత్యమూ తినే తిండిలో లభించక పోవచ్చు. అందుకనే రోజూ ఒక్కో ప్రినేటల్ కేప్స్యూల్ వేసు కోడం చాలా మంచిది.


ప్రినేటల్ కేప్స్యూల్ సుగుణాలేవిటో డాక్టర్లందరికీ తెలుసు. ఎనిమిది రకాల విటమినులూ, నాలుగు రకాల ఖనిజ పదార్థాలూ సరైన పాళ్లలో కలిపి, తల్లికీ, బిడ్డకీ కావలసిన ఈ పోషకాహారాన్ని లెడర్లీ కంపెనీ ప్రత్యేకంగా తయారు చేసింది.

ఒక్క ప్రినేటల్ కేప్స్యూల్ వేసు కుంటే చాలు. నిత్యమూ అవసరమైన పోషక పదార్థాలు లభిస్తాయి...వెల 15 పైసలు మాత్రమే.

ప్రతి ప్రినేటల్ కేప్స్యూల్ లోనూ బిడ్డ ఆరోగ్యానికీ, తల్లి క్షేమానికీ చాలా అవసరమైన ఎనిమిది రకాల విటమినులూ, నాలుగు రకాల ఖనిజ పదార్థాలూ వుంటాయని గుర్తుంచుకోండి. వీటివల్ల శరీరానికి ఎముకలకీ, రక్త నాళాలకీ ఎంతో మేలు కలుగుతుంది; రోగ నిరోధక శక్తి కలుగుతుంది.

ప్రసవానికి ముందు తీసుకోవలసిన జాగ్రత్తను గురించి తగిన సలహాలిచ్చే ఉచిత కరపత్రం ప్రతి కావాలంటే సయానమిడ్ ఇండియా లిమిటెడ్, పోస్టు బాక్సు నెం. 195, హైదరాబాద్-1 కి వ్రాసిగాని, మీ మందుల షాపులో గాని తీసుకోవచ్చు.

శుభస్య శీఘ్రం! ఇవాళ్టి నుంచే
ప్రినేటల్
కేప్స్యూల్
వేసుకోడం ఆరంభించండి. రోజుకు ఒక్కటి చాలు.



Lederle లెడర్లి డివిజన్, సయానమిడ్ ఇండియా లిమిటెడ్

CMCR12 TEL

